సప్తగిరి రియల్ ఎస్టేట్
క్లియర్ టైటిల్ డీలింగ్ మాప్రత్యేకత.

న్యూస్-9 ®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 261 వెల : 4 మంగళవారం 09 సెప్టెంబర్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం

**ఎల్లంపల్లి శ్రీపాద నుంచి నీటిని తరలిస్తాం**

**ఇది కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కానేకాదు**

**మూసీ ప్రక్షాళనన చేపట్టి తీరుతాం**

**మూసీ ప్రక్షాళనతో నల్లగొండకు ఊపిరి**

**తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్లను నిర్మిస్తాం**

**గోదావరి తాగునీటి సరఫరా పథకం శంకుస్థాపనలో సిఎం రేవంత్**



హైదరాబాద్, సెప్టెంబర్ 08 : హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకం తీసుకొచ్చినట్లు- సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వరద నియంత్రణ కోసమే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నిర్మించారని అన్నారు. తాగునీటి సమస్యలు పరిష్కరించడానికే పీజేఆర్ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా.. ఉస్మాన్‌సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, మిగతా2లో...

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక



**ఎన్‌డిఎ అభ్యర్థిగా రాధాకృష్ణన్..**

**ఇండి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి**

**ఉదయం పది గంటలకు పోలింగ్ ప్రారంభం**

**సాయంత్రం 5 వరకు జరుగనున్న పోలింగ్**

**సాయంత్రి 6 నుంచి ఓట్ల లెక్కింపు..వెంటనే ఫలితం ప్రకటన**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 08 : జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పార్లమెంటు ఉభయసభల సభ్యులుగా ఉన్నవారు మంగళవారం జరిగే ఎన్నికలో ఓటేస్తారు. ఈ ఎన్నకలను తెలంగాణకు చెందిన బిఆర్‌ఎస్ బహిష్కరించింది. అలాగే ఒడిషాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. మిగతా2లో...

# పార్టీ నిర్ణయం మేరకే కవిత సస్పెన్షన్

**అందరితో చర్చించిన తరవాతే కెసిఆర్ నిర్ణయం**

**కాళేవ్వరం నీరు వాడుకుంటూ బద్నాం చేస్తారా**

**మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు**



హైదరాబాద్, సెప్టెంబర్ 08 : మాజీ ఎమ్మెల్సీ కవితను పార్టీ బిఆర్‌ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం పార్టీ అధినేత కెసిఆర్ నిర్ణయమని వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. అందరితీఓ చర్చించి తీసుకున్న నిర్ణయమని అన్నారు. సస్పెన్షన్ చేసిన తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రధాన సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై కవిత సోదరుడు, పార్టీ వర్కింగ్ మిగతా2లో...



# తలసరి ఆదాయంలో తెలంగాణ ఫస్ట్

**వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో ముందంజ**

**బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి**

హైదరాబాద్, సెప్టెంబర్ 08 : తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ అని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో తెలంగాణ తొలి స్థానంలో ఉందని చెప్పారు. కర్ణాటక, హరియాణాను అధిగమించి తెలంగాణ రికార్డు సాధించిందని పేర్కొన్నారు. మిగతా2లో...

# ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు హైకోర్టులో బిగ్ షాక్



అమరావతి, సెప్టెంబర్ 08 : ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యా ణ్‌కు హైకోర్టులో బిగ్ షాక్ తగిలింది. సినిమా ప్రమోషన్‌లో ప్రభుత్వ నిధులు, అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేశారని, మంత్రిగా ఉంటూ సినిమాల్లో నటిస్తున్నారని ఆరోపిస్తూ మాజీ ఐఎఎస్ అధికారి విజయ్ కుమార్ గత నెల19వ తేదీన పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వ వాహనాలు, భద్రతా సిబ్బందిని మిగతా2లో...

# బీహార్‌లో సర్ పక్రియలో ఆధార్‌ను చెల్లుబాటు

## కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ,సెప్టెంబర్ 08 : బీహార్‌లో ఈసీ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పక్రియలో ఆధార్‌ను చెల్లు బాటు- అయ్యే గుర్తింపు పత్రంగా పరిగణిం చాల్సిందేనని సుప్రీంకోర్టు కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. సర్ డ్రైవ్‌లో ఓటర్ గుర్తింపు కోసం ఆధార్‌ను మిగతా2లో...




**21 నుంచి దసరా సెలవులు**

# కేంద్రం కావాలనే యూరియా కుట్రలు

**బిజెపితో బిఆర్ఎస్ లోపాయకారి మద్దతు**

**రైతులు ఆందోళన చెందుతున్నా కేంద్రం రాజకీయం**

**మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్**

**ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎటువైపో చెప్పాలని డిమాండ్**



హైదరాబాద్, సెప్టెంబర్ 08 : కేందప్రభుత్వం యూరియా ఇవ్వలేదని, అందుకే సమస్యలు వస్తున్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే యూరియా కొరత వచ్చిందని ఆరోపించారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్‌రావుకి ఎరువుల గురించి ఏమీ తెలియదని విమర్శించారు. రాంచందర్‌రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. ఆయనకు రాజకీయ విమర్శలు తప్పా, రైతుల సమస్యలు పట్టవా? అని ప్రశ్నించారు. యూరియా కోసం ఎప్పుడైనా కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారా..? అని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డితో సహా మంత్రులు, ఎంపీలు యూరియాపై కేంద్ర ప్రభుత్వం పెద్దలను కలసి విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. యూరియా ఉత్పత్తి, సరఫరా కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని చెప్పుకొచ్చారు. సోమవారం) గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ ఇవ్వడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు పాజిటివ్‌గా ఉన్నారని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందని.. దాన్ని ఆసరాగా చేసుకుని బీజేపీ, బీఆర్‌ఎస్‌లు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఉత్పత్తి ఆపేశారని గుర్తుచేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు యూరియా కొరతకు బాధ్యత మిగతా2లో...

# ఉపరాష్ట్రపతి ఎన్నికలో తొలి ఓటు వేయనున్న మోడీ



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 08 : ప్రతిష్ఠాత్మకంగా భావిస్తు న్న ఉప రాష్ట్రపతి ఎన్నిక మంగళవారం నాడు జరగనుంది. ఈ ఎన్నికలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేయనున్నారు. పంజాబ్, హర్యానా ఎంపీలతో కలిసి ప్రధాని తన మిగతా2లో...



# బిసి రిజర్వేషన్లపై ముందే చెప్పాం

**- బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు**

హైదరాబాద్, సెప్టెంబర్ 08 : బిసి రిజర్వేషన్లపై లీగల్ సమస్యలు వస్తాయని ముందే చెప్పామని బిజెపి అధ్యక్షుడు రాంచందర్ తెలిపారు. బిసి మిగతా2లో...

# వందరోజుల్లో మేడారం అభివృద్ధి పనులు

**బాసర, మేడారం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు**

**అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్**



హైదరాబాద్, సెప్టెంబర్ 08 : మేడారం, బాసర ఆలయాలను భక్తుల మనోభావాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మేడారం అభివృద్ధి పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని, ఈ వారంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని అధికారులకు చెప్పారు. జాతరకల్లా సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు. మేడారం, బాసర ఆలయాల అభివృద్ధి ప్రణాళికలపై సీఎం రేవంత్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఆయా ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మేడారం అభివృద్ధికి మిగతా2లో...

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు హైకోర్టులో బిగ్ షాక్

(మొదటి పేజీ తరువాయి)

సినిమా కార్యక్రమాలకు ఉపయోగించారని పిటిషన్‌లో వెల్లడించారు. దీనిపై హైకోర్టు సోమవారం విచారణ జరపనుంది. ఇదిలా ఉండగా ఈ విషయంపై గత నెలలో హైకోర్టు ముందుకు వచ్చిన విచారణలో రాష్ట్ర హోంశాఖ తరఫు ప్రభుత్వ న్యాయవాది జయంతి స్పందించారు. ఉప ముఖ్యమంత్రి వ్యక్తిగత హోదాలో ప్రతివాదిగా చేర్చడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. వ్యాజ్యం పరిశీలించిన న్యాయమూర్తి జస్టిస్ జోతిర్మయి ప్రతాప సిబిఐ, ఎసిబి తరఫు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పేర్లను కేసుల విచారణ జాబితాలో పేర్కొనకపోవడాన్ని తప్పుపట్టారు. వారి పేర్లను చేర్చాలని రిజిస్ట్రీని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 8వ తేదీకి వాయిదా వేసిన సంగతి విదితమే.

## బీహార్‌లో సర్ పక్రియలో ఆధార్‌ను చెల్లుబాటు

(మొదటి పేజీ తరువాయి)

12వ గుర్తింపు పత్రంగా స్వీకరించాలని ఈసీకి సూచించింది. అయితే, ఆధార్ కార్డు పౌరసత్వ రుజువుగా మాత్రం పనిచేయదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సర్ పక్రియలో ఆధార్ కేవలం ఓటర్ గుర్తింపు పత్రంగా మాత్రమే పని చేస్తుందని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ రాష్ట్రంలో ఎన్నికల సంఘం స్పెషల్ సర్ డ్రైవ్ చేపట్టింది. ఓటరు జాబితాలను సమగ్రంగా సవరించడానికి, నవీకరించడానికి ఎన్నికల సంఘం నిర్వహించే ఒక పక్రియ. సర్ ముఖ్య ఉద్దేశ్యం ఓటరు జాబితాలో తప్పులను సరిదిద్దడం, కొత్త ఓటర్లను చేర్చడం, చనిపోయిన లేదా నియోజకవర్గం మారిన ఓటర్ల పేర్లను తొలగించడం. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియలో ఓటర్లు తమ గుర్తింపు కోసం సర్ ఫారమ్‌తో పాటు- 11 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి అధికారులకు సమర్పించాలి. ఈ 11 గుర్తింపు పత్రాల్లో డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్ వంటి పత్రాలు ఉండగా.. ఇందులో ఆధార్ కార్డును చేర్చలేదు ఎన్నికల సంఘం. గుర్తింపు పత్రాల్లో ఈసీ ఆధార్ కార్డును పరిగణలోకి తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై సోమవారం న్యాయమూర్తులు సూర్యకాంత్, జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. సర్ పక్రియలో ఆధార్ కార్డును 12వ గుర్తింపు పత్రంగా పరిగణలోకి తీసుకోవాలని ఈసీని ఆదేశించింది. అయితే.. ఆధార్ కార్డు పౌరసత్వ రుజువుగా పనిచేయదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఓటర్లు సమర్పించిన ఆధార్ కార్డులు నకిలీవి కాదని నిర్ధారించుకోవడానికి వాటి వాస్తవికతను ఈసీ పరిశీలించవచ్చని పేర్కొంది. అక్రమ వలసదారులను ఓటర్ల జాబితాలో చేర్చాలని ఎవరూ పోల్స్ సంస్థను కోరుకోవడం లేదని కూడా స్పష్టం చేసింది. గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు సర్ డ్రైవ్‌లో ఓటర్ల నుంచి ఆధార్ కార్డులను స్వీకరించనందుకు అధికారులకు జారీ చేసిన షో-కాజ్ నోటీ-సులపై సుప్రీంకోర్టు ఈసీఐ నుంచి వివరణ కోరింది. ఈసీఐ తరఫున వాదించిన సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేది మాట్లాడుతూ.. ఆధార్ సమర్పించకుండాఈసీని ఎవరినీ నిరోధించలేదని తెలిపారు. ఎక్కడైనా తప్పు జరిగిందో తెలుసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం ఈ పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

## వందరోజుల్లో మేడారం అభివృద్ది పనులు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన పలు డిజైన్లను సీఎం పరిశీలించారు. మేడారం మహాజాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలి. పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ప్రవేశం, బయటకు వెళ్లే దారి, పార్కింగ్ తదితర ఏర్పాట్లు- ఉండాలి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలి. బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధిలో స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సీఎం దిశానిర్దేశంచేశారు. ఈ సమీక్షలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలో తొలి ఓటు వేయనున్న మోడీ

(మొదటి పేజీ తరువాయి)

ఓటు- హక్కును వినియోగించుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రామ్మోహన్ నాయుడు, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండేలను ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ఎలక్షన్ ఏజెంట్లుగా నియమించారు. మంగళవారం ఉదయం ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్డీయే ఎంపీలకు సోమవారం రాత్రి డిన్నర్ ఇచ్చారు. ఓటింగ్ సందర్భంగా ఎంపీల మధ్య పూర్తి సమన్వయం, ఐక్యతకు ఈ తరహా విందు సమావేశాలు ఎంతో ఉపకరిస్తుంటాయని ఎన్డీయే సీనియర్ నేత ఒకరు తెలిపారు.

## కేంద్రం కావాలనే యూరియా కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

వహించాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. యూరియా సమస్యను పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎరువుల అంశంపై సంబంధిత కేంద్ర మంత్రి స్పందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే కాంగ్రెస్ పార్టీ తరఫున పోరుబాట పడుతామని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఎరువుల కొరతతో రైతులు ఆందోళనలో ఉన్నారని మంత్రి తెలిపారు. ఎరువుల విషయంలో తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. ఎరువుల తయారీ, సరఫరాపై పూర్తి ఆధిపత్యం కేంద్రానిదే అని రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత రావాలనేది ఉద్దేశం కాదని చెప్పారు. బిజెపితో బిఆర్ఎస్ కుమ్మక్కయి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎరువుల సమస్య ఉందనేది వాస్తవం అని పేర్కొన్నారు. ఎరువుల బాధ్యత వహించాల్సిన వాళ్లు నిమ్మకు నీరెత్తినట్లు- ఉన్నారని, క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు. రైతులకు సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఏమీ లేదని అన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉద్దేశపూర్వకంగా 4 నెలలుగా ఉత్పత్తి జరగట్లేదని విమర్శించారు. రామగుండం కర్మాగారం ఉత్పత్తి చేసి ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని, రాష్ట్రానికి 11 లక్షల టన్నులకు గాను 5.2 లక్షల టన్నుల ఎరువులే వచ్చాయని తెలియజేశారు.

## తలసరి ఆదాయంలో తెలంగాణ ఫస్ట్

(మొదటి పేజీ తరువాయి)

వార్షిక రుణ ప్రణాళికలో రాష్ట్రం మొదటి క్వార్టర్‌లోనే 33.64 శాతం సాధించింది. ఇందిరమ్మ ఇళ్లకు, స్వయం ఉపాధి పథకాలకు రుణాలు ఇవ్వాలి. వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు ఇవ్వండి. ఆస్తుల తాకట్టు-, ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో రైతులను ఒత్తిడి చేయవద్దన్నారు. వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా భావిస్తున్నాం. అన్నదాతల పక్షాన రుణమాఫీ, రైతుభరోసా పేరిట బ్యాంకులకు రుణాలు జమ చేశాం. రూ.30 వేల

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

పాలక ఎన్‌డీఏ తరఫున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్నారు.అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు- భవనంలోని వసుధలో ఎఫ్-101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు- లెక్కించి ఫలితం ప్రకటిస్తారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫునా పోటీ- చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు.తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఎన్‌డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచనకు దిగారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరించారు. ఉభయసభల్లో ఎన్‌డీఏకే సంఖ్యాబలం ఉంది. రెండు సభల్లో మొత్తం 788 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 781 మందికి గాను లోక్‌సభలో 542, రాజ్యసభలో 239 మంది ఉన్నారు. ఎన్‌డీఏకి 425 మంది, ఇండీ కూటమికి 311 మంది, ఇతర ప్రతిపక్షాలకు 45 మంది సభ్యులున్నారు. ఇతర ప్రతిపక్షాల్లో వైసీపీ (11).. ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. బీజేడీ (7) మద్దతు కోసం ఆ పార్టీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌కు ప్రధాని మోదీ స్వయంగా ఫోన్ చేశారు. సరైన సమయంలో తమ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని బీఆర్ఎస్ ఎంపీ కె.సురేశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. అయితే ఈ రెండు పార్టీలు తాజాగా ఎన్నికకు దూరంగా ఉండాలని నిర్ణయించాయి. బిఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు.శిరోమణి అకాలీదళ్ వంటి ఏకసభ్య పార్టీలు, స్వతంత్రులు ఎటు-మొగ్గుతారో చూడాల్సి ఉంది. రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగ నున్నందున.. అధికార కూటమి నుంచి సుదర్శన్‌రెడ్డికి క్రాస్‌ఓటింగ్ జరుగుతుందని కాంగ్రెస్ ఆశాభావంతో ఉంది. అటు బీజేపీ కూడా.. తమిళనాడు ఎంపీల్లో కొందరు తమ రాష్ట్రానికే చెందిన రాధాకృష్ణన్ వైపు మొగ్గుచూపుతారని అంచనా వేస్తోంది. దళిత, ఆదివాసీ ఎంపీలందరూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికే మద్దతివ్వాలని తమిళనాడుకు చెందిన వీసీకే ఎంపీ తిరుమావళవన్ ఒక లేఖలో పిలుపిచ్చారు. ఆయన పార్టీకి లోక్‌సభలో ఇద్దరు సభ్యులున్నారు. 2002 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి భైరాన్‌సింగ్ షెకావత్‌కు 454 ఓట్లు- రాగా.. ఆయనపై బరిలోకి దిగిన కాంగ్రెస్ సీనియర్ నేత సుశీల్‌కుమార్ షిండేకు 302 ఓట్లు- వచ్చాయి. వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనడు 516 ఓట్లు- సాధించగా.. ప్రత్యర్థి గోపాలకృష్ణ గాంధీకి కేవలం 244 ఓట్లు- వచ్చాయి. 2022 ఎన్నికల్లో జగదీప్ ధన్‌ఖడ్‌కు 520 ఓట్లు- వచ్చాయి. విపక్షాల ఐక్య అభ్యర్థి మార్గరెట్ ఆల్వా కేవలం 182 ఓట్లు- సాధించారు. ఈసారి ఎన్‌డీఏ అభ్యర్థికి 500 ఓట్లలోపే వచ్చే అవకాశాలున్నాయి. ప్రతిపక్షాలు తమకు ఉన్న మొత్తం 324 ఓట్లు- సాధించినప్పటికీ.. అన్ని ఎక్కువ ఓట్లు- పొంది ఓడిపోవడం ఇదే మొదటిసారి అవుతుంది. చెల్లని ఓట్లపై రెండు కూటముల్లో ఆందోళన నెలకొంది. 2022లో 15 మంది ఎంపీల ఓట్లు- చెల్లకపోవడమే దీనికి కారణం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంపీలకు కూడా ఓటు- వేయడం రాకపోతే ఎలాగని ఉభయ కూటముల నేతలు తలలు పట్టుకుం టున్నారు. ఎంపీలు తమ ఓటింగ్ ప్రాధాన్యాలను అక్షరాల్లో కాకుండా అంకెల ద్వారా సూచించాలని.. కానీ కొందరు అది గ్రహించలేక పోతున్నారని వారు చెబుతున్నారు. అంతేగాక.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్దిష్ట పెన్నులతోనే వారు తమ ప్రాధాన్యాలను తెలుపవలసి ఉంటుంది. మరే ఇతర పెన్నులు వాడినా ఓటు చెల్లదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతి 15 మంది పార్టీ ఎంపీలకు ఒక సమన్వయకర్తను నియ మించింది. ప్రతిపక్ష సభ్యులను సమన్వయపరిచేందుకు ప్రత్యేక బృందాలను మోహరించింది.

# గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

3 ప్రాజెక్టు పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో గోదావరి ఫేజ్ 2, 3 పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.గోదావరి నదీ జలాలను మూసీ నది, ఈసా నదిలో సమ్మేళనం చేసి నగర ప్రజల దాహార్తిని తీర్చుతాం. హైద్రాబాద్ నగరంకు ప్రపంచ దేశాల్లో గొప్ప పేరుంది. 1908లో నగర ప్రమాదాన్ని నివారించడానికి నిజాం సర్కార్ ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించారు. ప్రపంచంలోనే గొప్ప ఇంజినీర్లతో నిజాం సర్కార్ ఈ ప్రాజెక్టులు కట్టింది. దూరదృష్టితో ఆలోచించి ఈ ప్రాజెక్టులు కట్టడంతో నగర దాహం తీరుతోంది. నగరంలో జనాభా పెరుగుతోంది, ఉద్యోగాల కోసం హైదరాబాద్ వస్తున్నారు. నగర జనాభా కోటిన్నరకు చేరింది. పీజేఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఖాళీ కుండలతో అసెంబ్లీ ముందు ధర్నాలు చేసి.. మంజీరా, కృష్ణా జలాలను హైదరాబాద్ తరలించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు శ్రీపాద ఎల్లంపల్లి నీటిని తరలించడానికి శంకుస్థాపన చేస్తే 2014 నుంచి నగరానికి వచ్చాయి' అని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు చెప్పారని అన్నారు. సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకెళ్తున్నామన్నారు. తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎవరు అడ్డం వచ్చినా ఈ పథకం పూర్తి చేస్తాం. నల్గొండ ప్రజల కోసమే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. ఈ పథకం ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమే కాకుండా, నల్గొండ ఫ్లోరైడ్ సమస్య తీరుతుంది. భారత రాష్ట్ర సమితి వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరిగింది. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలి. త్వరలో మహారాష్ట్రకు వెళ్లి అక్కడి సీఎంను కలుస్తామని సీఎం అన్నారు. నల్గొండ ప్రజల కోసమే మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సబర్మతి, యమునా, గంగా నది ప్రక్షాళన జరగొచ్చు కానీ.. మూసీ నది ప్రక్షాళన జరగొద్దా? అని సీఎం ప్రశ్నించారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో పనులు చేయనున్నారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. నల్లగొండ జిల్లాలో మూసీ నది కాలుష్యానికి మారు పేరుగా మారింది. ఆ నీరు త్రాగి పశువుల ప్రాణాలే కాదు మనుషుల ప్రాణాలు కూడా పోతున్నాయి. మూసీ నది నీటి వల్ల ఆడబిడ్డలకు పురిటి సమస్యలకు కారణం అవుతుంది. నల్లగొండ జిల్లాలో పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితి చూసి మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నా. 2014 నుంచి ఒక్క చుక్క నగరానికి తీసుకురావాలనే ఆలోచన చేయలేదు. తిరిగి మేము అధికారంలోకి వచ్చాక గోదావరి నీళ్ళని తీసుకురావడానికి ప్రణాళికలు తయారు చేసి ముందుకెళ్తున్నాం. ఒక వ్యక్తి తాడిచెట్టు- లాగా పెరిగాడు కానీ ఏమి లాభం లేదు. గోదావరి జలాలు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అంటున్నాడు. కానీ వాళ్ళు కట్టిన కాళేశ్వరం.. కూలేశ్వరం అయింది. శ్రీపాద ఎల్లంపల్లి మీ తాత ముత్తాతలు కట్టలేదు. గోదావరి జలాలు నగరానికి వస్తున్నాయంటే శ్రీపాద ఎల్లంపల్లి మూలం. కాకా సూచన మేరకు ప్రాణహిత చేవెళ్లకు అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుగా అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి నామకరణం చేశారు. చేవెళ్లలో రాజశేఖర్ రెడ్డి వేసిన శిలాఫలకం లేదా. కానీ దాన్ని ఆపి రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేశారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు దగ్గర 152 మీటర్ల ఎత్తులో కడ తాం అని అడిగాం. 149 మీటర్లకు ఒప్పుకు న్నారు. గోదావరి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం. చేవెళ్ల, పరిగి, వికారాబాద్ కు నీళ్ళు తీసుకువస్తామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

# పార్టీ నిర్ణయం మేరకే కవిత సస్పెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

ప్రెసిడెంట్ కెటిఆర్ తొలిసారిగా స్పందించారు. తెలంగాణ భవన్‌లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీలో చర్చించిన తర్వాతే పార్టీ అధినేత కెసిఆర్ ఆ నిర్ణయం తీసుకున్నారని కెటిఆర్ స్పష్టం చేశారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత ప్రెస్‌మీట్ పెట్టి హరీశ్‌రావు, సంతోష్‌లను టార్గెట్ చేస్తూ.. ఆరోపణలు చేశారు. హరీశ్, సంతోష్‌లు పక్కన ఉంటారు కానీ తెలంగాణ గురించి, కెటిఆర్ గురించి ఆలోచించే వ్యక్తులు కాదని కెటిఆర్‌కు సూచించారు. వాళ్లను పక్కనపెడితే పార్టీ బతుకుతు ందని, తన తండ్రి పేరు నిలబడుతుందని ఆమె అన్నారు. అయితే తాజాగా తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్‌ను కవిత గురించి ప్రశ్నించారు. దీనికి ఆయన కవిత చేసిన వ్యాఖ్యలపై పార్టీలో చర్చించిన తర్వాత అధినేత నిర్ణయం తీసుకున్నారని.. ఇంకా ఆ విషయంలో స్పందించడాని కి ఏమీ లేదని చెప్పారు. దీంతో పాటు- ఉప రాష్ట్రపతి ఎన్నికలకు కూడా తమ పార్టీ దూరంగా ఉంటుందని కెటిఆర్ ఈ సందర్భంగా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టే సిబిఐకి కాళేశ్వరం కేసు అప్పగించారని కెటిఆర్ తెలిపారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఏమీ తేల్చలేదని కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. కాళేశ్వరం నీటిని వాడుకుంటూ ప్రాజెక్టును బద్నాం చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేసినందుకు ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని అన్నారు. కొండపోచమ్మ నుంచి గ్రావిటీ- ద్వారానే గండిపేటకు నీరు వస్తుందని, మూసి ప్రాజెక్టులో విడతల వారి దోపిడి జరుగుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి ఎన్నికల తర్వాత ఉచిత మంచినీటి పథకాన్ని ఎత్తి వేస్తారని ఎద్దేవా చేశారు. యూరియా ఇచ్చిన వారికి ఓట్లు వేస్తామని చెప్పామని, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థుల్లో ఇద్దరు మంచివారని కెటిఆర్ తెలియజేశారు. కానీ వారు కాంగ్రెస్ బిజెపి తరఫున పోటీ- చేస్తున్నారని, బిజెపి కాంగ్రెస్ రైతులను వేధింపులకు గురిచేస్తున్నా యని అన్నారు. నోటా లేదు కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉంటున్నా మని పేర్కొన్నారు. కాంగ్రెస్ లో చేరానని కడియం శ్రీహరి కూడా చెప్పారని.. ఇంకా విచారణ ఏముంది? అని వారితో సిఎం సమావేశం పెట్టడం ద్వారా ఏం సందేశం ఇస్తున్నారని కెటిఆర్ ప్రశ్నించారు.

## 21 నుంచి దసరా సెలవులు

/హైదరాబాద్, సెప్టెంబర్ 08 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లకు దసరా సెలవులను ప్రకటించింది. దసరా పండుగ నేపథ్యంలో సెప్టెంబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకూ పాఠశాలలకు సెలవులు ఇచ్చింది. అదే విధంగా జూనియర్ కాలేజీలకు సెప్టెంబర్ 28వ తేదీ నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకూ సెలవులు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 22 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.

## బిసి రిజర్వేషన్లపై ముందే చెప్పాం

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. న్యాయ నిపుణులను ముందు సంప్రదించారా? అని రిజర్వేషన్ల విషయంలో బిజెపి ఎక్కడ అడ్డుపడింది? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చేయలేక తమపై నెపం వేయవద్దని దుయ్యబట్టారు. రాష్ట్రంలో బిజెపికి అధికారం ఇస్తే బిసిల 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ కు చిత్త శుద్ధి లేకుండా తమపై నిందలు వేస్తున్నారని రాంచందర్ ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్లకు భాజపా వ్యతిరేకమని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరుతో ద్రోహం చేసిందని ఆరోపించారు. తెలంగాణ బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుందని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించకుండా కామారెడ్డి గడ్డ మీద మాట్లాడే

# ఈ నెల 10న స్థానిక సంస్థల తుది ఓటరు జాబితా

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08**జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలు వరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ఓటరు జాబితా ప్రదర్శన చేయడం జరిగిందని అన్నారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డిప్యూటీ సి ఈ ఓ రాజు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి తీన్మార్ మల్లన్న టీం రవి పటేల్ అండ





**భూపాల పల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమలాపురం గ్రామంలో సంకటి వెంకటేష్ ముదిరాజ్ నిన్న రాత్రి హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో ఊపిరితిత్తులు ఇన్ఫెక్షన్ ఇతర శ్వాస సంబంధ సమస్యలతో మరణించడం జరిగింది నిరుపేద కుటుంబం కనీసం కమలాపురం గ్రామంలో ఇంటి స్థలం లేక ఊరి బయట సమ్మక్క సారక్క గద్దెల దగ్గర వేయడం జరిగింది ఒక బీసీ బిడ్డ 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇంటి అడుగు జాడ కూడా లేకుండా ఉన్నారు మృతుడి కి ఒక భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు గ్రామ ప్రజలు సంఘాలు వేసుకుని అంత్యక్రియలు పూర్తి చేశారు ఇంకా ఎవరైనా వారికి ఆర్థికంగా సహాయం చేయాలంటే కమలాపురం గ్రామానికి వెళ్లి వారి పరిస్థితి చూడండి భూపాలపల్లి తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్ జేఏసీ మా వంతుగా వారి కుటుంబానికి అండగా ఉంటాము అని రవి పటేల్ అన్నారు భూపాలపల్లి టౌన్ లో ఇటీవల ముస్లిం యువకుడు హత్యకు గురికావడం జరిగింది అతడి కుటుంబాన్ని ఈరోజు తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా ఇన్చార్జ్ రవి పటేల్ టీం సభ్యులు వారి కుటుంబాన్ని కలిసి ప్రగాఢ సానుభూతి ప్రకటించడం జరిగింది

# పెండింగ్ లో ఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి**









**మేడ్చల్ ప్రతినిధి, సెప్టెంబర్ 08 :** పెండింగ్ లో ఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి, త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి అన్నారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జె. ఎల్ .బి. హరిప్రియలతో కలసి కలెక్టర్ ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మను చౌదరి మాట్లాడుతూ ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని , దరఖాస్తుల పై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు సమర్పించారు. ప్రజలకు ప్రజావాణి నిర్వహణపై నమ్మకం కల్పించే బాధ్యత అధికారులపై ఉందని ఆయన తెలిపారు. స్వీకరించిన ఆర్జీలకూ అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. . ప్రజల సమస్యలతో సమర్పించిన అర్జీలపై అధికారులు సత్వరమే స్పందించి, వాటిని పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. అదేవిధంగా జిల్లాలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తుల పై అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించి పెండింగ్ లేకుండా చూడాలని ఆయన సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణిలో 86 ఆర్జీలు వచ్చాయని, అందులో ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యా, పౌరసరఫరాల శాఖ, ఇతర శాఖలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు.ఈ ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి







**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 :**ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 49 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 13, భూ సమస్యలు 10, పెన్షన్ 09, ఉపాధి కల్పనకు 02, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 15 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్య తో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించాలి

**అధికారులు హాస్టల్స్, స్కూల్స్ తరచూ తనిఖీలు చేయాలి.**
**వార్డెన్ నుండి డి ఈ ఓ ..**
**విధులు సక్రమంగా నిర్వహించాలి.**
**అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08:**ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్ల, హాస్టల్స్ లలో విద్యార్థులకు నాణ్యమైన వైద్య తో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో డి ఈ ఓ,ఏ పి ఓ, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న విద్యా, ఆహారం పై అధికారులు హాస్టల్స్, స్కూల్స్ తరచూ తనిఖీలు చేయాలని సూచించారు. వార్డెన్ నుండి డి ఈ ఓ వరకు అందరు విధులు సక్రమంగా నిర్వహించాలని,అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రోజు మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా, హాస్టల్స్ పరిసరాలు శుభ్రత, విద్యార్థుల విద్యానందిస్తున్న తీరును పరిశీలించాలని అన్నారు. తనిఖీలో సిబ్బంది పని తీరు బాగుగా లేకుంటే చర్యలు తీసుకోవాలని లేనిచో, మీ పై చర్యలు తీసుకోబడతాయనీ కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఏ పి ఓ వసంత రావు, డి ఈ ఓ సిద్ధార్థ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్ నాయక్, బిసి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి సర్దార్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సఫాయి కార్మికులకు కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం....

**ములుగు మున్సిపాలిటీలో వేతనాలు అందక, అధికారుల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న కార్మికుడు మైదం మహేష్...**
**బాధిత కుటుంబానికి అండగా ఉంటాం...**
**ప్రభుత్వం మైదం మహేష్ కుటుంబానికి న్యాయం చేసే దాకా పోరాటం చేస్తాం...**
**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమం...**
**బడే నాగజ్యోతి**
**బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి**









**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08** పారిశుద్ధ కార్మికుని ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని దీనికి బాధ్యత మంత్రి సీతక్క వహించాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు ఈ మేరకు సోమవారం రోజున ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బడే నాగజ్యోతి కార్యకర్తలతో కలిసి ఏరియా హాస్పిటల్ నుండి బస్టాండ్ వరకు బిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ఐదు నెలల నుండి వేతనం అందించడం లేదని ములుగు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుడు మైదం మహేష్ అధికారులను కోరిన కూడా జీతం ఇవ్వలేదని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు మైదం మహేష్ ఆత్మహత్య కు కారణం కాంగ్రెస్ సర్కార్ రే కారణమని విమర్శించారు.ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క బాధ్యత వహించి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిన సర్కార్ మహేష్ మరణం పై దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని అన్నారు. మంచినీళ్లు అనుకొని పురుగుల మందు తాగినట్టు చెప్పి ఒక ఫేక్ వీడియోను సృష్టించి సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆదుకోవాల్సిన సర్కారీ ఇలాంటి దుర్మార్గానికి ఒడిగట్టిందని మండిపడ్డారు. తప్పుడు చర్యలతో ప్రభుత్వ ఘోర వైఫల్యం కప్పుపుచ్చుకోలేరని బడే నాగజ్యోతి హెచ్చరించారు. మైదం మహేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడం లేదని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టమని, కార్యక్రమం ద్వారా వచ్చిన మొత్తాన్ని వారి కుటుంబానికి అందిస్తామని బడే నాగజ్యోతి తెలియజేశారు. మైదా మహేష్ కుటుంబానికి న్యాయం జరిగే దాకా ప్రభుత్వంపై పోరాట చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, వేములపల్లి బిక్షపతి, పోరిక విజయ్ రామ్ నాయక్, గొర్రె సమ్మయ్య, కోగిల మహేష్, వేల్పుల సత్యం, ఆకుతోట చంద్రమౌళి, గరిగే రఘు, బైకాని సాగర్, గండి కుమార్, కవ్వంపల్లి బాబు, గడ్డమీది భాస్కర్, యూనిస్, మాదం సాగర్, వాంకుడోత్ రాందాస్, దూడబోయిన శ్రీనివాస్, గజ్జి నగేష్, సోహెల్, కోడపాక మహేందర్, జట్టి పున్నం, దేవర రాజు, ఇరుప విజయ, మర్రి అంకుష్, ఎండి ఖాసీం, ఆరెపల్లి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# దవాఖానా లో దురుసు ప్రవర్తన.!

**నేనే రాజు నేనే మంత్రి**
**నన్నెవరేం చేయలేరు**
**డ్రైవర్లు ఆసుపత్రి ఉద్యోగులా ?**
**క్రింది స్థాయి సిబ్బందిని దూషిస్తున్న తీరు**
**దవాఖానకు అసలు సూపరిండెంట్.. ఎవరు!?**
**యూనియన్ నాయకులు**




**ములుగు జిల్లా, ప్రతినిధి సెప్టెంబర్ 08** ములుగు జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో సిబ్బంది కొరతతో ఆసుపత్రికి వచ్చే రోగులు నానా రకాలుగా ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మెడికల్ కాలేజీకి అనుబంధంగా పనిచేస్తుండగా తెలంగాణ వైద్య విధాన పరిషత్ క్రింద వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న ఉద్యోగులను గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నుండి ఏటూరు నాగారం, వాజేడు,వెంకటాపురం సి హెచ్ సీ ఆసుపత్రులకు బదిలీ చేయగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఉన్నతాధికారి క్రింది స్థాయి సిబ్బంది కొరత ఉండటంతో ఏటూరు నాగారం, వాజేడు మండలాలలోనీ సి హెచ్ సీ నుండి కొంతమంది సిబ్బందిని పై స్థాయి అధికారుల ఆదేశాలతో తిరిగి జిల్లా ఆసుపత్రికి తీసుకొచ్చినప్పటి నుండి సదరు ఉన్నతాధికారి అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని యూనియన్ నాయకులు, క్రింది స్థాయి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేసారు.అంతేకాకుండా అందరి ముందే..మీరు 4 వతరగతి ఉద్యోగులు అని కించ పరుస్తున్నారని బాదాప్తహృదయంతో ఆవేదన వెలిబుచ్చారు. తక్కువ సిబ్బంది తో ఎక్కువ పనిభారాన్ని మోపుతూ శ్రమదోపిడి చేస్తున్నారని అన్నారు. సదరు ఉన్నతాధికారి క్రింది స్థాయి ఉద్యోగుల పట్ల చులకన భావంతో మాట్లాడుతూ నేనే రాజు నేనే మంత్రి అంటూ నా ఇష్టం ఉన్నట్లు డ్యూటీ చేస్తాను అని.. నచ్చితే వస్తా లేకపోతే రాను నన్ను అడిగే వారు ఎవరు అని అంటున్నట్లు సమాచారం. వ్యక్తిగత డ్రైవర్లు క్రింది స్థాయి సిబ్బందిపై అజమాయిషీ చేస్తూ.. చెప్పిన పని చేయకుంటే పై అధికారికి మీ పై కంప్లైయింట్ చేస్తానని బెదిరింపులకు గురిచేస్తున్నారనీ అన్నారు. వైద్యులు సమయపాలన పాటించకున్నా..వారిని ఏమీ అనకుండా క్రింది స్థాయి సిబ్బందిని మాత్రమే ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.గత నాలుగు నెలలుగా పనిచేస్తున్నప్పటికీ జీతాలు లేక కుటుంబ జీవనాన్ని పోషించలేక ఇబ్బందులు పడుతున్నామని జీతాల గురించి అడుగగా జీతాలు నా పరిధిలోనివి కావని అన్నారని తెలిపారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఉద్యోగులుగా పనిచేస్తున్న క్రింది స్థాయి ఉద్యోగులను గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రికి ఆదేశాలతో తీసుకువచ్చి ఎక్కువ సిబ్బంది తో చేసే పనిని తక్కువ సిబ్బంది తో చేపిస్తూ జీతాల పేరు ఎత్తగానే నాకు సంబంధం లేదని తప్పించుకుంటున్నారని, జీతాలు రాక కుటుంబాలు గడవక తీవ్ర మనస్థాపానికి గురవుతున్నామని అన్నారు. పని చేయాలని ఆదేశించే అధికారికి జీతాలు ఇప్పించే బాధ్యత లేదా అని సదరు ఉన్నతాధికారిని ప్రశ్నిస్తున్నారు.క్రింది స్థాయి ఉద్యోగులమైన మాపై సదరు ఉన్నతాధికారి డ్రైవర్(లు) పెత్తనం చేస్తూ ఊడిగం చేపిస్తున్నారని... చెప్పిన పని చేయకుంటే...మీ సంగతి చూస్తాం అని బెదిరిస్తున్నారని వాపోయారు.జిల్లా పెద్ద ఆసుపత్రిలో సూపరిండెంట్, ఏడీల మధ్య విభేదాల వల్ల క్రింది స్థాయి సిబ్బంది ఎవరి మాట వినాలో అవగతం కావడం లేదని, జీతాల గురించి అడుగగా సూపరిండెంట్ నాకు సంబంధం లేదని, ఏడి ని అడిగితే నాకు కూడా సంబంధం లేదంటూ సమాధానం ఇస్తున్నారని తెలిపారు. మా సమస్యల గూర్చి చెప్పడానికి వెళ్తే తప్పించుకుంటూ నానా ఇబ్బందులకు గురిచేస్తూ దుర్భాషలాడు తున్నారని తెలిపారు. ఈ సందర్భాన్ని ఏ డి అలుసుగా తీసుకొని మరో సూపరిండెంట్ గా అవతారమెత్తి క్రింది స్థాయి సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని యూనియన్ నాయకులు తెలిపారు.సిబ్బందిని ఒత్తిడితో పని చేయిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేయడంతో మనస్థాపం చెంది కుటుంబం కోసం పనిచేయాలా.. లేక చావాలా.. అన్నంతగా ఇబ్బంది పడుతున్నామని అన్నారు.ఇదిలా ఉండగా సదరు ఉన్నతాధికారి నాకిష్టం వచ్చినట్లు నేను డ్యూటీ చేస్తా...లేకపోతే చేయను..మంత్రయినా అయినా కలెక్టర్ అయిన ఎవరు చెప్పినా నేను పట్టించుకోను అనే విధంగా ప్రవర్తిస్తున్నట్లు సమాచారం. ఏదైనా సమస్య ఉంటే తనతో చెప్పాలని గతంలో చెప్పినప్పటికీ ఎన్ని సార్లు కాల్ చేసినా ఫోన్ లిఫ్ట్ చేయరని అన్నారు. 15 సంవత్సరాలుగా చాలీ చాలని జీతంతో పనిచేస్తున్నా...దుర్భషలాడుతూ, అవమానపరుస్తూ ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేసారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మాకు తగిన న్యాయం చేయాలని క్రింది స్థాయి సిబ్బంది కోరుతున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఉప రాష్ట్రపతి ఎన్నికకు బీఆర్ఎస్ దూరం

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 :** జరుగనున్న భారత ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. ఎన్డీఏ, ఇండియా కూటమి.. రెండూ తెలంగాణకు ద్రోహం చేశాయంటోన్న బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో తటస్థ వైఖరి అవలంభించాలని చూస్తున్నట్టు సమాచారం. ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్టు, ప్రస్తుతం దేశ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇదే సరైన నిర్ణయమని బీఆర్ఎస్ అధినేత భావిస్తున్నట్టుగా ఆ పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. దీనికి సంబంధించి నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉంది. బీఆర్ఎస్ కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్న సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ తాజా నిర్ణయంతో తెలంగాణ



కాంగ్రెస్ అగ్గి మీద గుగ్గిలమవుతోంది. బీఆర్ఎస్- బీజేపీ చీకటి ఒప్పందం బట్టబయలు అయిందని ఆ పార్టీ విమర్శిస్తోంది. ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరం ఉండడం పరోక్షంగా బీజేపీకి మేలు చేయడం మాత్రమే అని చెడ్డీలు వేసుకొని రాజకీయాలను టీవీలో చూసే పిల్లవాడికి కూడా తెలుసు అంటూ ఆ పార్టీ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ సందేశంలో పేర్కొన్నారు. ఇదే బీఆర్ఎస్- బీజేపీ అసలు స్వరూపమని కూడా సామా విమర్శించారు

# ఆ క్రెడిట్ సీఎం రేవంత్‌రెడ్డిదే రాజాసింగ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

**హైదరాబాద్, సెప్టెంబరు8:** భాగ్యనగరంలో గణేశ్ నిమజ్జనం చాలా ప్రశాంతంగా పూర్తి అయిందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్వ్యాఖ్యానించారు. పోలీస్, మున్సిపల్, నీటి శాఖ, ట్రాఫిక్ శాఖ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిమజ్జన కార్యక్రమానికి బాగా సహకరించారని తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు రాజాసింగ్.ట్యాంకుబండ్‌పై జరిగిన వినాయక నిమజ్జన కార్యక్రమాన్నిముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గరుండి నిరంతరం పర్యవేక్షించారని.. ఈ క్రెడిట్ ఆయనకే దక్కుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కొన్ని సూచనలు చేశారు రాజాసింగ్. వినాయక్ సాగర్ నీరు మురికిగా ఉందని.. దురదృష్టవశాత్తూ దేవుళ్ల నిమజ్జనాలను కూడా ఆ నీటిలోనే చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు రాజాసింగ్.ఇలా చేస్తే పాపం చేస్తున్నట్లు అవుతోందని



చెప్పుకొచ్చారు. వినాయక్ సాగర్ నీటిని పరిశుభ్రం చేస్తానని మాజీ సీఎం కేసీఆర్ కూడా గతంలో చెప్పారని గుర్తుచేశారు. వినాయక్ సాగర్‌లోకి మురికి కాలువ నీరు వస్తోందని.. ఆ నీటిని మళ్లించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. వినాయక్ సాగర్‌ను వర్షపు నీటితో నింపాలని సూచించారు. రాబోయే ఏడాది వినాయక్ సాగర్‌లో చేసే గణనాథుల నిమజ్జనాలను మంచి వర్షపు నీటిలో చేయాలని సూచించారు. ఇందుకోసం సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా కృషి చేయాలని కోరారు. ఇలా చేస్తే రేవంత్‌రెడ్డికి, గణేష్ భక్తులందరికీ తప్పకుండా స్వామివారి ఆశీర్వాదం లభిస్తుందని ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై కీలక వ్యాఖ్యలు చేసిన కవిత


**హైదరాబాద్, సెప్టెంబరు8:** ఇటీవల కాలంలో కల్వకుంట్ల కవిత ఎపిసోడ్ తెలంగాణ రాజకీ య వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ఆమె మాజీ మంత్రి హరీశ్ రావుపై చేసిన సంచలన ఆరోపణల నేపథ్యంలో ఆమెను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. దీంతో కవిత మరుసటి రోజు పార్టీ సభ్యత్వానికి , ఎమ్మెల్సీకి రాజీనామా చేశారు. తాజాగా ఆమె కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాజకీయ వాతావరణం కల్వకుంట్ల కవిత చుట్టే తిరుగుతోంది. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత విభేదాల మధ్య ఆమెను సస్పెండ్ చేయడం.. వెంటనే ఎమ్మెల్సీ పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయడం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు రేపింది. ముఖ్యంగా మాజీ మంత్రి హరీశ్ రావుపై చేసిన సంచలనాత్మక ఆరోపణలు ఈ పరిణామాలకు దారితీశాయి. జైలు నుంచి తిరిగి వచ్చినప్పటి నుంచి కవిత బీఆర్ఎస్ పార్టీలోని కొంతమంది నాయకులపై విమర్శనాత్మక రాగాలు పాడుతూ.. నూతన రాజకీయ వ్యూహాలతో ముందుకు వెళ్తున్నారు.తాజాగా బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో 70కి పైగా బీసీ సంఘాల ప్రతినిధులతో సమావేశమై కవిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆమె మాట్లాడుతూ.. బీసీ వర్గాలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ముఖ్యంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా



ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని స్పష్టం చేశారు.ఇక రిజర్వేషన్ల అంశం ఇప్పుడు రాజకీయంగా మరింత కీలకమైంది. తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 30లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని గడువు పెట్టినా.. ప్రభుత్వం సన్నద్ధం కాలేదు. రిజర్వేషన్ల వ్యవహారం సరిగా తేలకపోవడంతో మళ్లీ గడువు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం పిటిషన్ వేసింది. దీంతో లోకల్ బాడీ ఎలక్షన్స్ ఇప్పట్లో జరగబోవనే అనుమానాలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ పరిస్థితిని కవిత ఎత్తి చూపుతూ.. బీసీల హక్కుల కోసం ఉద్యమించాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తున్నారు.ఆమె తెలంగాణ కాంగ్రెస్ పై మాత్రమే విమర్శలు కాకుండా.. జాతీయ నాయకత్వాన్ని కూడా ప్రశ్నించింది. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఇప్పటివరకు పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ఎందుకు లేవనెత్తలేదని ఆమె ప్రశ్నించారు. ఇది కేవలం రాష్ట్రపరమైన అంశం కాదు, జాతీయస్థాయిలో బీసీల న్యాయం కోసం పెద్ద పంథాలో ఉద్యమించాల్సిన అవసరముందని సూచించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై స్పష్టమైన అజెండాతో ముందుకు వెళ్తూ.. కవిత తనను మళ్లీ రాష్ట్ర రాజకీయాల్లో కీలక ఆటగాడిగా నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఈ రిజర్వేషన్ల అంశం పెద్ద చర్చనీయాంశం కానుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకపోతే ఏ ఎన్నికలు జరగరని కవిత స్పష్టంగా హెచ్చరించడం.. బీసీ సంఘాలను తన వైపు ఆకర్షించే ప్రయత్నం చేస్తున్న సంకేతాలుగా కనిపిస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు వెనక్కి తగ్గేదేలే అంటూ కల్వకుంట్ల కవిత సష్టం చేశారు.

# హైదరాబాద్‌లో తాగునీటి కష్టాలకు పూర్తిగా చెక్

**హైదరాబాద్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రూ. 7,360 కోట్ల వ్యయంతో నిర్మించనున్న గోదావరి తాగునీటి పథకం (రెండవ, మూడవ దశ) పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి 20 టీఎంసీల నీటిని తరలిస్తారు.. ఇందులో 2.5 టీఎంసీలు మూసీ నది పునరుజ్జీవనానికి.. 17.5 టీఎంసీలు హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలకు కేటాయించారు. అలాగే.. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) తాగునీటి సరఫరా పథకం (రెండో దశ)ను కూడా ప్రారంభిస్తారు. హైదరాబాద్ శివారు ప్రాంతాలకు కూడా తాగునీరుహైదరాబాద్‌కు తాగునీటి అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకేసారి పలు ప్రధాన ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. మొత్తం రూ. 8,858 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టులు, నగరానికి మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాలకు కూడా తాగునీటి సరఫరా




బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉన్నాయి. మొత్తం రూ. 7,360 కోట్లతో చేపట్టిన గోదావరి డ్రింకింగ్ వాటర్ స్కీమ్‌లో మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి 20 టీఎంసీల నీటిని తీసుకొచ్చే ఏర్పాట్లు చేశారు.ఇందులో 2.5 టీఎంసీల నీటిని ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌ల ద్వారా మూసీ నదికి వదిలి పునరుద్ధరిస్తారు. మిగిలిన 17.5 టీఎంసీలు హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం వినియోగిస్తారు. ఈ మార్గంలో ఉన్న ఏడు మధ్యంతర చెరువులు కూడా నిండేలా చర్యలు తీసుకుంటున్నారు. హైబ్రిడ్ అన్యుటీ మోడల్‌లో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఓఆర్ఆర్ తాగునీటి సరఫరా పథకం.అంతే కాకుండా.. రూ.1,200 కోట్ల వ్యయంతో ఓఆర్ఆర్ డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ (ఫేజ్-2)ను సీఎం ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్ట్ జిహెచ్ఎంసీ పరిధి, సమీప మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, అలాగే ఓఆర్ఆర్ పరిధిలోని పలు గ్రామ పంచాయతీలకు నీటి సరఫరా అందించనుంది. మొత్తం 71 రిజర్వాయర్లు నిర్మించగా.. అందులో 15 రిజర్వాయర్లను ఈసారి ప్రారంభిస్తున్నారు.

# బతుకమ్మకు ఆ మహిళలందరికీ రెండేసి చీరలు : 'అక్కా-చెల్లెళ్లకు మీ రేవంతన్న కానుక'

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 :** బతుకమ్మ పండుగ సమీపిస్తున్న వేళ మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా 'అక్కా-చెల్లెళ్లకు మీ రేవంతన్న కానుక' పేరిట చేనేత చీరల పంపిణీకి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ నెల 21వ తేదీ నుంచి రాష్ట్రంలో బతుకమ్మ పండుగ సంబురాలు మొదలవనున్నాయి. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం ఒక్కో మహిళకు ఒక చీర కానుకగా ఇచ్చేవారు. కాంగ్రెస్? ప్రభుత్వం అందుకు భిన్నంగా స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు రెండేసి చొప్పున ఇవ్వాలని నిర్ణయించింది. మెప్మా ద్వారా నగరపాలక, పురపాలక సంఘాల పరిధిలోని సభ్యుల వివరాలు, డీఆర్డీవో ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాంతాల్లోని సభ్యుల వివరాలు సేకరించాలని పీడీలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 15వ తేదీ నాటికి ఉమ్మడి మహబూబ్?నగర్? జిల్లాకు చేరనున్నాయి.దసరా అందరికి చీరలు నాటికి చేరవేస్తారా : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 1,13,670 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులున్నారు. వీళ్లందరికీ రెండేసి చీరలు ఇవ్వాలి. చేనేత సహకార సంఘాలకు 2,27,340 చీరల ఆర్డర్? ఇవ్వాల్సి ఉంటుంది. ఇండెంట్ పెట్టాల్సి ఉంటుంది. జోగులాంబ గద్వాల, వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్‌కర్నూల్ జిల్లాలో 3,39,110 మంది ఉన్నారు. వీరి కోసం 6,78,220



సభ్యులకు రెండేసి చొప్పునచీరలు అవసరం. ఉమ్మడి జిల్లాలో 9,05,560 చీరలు పంపిణీ చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం చేనేత సహకార సంఘాల ద్వారా పంపిణీ చేయనున్నారు. ఒకేసారి ఇంత స్థాయిలో పంపిణీ చేస్తుందా? కొంత మందికే ఇచ్చి మిగతావారికి దసరా నాటికి చేరవేస్తారా? అనేది చూడాలి.ఈసారి కేవలం వారికి మాత్రమే చీరలు : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారి బతుకమ్మ చీరలను పంపిణీ చేయనుంది. అయితే గత ప్రభుత్వంలో ఆధార్? కార్డులున్న ప్రతి మహిళకు చీరలను బతుకమ్మ కానుకగా ఇచ్చేవారు. కాంగ్రెస్? ప్రభుత్వం ఇందుకు భిన్నంగా స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు మాత్రమే చీరలను ఇవ్వాలని నిర్ణయించింది.బతుకమ్మ చీరలపై విమర్శలు : గత ప్రభుత్వం ఈ పథకాన్ని మొదలుపెట్టగా, ప్రజల నుంచి పలు విమర్శలు వచ్చాయి. నాసిరకం చీరలను కానుకగా ఇస్తున్నారని మహిళలు ఆరోపించారు. పండుగకు ఇలాంటి చీరలు ఎవరైనా ధరిస్తారా అంటూ మండిపడ్డారు. కొన్ని సందర్భాల్లో ఆ చీరలను బట్టలు తీసుకుని వస్తువులు ఇచ్చేవారికి ఇచ్చేవారు. అప్పట్లో ఈ విషయం సోషల్? మీడియాలో వైరల్? అయ్యింది. కొందరైతే వాటిని కాల్చేసిన ఉదంతాలూ ఉన్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో వాటిని పూర్తి స్థాయిలో పంపిణీ చేయక పంచాయతీ కార్యాలయాల్లోనే ఉండిపోయాయి.

# యూరియా కోసం కనగల్ రైతుల ఎదురు చూపులు

**నల్లగొండ సిటీ, సెప్టెంబర్ 08 :** యూరియా బస్తాల కోసం రైతులు బారులు తీరుతూ అవస్థలు పడుతున్నారు. కనగల్ మండల కేంద్రంలో యూరియా దొరక్క రైతులు తెల్లవారుజామున 4 గంటల నుంచే ఆయా కేంద్రాల వద్ద బారులు తీరారు. కనగల్ మండలంలోని ఎరువుల దుకాణాలు, పీఏసీఎస్ లో యూరియా లభించకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. లింగోటం మన గ్రోమోర్ ఎరువుల దుకాణానికి 400 బస్తాలు యూరియా



సోమవారం రావడంతో రైతులు క్యూ లైన్ లో తెల్లవారుజామున 4 గంటల నుంచే పాస్ బుక్స్, ఆధార్ కార్డులు పెట్టి ఎదురు చూస్తున్నారు.మండల వ్యవసాయ అధికారి అమరేందర్ గౌడ్ సిబ్బందితో అక్కడికి చేరుకుని రైతుకు రెండు బస్తాలు చొప్పున యూరియా అందజేశారు. మిగతా సగం మంది రైతులకు యూరియా దొరకకపోవడంతో నిరాశతో వెనుతిరిగిపోయారు. అదును దాటినా యూరియా దొరకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకో రెండు, మూడు రోజుల్లో యూరియా దొరక్కపోతే నష్టం పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# బొల్లారంలో దారుణం యువకుడిని చంపి ఇంటి ముందు పడేసిపోయారు

**సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో దారుణం చోటుచేసుకున్నది. ఓ యువకుడిని హత్యచేసిన దుండగులు.. మృతదేహాన్ని అతని ఇంటి ముందు పడేసి వెళ్లిపోయారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోల్‌కు చెందిన జయప్రకాష్ (22) అనే యువకుడు బొల్లారం కేబీఆర్ కాలనీలో ఉంటున్నారు. తాపీ మేస్త్రిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు.ఈ క్రమంలో జయప్రకాష్‌ను హత్య చేసిన గుర్తు తెలియని వ్యక్తులు.. సోమవారం తెల్లవారుజామున శవాన్ని అతని ఇంటిముందు పడేసి పోయారు. గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాదీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను గుర్తించేందుకు ఇంటి సమీపంలో ఉన్న సీసీటీవీ కెమెరాలను జల్లడ పడుతున్నారు.




# రైతులందరికి యూరియా అందేలా చర్యలు తీసుకోవాలి : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్‌నగర్ :** రైతులందరికి యూరియా అందేలా చర్యలు తీసుకోవాలి అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అధికారులకు సూచించారు. హబూబ్‌నగర్ జిల్లా కేంద్రం బోయపల్లి రోడ్డు న్యూగంజ్‌లోని హాకా రైతు సేవా కేంద్రం వద్ద యూరియా పంపిణీని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి. .తెల్లవారుజామున నుండి రైతులు యూరియా కోసం లైన్‌లో వేచి ఉంటున్నారని తెలిపారు.



వారికి తాగు నీరు అందించాలని సూచించారు.రైతులందరికి యూరియా అందేవిధంగా స్టాక్ తెప్పించుకోవాలన్నారు. రైతులకు ఎకరానికి 2 యూరియా బస్తాలు పంపిణీ చేయాలన్నారు. ఇంతకు ముందు రైతులకు ఆధార్ కార్డు పై యూరియా పంపిణీ చేసిన విధంగా, రైతులను పట్టాదారు పాస్ పుస్తకం కావాలని తిప్పించుకోకుండా పంపిణీ చేయాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# మోసాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్

**మధిర, సెప్టెంబర్ 08 :** కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసాలకు కేరాఫ్ అడ్రస్ అని బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్ రాజు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో యువజన, విద్యార్థి సంఘ సోషల్ మీడియా వారియర్స్ తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి పేరుతో యువతను మోసం చేసిన



ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీనే ఈ రాష్ట్రానికి శ్రీరామ రక్ష అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువతకు సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాల పేరుతో నమ్మించి మోసం చేసిందన్నారు. ప్రతి నిరుద్యోగికి నిరుద్యోగ భృతి ఇస్తామని, చదువుకుంటున్న యువతులకు స్కూటీలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిపోయినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మధిర ఏఎంసీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మధిర మండల రైతు సంఘం మాజీ కన్వీనర్ చావా వేణు, మధిర మండల బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, మధిర మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ వైవి అప్పారావు, మధిర శివాలయం మాజీ అధ్యక్షుడు వంకాయలపాటి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మధిర మండల యూత్ అధ్యక్షుడు కోన నరేందర్ రెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షుడు సర్వేష దిల్లు, వంగవీడు మాజీ ప్రెసిడెంట్ బొగ్గుల వీరారెడ్డి, కృష్ణాపురం మాజీ ప్రెసిడెంట్ బుర్రి బాబురావు, పల్లపాటి కోటేశ్వరరావు, ఆయిలూరి ఉమామహేశ్వర్ రెడ్డి, పరిశ , ఆళ్ల నాగబాబు, కందుకూరి నాగబాబు, చీదిరాల రాంబాబు, అబ్దుల్ ఖురేషి పాల్గొన్నారు.

# కేటీఆర్ గద్వాల పర్యటనను విజయవంతం చేయాలి




**జోగులాంబ గద్వాల :** రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ఈనెల 13న జోగులాంబ గద్వాల జిల్లాకు వస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. కేటీఆర్ గద్వాల పర్యటన పై నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యకర్తల సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే విజయుడు ,స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు గౌడ్‌తో కలిసి వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేటీఆర్ పర్యటన సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభ, రోడు షోను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు.గద్వాల మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్,మాజీ జడ్పీటీసీ లు,మాజీ కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ చేరనున్నారని వెల్లడించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు.

# ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం



**అమరావతి, సెప్టెంబరు8:** సీపీఎస్ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. మొదటి విడుత డీఏ బకాయిలను విడుదల చేసింది ఏపీ ప్రభుత్వం. త్వరలోనే మిగిలిన సీపీఎస్ ఉద్యోగులు అందరికీ 90శాతం బకాయిలు చెల్లించేందుకు ఏర్పాట్లు చేసింది ఏపీ ప్రభుత్వం.సుమారు ఆరు విడుతలుగా ఈ మొత్తం చెల్లింపునకు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఒక్కో ఉద్యోగికి రూ. 40వేల నుంచి రూ.70వేల వరకు(సోమవారం) వారి అకౌంట్లకు జమచేసింది ప్రభుత్వం. మిగిలిన వారికి ఆరు విడతల్లో అంటే ఒక్కో ఉద్యోగికి రూ. 2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకూ బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. డీఏ బకాయిల విడుదల పట్ల ఏపీ సచివాలయ సీపీఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు కోట్ల రాజేష్, నాపా ప్రసాద్‌లు హర్షం వ్యక్తం చేశారు.

# ఆలిండియా సర్వీసెస్ అధికారుల బదిలీలపై ఏపీ సర్కారు కసరత్తు,



**అమరావతి, సెప్టెంబర్ 8 :** ఆలిండియా సర్వీసెస్ అధికారుల బదిలీలపై ఏపీ సర్కారు కసరత్తు తుది దశకు చేరుకుంది. నిన్న సీఎస్, డీజీపీ, సీఎంవో అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు దీనిపై సుదీర్ఘ కసరత్తు చేశారు. నేడు కూడా సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు బదిలీలపై చర్చించనున్నారు. జేసీల నుంచి స్పెషల్ చీఫ్ సెక్రటరీల వరకు మార్పులు ఉంటాయని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. ఎస్పీల నుంచి , వరకు కీలక పోస్టుల్లో కొత్త అధికారుల నియామకం జరిగే అవకాశం ప్రస్తుటంగా ఉంది.ఈ క్రమంలోనే? నేడు పలువురు ముఖ్య కార్యదర్శుల బదిలీలపై ఉత్తర్వులు వెలువడనున్నాయని తెలుస్తోంది. ఈ సమూల మార్పులు ద్వారా పాలనలో వేగాన్ని పెంచాలనే ఆలోచనలో సీఎం చంద్రబాబు ఉన్నారు. ఈ 15 నెలల కాలంలో అధికారుల పనితీరుపై స్పష్టమైన సమాచారం, అవగాహనతో ఉన్న ప్రభుత్వం ఆ మేరకు చర్యలు చేపట్టబోతోంది. బాగా పనిచేసిన అధికారులను ప్రోత్సహించేలా....ఆశించిన స్థాయిలో పనితీరు కనబర్చని వారిని మార్చేలా నిర్ణయాలు ఉండే అవకాశం ఉంది.తన ఆలోచనలను, వేగాన్ని అందుకునేలా అధికారుల, శాఖాధిపతుల పనితీరు ఉండాలంటున్న సీఎం చంద్రబాబు, సరైన స్థానంలో సరైన అధికారి అనే కాన్సెప్ట్ కోసం ఈ సుదీర్ఘ కసరత్తు జరిపారు. క్షేత్ర స్థాయి నుంచి పాలనలో వేగాన్ని పెంచేలా.. ప్రభుత్వ ప్రాధామ్యాలను గుర్తించి పని చేసేలా కొత్త నియామకాలు ఉంటాయని ఏపీ అధికార వర్గాలు అంటున్నాయి. ఆయా అధికారుల గత రికార్డు మాత్రమే ప్రాతిపదికగా పోస్టింగులు ఉండే అవకాశం ఉంది.ఇక, ఉన్నతాధికారుల మార్పులు, చేర్పుల విషయంలో నేడు, రేపు బదిలీల ఉత్వర్వులు వెలువడే అవకాశం ఉంది. దీంతో బదిలీలపై అన్ని ప్రభుత్వ శాఖల్లోని అన్ని స్థాయిల్లో చర్చలు షురూ అయ్యాయి. తమ తమ శాఖల్లో మార్పులు చేర్పులపై మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికారులు చర్చించుకుంటున్నారు.

# ఏపీలో సీనియర్ ఐఏఎస్‌ల బదిలీ టీటీడీ ఈవోగా సింఘాల్



**అమరావతి, సెప్టెంబరు8:** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టీటీడీ ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్‌ను తిరిగి నియమించింది. ప్రస్తుతం ఈవోగా ఉన్న శ్యామలరావును సాధారణ పరిపాలన విభాగం ( జీఏడీ) ప్రిన్సిపల్ సెక్రటరీగా బదిలీ చేసింది. అలాగే పలువురు ఐఏఎస్‌లను బదిలీ చేసింది. ఈ మేరకు ఏపీ సర్కార్ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.అలాగే ఆర్అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రటరీగా కృష్ణబాబును నియమించారు. మెడికల్ అండ్ హెల్త్ సెక్రటరీగా సౌరభ్ గౌర్, ఎక్సైజ్ అండ్ మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీగా మీనా, ఢిల్లీలోని ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్‌కుమార్‌ను బదిలీచేశారు. గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అనంతరామ్ నియమించారు. అటవీ, పర్యావరణ శాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండేను బదిలీ చేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్‌ను నియమించారు.

# ఏపీ లిక్కర్ కేసులో మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్ మీద ఏసీబీ కోర్టులో విచారణ



**విజయవాడ, సెప్టెంబర్ 8 :** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి రెగ్యులర్ బెయిల్ పిటిషన్ నేడు ఏసీబీ కోర్టులో విచారణకు రానుంది. లిక్కర్ స్కాం కేసులో ఏ4గా అరెస్టయిన మిథున్ రెడ్డికి.. రేపు ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఏసీబీ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కాగా ఈ లిక్కర్ కేసులో ఇప్పటికే నలుగురికి బెయిల్ మంజూరు చేసిన ఏసీబీ కోర్టు.. నేడు మిథున్ రెడ్డి రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై విచారణ చేయనుంది. జులై 19, 2025న సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) విచారణకు హాజరై మిథున్ రెడ్డి అరెస్టు అయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హయంలో ఎక్సైజ్ పాలసీలో మార్పులు, డిస్టిలరీల నుంచి లంచాల సేకరణలు, వేల కోట్ల అక్రమ లాభాలకు సంబంధించిన కేసులో మిథున్ రెడ్డి నిందితుడుగా ఉన్నారు. సిట్ రిపోర్టుల ప్రకారం, మిథున్ రెడ్డి ఈ కుంభకోణంలో 'మాస్టర్ మైండ్'గా పనిచేశారని, పాలసీ మార్పులు, లంచాల సేకరణలో కీలక పాత్ర పోషించారని ఆరోపణలు ఉన్నాయి. ఆయనపై ముందస్తు బెయిల్ పిటిషన్లను ఏప్రిల్ 3, 2025న ఏపీ హైకోర్టు, జులై 18, 2025న సుప్రీం కోర్టు తిరస్కరించాయి.ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఇటీవల మిథున్ రెడ్డికి మధ్యంతర బెయిల్ (ఇంటరిమ్ బెయిల్) మంజూరు చేసిన ఏసీబీ కోర్టు, ఆయనకు 5 రోజుల అనుమతి (సెప్టెంబర్ 6 నుండి 11 వరకు) ఇచ్చింది. రూ.50,000 పూచీకత్తు, ఇద్దరు షూరిటీలతో ఈ బెయిల్ ఇచ్చింది. మిథున్ రెడ్డి ఈ బెయిల్‌పై జైలు నుండి విడ ుదలయ్యారు. అయితే, రెగ్యులర్ బెయిల్ పిటిషన్ విచారణలో సిట్ అధికారులు బలమైన ఆడియో, వీడియో, సాక్షుల వాంగ్మూ లాలు సమర్పించవచ్చని తెలుస్తోంది.మిథున్ రెడ్డి వైసీపీ పార్లమె ంటరీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్నారు. ఈ కేసులో ఇప్పటికే 12 మంది అరెస్టయ్యారు. నలుగురికి బెయిల్ మంజూరైంది. నేటి విచారణ లో కోర్టు బెయిల్ మంజూరు చేస్తే, మిథున్ రెడ్డికి మరింత ఊరట లభిస్తుంది. తిరస్కరిస్తే జైలు జీవితం కొనసాగుతుంది.

# బాలకృష్ణ మరో రికార్డు ఎన్ఎస్ఈ బెల్ మోగించిన తొలి దక్షిణాది నటుడిగా గుర్తింపు




**అమరావతి:** ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణ మరో అరుదైన గుర్తింపు సొంతం చేసుకున్నారు. ముంబైలోని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో బెల్ మోగించిన తొలి దక్షిణాది నటుడిగా రికార్డు సృష్టించారు. ఎన్ఎస్ఈ అధికారుల ఆహ్వానం మేరకు బాలకృష్ణ.. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి బృందంతో కలిసి స్టాక్ ఎక్స్ఛేంజ్‌ను సందర్శించారు . బాలకృష్ణకు ఈ అరుదైన గౌరవం దక్కడంపై ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేశారు .ఎన్ఎస్ఈలో ప్రత్యేక కార్యక్రమాలు, వేడుకల సందర్భంగా అతిథులు ఈ గంటను మోగించడం ఆనవాయితీగా వస్తోంది. ఎన్ఎస్ఈ సిల్వర్ జూబ్లీ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బెల్ మోగించారు. ఐపీఓ ద్వారా తొలిసారి స్టాక్ మార్కెట్‌లో కాలుపెట్టే కంపెనీలు కూడా బెల్ మోగించి నిధుల సమీకరణ ప్రారంభించడం సంప్రదాయంగా కొనసాగుతోంది. గతంలో నటుడు అజయ్ దేవ్‌గణ్ కూడా తన మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఎన్ఎస్ఈ గంట మోగించారు.

# నా కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడు : వైఎస్ షర్మిల



**కర్నూలు, సెప్టెంబర్ 8 :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇవాళ ఒక కొత్త విషయాన్ని బయటపెట్టారు. అవసరమైనప్పుడు తన కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడని తేల్చేశారు. కర్నూల్ ఉల్లి మార్కెట్ సందర్శించిన సందర్భంలో షర్మిల ఈ వ్యాఖ్యలు చేశారు. క్వింటా ఉల్లి రూ.600 ధర కూడా పలకడం లేదన్న షర్మిల.. గతం సంవత్సరం క్వింటా ఉల్లి రూ. 4500 ఉందని చెప్పారు. మార్క్ ఫెడ్ ద్వారా రూ. 1200 రూపాయలకు కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వం చెప్తోందని.. అయితే రైతులు ఆరు వందలకే ఎందుకు అమ్ముకుంటున్నారో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. క్వింటా ఉల్లి రూ. 1200 లకు ఏ ఒక్క రైతు నుంచి కొనుగోలు చేయడం లేదని షర్మిల అన్నారు. ప్రభుత్వం క్వింటా ఉల్లి 2400 రూపాయలకు కొనుగోలు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన ఇద్దరు ఉల్లి రైతులపై కేసులు పెట్టారని షర్మిల ఎద్దేవా చేశారు.ఇలా ఉండగా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ వస్తున్న షర్మిల, తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి సైతం రాజకీయ రంగంలోకి ప్రవేశించనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది. ముఖ్యంగా వైసీపీ పార్టీ మీద ఈ ప్రకటన ప్రభావం బాగానే చూపుతోంది. ఈ ఉదయం (2025 సెప్టెంబర్ 8)న కర్నూల్‌లోని ఉల్లి మార్కెట్‌ను షర్మిల తన కుమారుడు రాజారెడ్డితో కలిసి సందర్శించారు. పర్యటనకు ముందు రాజారెడ్డి తన అమ్మమ్మ వైఎస్ విజయమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. ఇది రాజకీయ ప్రవేశానికి సంకేతంగా కనిపిస్తోంది. షర్మిల తన ప్రకటనలో, 'అవసరమైనప్పుడు నా కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడు' అని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్య రాజారెడ్డి రాజకీయ ఆరంగ్రేటానికి సంబంధించి ఫుల్ క్లారిటీ ఇచ్చింది.వైఎస్ రాజారెడ్డి.. షర్మిల, ఆమె భర్త అనిల్ కుమార్ పెద్ద కుమారుడు. 1996లో పుట్టిన రాజారెడ్డి హైదరాబాద్‌లోని ఓక్‌రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో విద్యాభ్యాసం చేసి, యునైటెడ్ స్టేట్స్‌లో ఉన్నత విద్యను అభ్యసించారు. ప్రస్తుతం ఆయన అమెరికాలో ఒక ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. రాజారెడ్డి గతంలో తన తల్లి షర్మిల రాజకీయ ప్రచారాలలో పాల్గొన్నారు. ముఖ్యంగా తెలంగాణలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కార్యక్రమాలలో రాజారెడ్డి చురుగ్గా పాల్గొన్నారు. ఈ నేపథ్యం ఆయన రాజకీయ ఆసక్తిని కూడా సూచిస్తుంది. అంతేకాదు, షర్మిల ఆమె తనయుడ్ని రాజకీయంగా సిద్ధం చేస్తున్నారని కూడా తెలుస్తోంది. రాజారెడ్డి రాజకీయ ప్రవేశం వైఎస్ వారసత్వాన్ని మరో తరానికి విస్తరించేలా చేస్తోంది.

# రైతులకు ఇక నో టెన్షన్.



**అమరావతి:** రెండు తెలుగు రాష్ట్రాల రైతులను ఇప్పుడు ప్రధానంగా ఇబ్బంది పెడుతున్న సమస్య యూరియా. సకాలంలో వర్షాలు కురిసినప్పటికీ, అవసరమైన మేరకు యూరియా అందుబాటులో లేకపోవటంతో రైతన్నలకు కష్టాలు తప్పడం లేదు. డిమాండ్?కు అవసరమైన మొత్తంలో యూరియా అందుబాటులో ఉందని ప్రభుత్వాలు చెప్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం వాస్తవాలు వేరేగా ఉంటున్నాయి. యూరియా, ఎరువుల కోసం సొసైటీల వద్ద రైతులు పడిగాపులు కాయాల్సి వస్తోంది. కేంద్రాల వద్ద క్యూలైన్లు, రాత్రి వేళ జాగారాలు కూడా అక్కడక్కడా చోటుచేసుకుంటున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రైతులకు ప్రభుత్వం తీపికబురు వినిపించింది.లిరైతులకు అలర్ట్.. త్వరలోనే ఆ కార్డుల పంపిణీ.. మీరు కూడా ఉన్నారా?రాష్ట్రంలో యూరియా సరఫరా, తురకపాలెం మరణాలు, ఉల్లి కొనుగోళ్లు వంటి అంశాలపై సీఎం నారా చంద్రబాబు నాయుడు సోమవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూరియా అంశంపై ఆరా తీసిన చంద్రబాబు.. రైతులకు యూరియా సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నుల యూరియా ఉన్నట్లు ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. 23,592 మెట్రిక్ టన్నుల యూరియా మరో పది రోజుల్లోగా ఏపీకి రాబోతున్నట్లు తెలియజేశారు. ఈ నేపథ్యంలో యూరియా సమస్య లేకుండా చూడాలన్న సీఎం.. ఎవరైనా యూరియా బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎరువుల కేటాయింపుపై కేంద్రమంత్రి జేపీ నడ్డాతోనూ సీఎం చంద్రబాబు మాట్లాడారు. కాకినాడ రేవుకు వస్తున్న నౌకలో ఏడు రేక్‌ల యూరియాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించాల్సిందిగా జేపీ నడ్డాను చంద్రబాబు కోరారు. చంద్రబాబు ప్రతిపాదనకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రైతులకు యూరియా ఇబ్బందులు తప్పే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు వచ్చే రబీ సీజన్‌లోనూ రైతుకు యూరియా పంపిణీపై ఇప్పటి నుంచే అధికారులు ప్రణాళికలు రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు.అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎరువులపై రైతులకు భరోసా అందించాలని చంద్రబాబు సూచించారు. మరోవైపు కర్నూలు మార్కెట్‌లో ఉల్లి కొనుగోళ్లపై సమీక్షించిన చంద్రబాబు.. క్వింటా ఉల్లి ధర 1200 రూపాయలకు తగ్గకూడదని స్పష్టం చేశారు. అంతకంటే తగ్గితే ఆ మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందంటూ ఉల్లి రైతులకు ఊరట నిచ్చేలా నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు తురకపాలెం వరుస మరణాలపైనా చర్చించిన చంద్రబాబు.. ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఉండాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.

# సీఎం చంద్రబాబు లక్ష్యమదే




**అమరావతి:** ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్ 2025కు ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు అడిగిన కీలక ప్రశ్నలకు లోకేశ్ స్పష్టమైన సమాధానాలు ఇచ్చారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి టీడీపీ ఎల్లప్పుడూ సపోర్ట్ చేస్తుందని ఈ సందర్భంగా లోకేశ్ స్పష్టం చేశారు. రాబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లోనూ ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కి తమ మద్దతు ఉంటుందని తేల్చి చెప్పారు. కాగా, తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూర్ లో ఇండియా టుడే కాన్ క్లేవ్ జరిగింది.ఎన్డీఏలో టీడీపీ చేరిందని, ఈ మేరకు కూటమికి నిబద్ధతతో మద్దతు ఇస్తున్నట్లు మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై తమకు పూర్తి నమ్మకం ఉందని, ఎన్డీఏ అభ్యర్థిని తాము సపోర్ట్ చేస్తామని అన్నారు. సరైన సమయం, సరైన స్థలం, సరైన నాయకత్వం అన్నీ కలిస్తేనే గొప్ప మార్పు వస్తుందని మంత్రి ఉద్ఘాటించారు. అది ఉపరాష్ట్రపతి ఎన్నికైనా, ఇతర స్పష్టం చేశారు.ఎన్డీఏ మొదట తమ అభ్యర్థిని ప్రకటించిన తర్వాత, టీడీపీ ఎంపీలతో కలిసి ఢిల్లీలో సీపీ రాధాకృష్ణన్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు లోకేశ్ గుర్తు చేశారు. కానీ ఇండియా కూటమి తమ అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరుని ఆ తర్వాత ప్రకటించిందని చెప్పారు. అప్పటికే టీడీపీ మద్దతు సీపీ రాధాకృష్ణన్ కు ఇచ్చినట్లు చెప్పుకొచ్చారు. తాము సీపీఆర్‌కి సపోర్ట్ చేస్తున్నామనే విషయం వాళ్లకు తెలుసని.. అయినా కావాలనే పొలిటికల్ గేమ్ ఆడుతున్నారని మండిపడ్డారు లోకేశ్. అలాంటి రాజకీయాలకు తాము లొంగమని మరోసారి స్పష్టం చేశారు.ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలుగువారని.. తెలుగు వ్యక్తికి ప్రాధాన్యత ఇస్తారా? లేదా జాతీయ రాజకీయాలా? అని విలేకరులు ప్రశ్నించినప్పుడు.. టీడీపీ స్లోగన్.. భారత్ ఫస్ట్ అని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. తమ ఎజెండా భారత్ ఫస్ట్ అని.. ఈ విషయంలో చాలా క్లియర్ గా ఉన్నట్లు చెప్పారు. దేశాన్నిఇందులో ఎలాంటి ముందుండి నడిపించే నాయకత్వానికే సపోర్ట్ చేస్తామన్నారు. మోదీ నాయకత్వానికి వంద శాతం మద్దతు ఇస్తామని, ఉపరాష్ట్రపతి ఎన్నికల వల్ల తమ ఫోకస్ మారదని లోకేశ్ తేల్చి చెప్పారు.దేశ రాజకీయాల్లోకి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వస్తారా? అని ప్రశ్నించినప్పుడు.. టీడీపీ అధినేత లక్ష్యాన్ని పత్రికా ముఖంగా లోకేశ్ వివరించారు. సీఎం చంద్రబాబు రెండు కళ్లూ ఆంధ్రప్రదేశ్‌పైనే ఉన్నాయని, ఆయన లక్ష్యం ఒక్కటేనని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ని నంబర్ వన్ రాష్ట్రంగా మార్చడమే చంద్ర బాబు లక్ష్యమన్నారు. ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. ఏపీని అభివృద్ధి చేయడమే తమ గోల్ అని.. రూమర్స్‌కి ఫుల్‌స్టాప్ పెట్టారు మంత్రి లోకేశ్. 2029 ఎన్నికల వరకూ తాము ఎన్డీఏ ప్రభుత్వానికే మద్దతు ఇస్తామని మరోసారి స్పష్టం చేశారు.మరోవైపు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించగా..ఇందులో ఎలాంటి సందేహం సమర్థిస్తున్నట్లు మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. గతంలో తాను కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసినట్లు ఈ సందర్భంగా లోకేశ్ గుర్తు చేశారు. ఆ సమయంలో మాతృభాషపైనే దృష్టి పెట్టాలని కేంద్రమంత్రి స్పష్టం చేశారని చెప్పుకొచ్చారు. నూతన విద్యా విధానంలో మూడు భాషలు నేర్చుకోవాలని చెబుతున్నప్పటికీ.. హిందీని ఎక్కడా తప్పనిసరి చేయలేదని వెల్లడించారు. తానూ మూడు భాషలు నేర్చుకున్నానని, తన కుమారు దేవాన్ష్ కూడా నేర్చుకుంటున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఉత్తరాది వారూ సౌత్ భాషలు నేర్చుకోవాలా? అని విలేకరి ప్రశ్నించినప్పుడు.. ఎందుకు నేర్చుకో కూడదు. తప్పేం లేదని మంత్రి లోకేశ్ సమాధానమిచ్చారు.

# ఏపీలో యూరియా కొరత మంత్రి అచ్చెన్నాయుడు క్లారిటీ



**శ్రీకాకుళం, సెప్టెంబరు8 :** యూరియా కొరతపై అన్నదాతలు ఆందోళన చెందవద్దని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఎరువుల నిల్వలు పుష్కలంగా ఉన్నాయని ఉద్ఘాటించారు. సోమవారం శ్రీకాకుళం రూరల్ మండలం తండెంవలస గ్రామంలో ఎరువులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే, యూరియా పంపిణీ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు.రైతులు ఏడాది అంతటికి ఒకేసారి నిల్వ చేసుకోవాలనే ఆలోచనతోనే యూరియా సమస్య తలెత్తిందని చెప్పుకొచ్చారు. ఎకరాకు 25 కేజీల యూరియావాడాలని సూచించారు. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని 25 కేజీల చొప్పున మూడు విడుతలుగా రైతులకు అందిస్తామని స్పష్టం చేశారు. ఇది వ్యవసాయ శాస్త్రజ్ఞుల సూచనలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకున్నాయని తెలిపారు. దేశంలో దీనికి సంబంధించిన సర్వేలు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి ఆలోచనలు చేశాయని వివరించారు మంత్రి అచ్చెన్నాయుడు.ఈ సంవత్సరం 70శాతం మార్క్‌ఫెడ్‌కు, 30 శాతం ప్రైవేట్ షాపులకు కేటాయించారని గుర్తుచేశారు. యూరియా రాదేమోనని మూడు విడతల్లో వేయాల్సిన దానిని ఒకేసారి అన్నదాతలు తీసుకుని నిల్వ చేయడంతోనే యూరియా సమస్య వచ్చిందని తెలిపారు. మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. అవసరమైతే ఇంటింటికీ యూరియా ఇస్తామని వెల్లడించారు. రూ.300 కంటే ఎక్కువకు యూరియా అమ్మితే చట్టపరమైన చర్యలు ఉంటాయని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జమ్మూ కశ్మీర్ కుల్గాం జిల్లాలో ఎన్‌కౌంటర్
# ఓ ఉగ్రవాది మృతి, జవానుకు గాయాలు

**జమ్మూ కశ్మీర్:** జమ్మూ కశ్మీర్‌లో మళ్లీ ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. సోమవారం (సెప్టెంబర్ 8) కుల్గాం జిల్లాలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఉదయం నుంచి ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. ఈ ఘటనలో ఓ ఉగ్రవాది మరణించగా, మరో జవానుకు గాయాలయ్యాయి. కుల్గాం జిల్లాలోని గుడ్డర్ అడవి ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారని సమాచారంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టాయి. ఈ సెర్చ్ ఆపరేషన్ ఒక్కసారిగా ఎన్‌కౌంటర్‌గా మారిపోయింది. ఎందుకంటే, అక్కడ దాక్కున్న ఉగ్రవాదులు భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు. వెంటనే స్పందించిన మన జవాన్లు కూడా దీటుగా బదులిచ్చారు. కాశ్మీర్ జోన్ పోలీసులు ఈ విషయాన్ని పోస్ట్‌లో ధృవీకరించారు. కచ్చితమైన సమాచారం ఆధారంగా, కుల్గాంలోని గుడ్డర్ అడవిలో ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది. జమ్మూ కశ్మీర్ పోలీసులు, ఎస్ఓజీ, ఆర్మీ, సీఆర్‌పీఎఫ్ బృందాలు ఈ ఆపరేషన్‌లో



పాల్గొన్నాయి. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. పాకిస్తానీ చొరబాటుదారుడు అరెస్ట్ఇదే సమయంలో జమ్మూ ఆర్ఎస్ పురా సెక్టార్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వద్ద మరో ఘటన చోటు చేసుకుంది. ఆదివారం రాత్రి 9:20 గంటల సమయంలో బీఎస్ఎఫ్ జవాన్లు ఒక చొరబాటుదారుడిని గుర్తించారు. అతడు పాకిస్తాన్ పంజాబ్ ప్రావిన్స్‌లోని సర్గోధా నివాసి సిరాజ్ ఖాన్‌గా తేలింది. బీఎస్ఎఫ్ జవాన్లు అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించగా పారిపోయే ప్రయత్నం చేశాడు. వెంటనే కొన్ని రౌండ్లు కాల్పులు జరిపిన బీఎస్ఎఫ్, అతడిని సరిహద్దు కంచె వద్ద అదుపులోకి తీసుకుంది. మన భద్రతా బలగాల శక్తిఅతడి వద్ద నుంచి కొంత పాకిస్తాన్ కరెన్సీ స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఇప్పుడు అతడిని విచారిస్తున్నారు. అతడు భారత భూభాగంలోకి ఎందుకు చొరబడాలని ప్రయత్నించాడు అనే విషయం తేలాల్సి ఉంది. ఈ రెండు ఘటనలు మన భద్రతా బలగాల సమర్థతను, అప్రమత్తతను చాటి చెబుతున్నాయి. ఒక వైపు ఉగ్రవాదులతో పోరాడుతూ, మరోవైపు సరిహద్దులను కాపాడుతున్నారు మన జవాన్లు. కుల్గాం ఎన్‌కౌంటర్ గురించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రభుత్వ సమీక్షలకు సీఎం రేఖా గుప్తా భర్త
## ఢిల్లీ ప్రభుత్వంపై ఆప్ విమర్శలు

**ఢిల్లీ:** సీఎం రేఖా గుప్తాన సమీక్షా సమావేశానికి సీఎం భర్త మనీశ్ గుప్తా హాజరుకావడం ఢిల్లీ రాజకీయాల్లో కలకలం రేపింది. సమావేశానికి సంబంధించిన ఫొటోలు బయటకు రావడంతో బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్ష ఆప్ విరుచుకుపడింది. సీఎం భర్తకు ప్రభుత్వంలో ఎటువంటి హోదా లేకున్నా.. అధికారిక సమావేశాలకు ఎందుకు అనుమతించారంటూ ఆప్ సీనియర్ నేత, మాజీ మంత్రి సౌరభ్ భరద్వాజ్



ప్రశ్నించారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఈ మేరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు. కుటుంబ పాలనపై కాంగ్రెస్‌ను విమర్శించే బీజేపీ.. దీనికి ఏం సమాధానం చెప్తుందంటూ నిలదీశారు. ఇది కుటుంబ పాలన కాదా..? అంటూ ప్రశ్నించారు. భర్తకు ఎలాంటి అధికారాలు ఇవ్వాలని సీఎం రేఖా గుప్తా కోరుకుంటున్నారు..? అంటూ నిలదీశారు. ఈ మేరకు ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా వరుస ట్వీట్లు చేశారు. ప్రధాని మోదీ ఢిల్లీలో ఇద్దరు నియమించారంటూ ఆప్ నేత సంజయ్ సింగ్ విమర్శించారు. రేఖా గుప్తా ముఖ్యమంత్రి అయితే, ఆమె భర్త సూపర్ ముఖ్యమంత్రి అంటూ వ్యాఖ్యానించారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికలు ఆసక్తికరంగా మారిన ఎన్నికలు

**న్యూఢిల్లీ:** దేశ ఉపరాష్ట్రపతి ఎన్నికకు సర్వం సిద్ధం అయింది. సెప్టెంబర్ 9 వ తేదీ మంగళవారం ఓటింగ్ నిర్వహించనున్నారు. ఎన్నికలకు ముందునుంచే అధికార భారత కూటమి అభ్యర్థి సభ్యుల మద్దతు కూడగట్టడానికి తమ వంతు ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఆసక్తికరమైన ఎన్నికల్లో ప్రధాన, ప్రతిపక్ష నేతలు తమ విజయంపై నమ్మకంగా ఉన్నాయి. గత నెలలో జగదీప్ ధన్కర్ అనారోగ్యం కారణంగా ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. దీంతో ఇప్పుడు భారత ఉపరాష్ట్ర పదవికి ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. సీపీ రాధాకృష్ణన్ వర్సెస్ సుదర్శన్ రెడ్డి ఈసారి ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తమిళనాడుకు చెందిన సీనియర్ బిజెపి నాయకుడు సిపి రాధాకృష్ణన్, తెలంగాణకు చెందిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డి మధ్య పోటీ నెలకొంది. మహారాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్‌కు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. బిజెపికు నమ్మకమైన, విశ్వసనీయ వ్యక్తిగా పరిగణిస్తారు. అంతేకాదు దక్షిణ భారతదేశంలోబీజేపీ ఉనికిని బలోపేతం చేయడానికి పార్టీ వ్యూహంలో ఆయన ప్రధాన భాగం. మరోవైపు న్యాయవ్యవస్థలో సుదర్శన్ రెడ్డి నీతి, నిజాయితీ కలిగిన న్యాయమూర్తిగా ప్రసిద్ధి చెందారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలను రక్షించడానికి ఆయన పనిచేస్తారని ప్రతిపక్షం నమ్ముతుంది. రాజకీయాలు, న్యాయవ్యవస్థ మధ్య ఈ ఉపరాష్ట్ర పతి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలు మరింత చారిత్రాత్మకంగా మారనున్నాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటర్లు



ఎవరు? పార్లమెంటు ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ద్వారా ఉపరాష్ట్రపతి ఎన్నికవుతారు. ఇది మాత్రమే కాదు నామినేటెడ్ సభ్యులు కూడా ఇందులో పాల్గొంటారు. ఈ ఎన్నికల్లో రాష్ట్ర అసెంబ్లీలకు ఎటువంటి పాత్ర లేదు. 2025 లో ఖాళీగా ఉన్న పదవులను మినహాయించి ఉభయ సభలకు 782 మంది ఎంపీలు ఉంటారు. వీరిలో 543 మంది లోక్‌సభ, 233 మంది రాజ్యసభ, 12 మంది నామినేటెడ్ సభ్యులు. ప్రతి ఎంపీ ఓటు విలువ ఒకేలా ఉంటుంది. ఓటింగ్ ప్రక్రియ ఏమిటిగివాటిని ఎలా లెక్కిస్తారంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 66 ప్రకారం ఉపరాష్ట్రపతి ఎన్నిక అనుపాత ప్రాతినిధ్య వ్యవస్థకు అనుగుణంగా నిర్వహించబడుతుంది . ఒకే బదిలీ చేయగల ఓటు ఉపయోగించి పార్లమెంటు ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో రహస్య బ్యాలెట్ ద్వారా ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు. అభ్యర్థులను ప్రాధాన్యత క్రమంలో (1, 2, 3, మొదలైనవి) ర్యాంక్ చేస్తారు. ఎన్నికల్లో గెలవాలంటే ఒక అభ్యర్థి మొత్తం చెల్లుబాటు అయ్యే ఓట్లలో సగానికి పైగా కలిగి ఉండాలి. ఏ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓట్లలో మెజారిటీ లభించకపోతే.. అత్యల్ప సంఖ్యలో ఓట్లు ఉన్న అభ్యర్థిని తొలగించి, అతని బ్యాలెట్ పత్రాలను తదుపరి అందుబాటులో ఉన్న ప్రాధాన్యతలకు బదిలీ చేస్తారు. అభ్యర్థి మెజారిటీ సాధించే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఎవరు ఎవరికి మద్దతు ఇస్తున్నారు? లోక్‌సభలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏకు బలమైన మెజారిటీ ఉందని, అనేక ప్రాంతీయ పార్టీలు కూడా %చీణూ% అభ్యర్థికి మద్దతు ఇస్తున్నాయని సమాచారం. దీని కారణంగా సీపీ రాధాకృష్ణన్ విజయం దాదాపు ఖాయమని భావిస్తున్నారు. అయితే ప్రతిపక్ష పార్టీ భారతదేశం గతంలో కంటే మరింత ఐక్యంగా, బలంగా కనిపిస్తోంది. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ, ఆర్జేడీ, వామపక్ష పార్టీలతో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు సుదర్శన్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశాయి. అదే సమయంలో శివసేన (యుబిటి) రెడ్డికి మద్దతు ఇస్తోంది. దీనితో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభ్యర్థన మేరకు ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (%ూ×వీ×వీ%) జాతీయ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించారు.

# ఆధార్‌ను గుర్తింపు కార్డుగా అంగీకరించండి
## ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశం

**బిహార్ :** ఓటర్ల జాబితా ఇంటెన్సివ్ రివిజన్ కేసులో సుప్రీంకోర్టు ఆధార్ చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డు అని స్పష్టం చేసింది. అయితే, అది పౌరసత్వానికి రుజువుగా పరిగణించలేమని తేల్చి చెప్పింది. బీహార్ ఓటర్ల జాబితా ఇంటెన్సివ్ రివిజన్ కేసుపై విచారణ సందర్భంగా సోమవారం.. ఓటర్లు తమ పేరును ఓటరు జాబితాలో చేర్చేందుకు ఆధార్ కార్డును 12వ పత్రంగా పరిగణించాలని సుప్రీంకోర్టు ఎన్నికల



సంఘాన్ని ఆదేశించింది. కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే 11 పత్రాల జాబితాను విడుదల చేసింది. గతంలో జారీ చేసిన పత్రాల జాబితాలో ఆధార్ కార్డును మాత్రం చేర్చలేదుతాజాగా సుప్రీంకోర్టు ఆధార్ కార్డును 12వ పత్రంగా అంగీకరించాలని ఆదేశించింది. ఆధార్ కార్డును ఆమోదించేందుకు వీలుగా అధికారులకు సూచనలు జారీ చేయాలని సుప్రీంకోర్టు ఎన్నికల సంఘానికి సూచించింది. అయితే, ఆధార్ కార్డును పౌరసత్వ రుజువుగా పరిగణించలేమని సుప్రీంకోర్టు క్లారిటీ ఇచ్చింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘానికి సుప్రీం భారీ ఉపశమనం ఇచ్చింది. ఆధార్ కార్డు చెల్లుబాటును తనిఖీ చేసేందుకు ఎన్నికల సంఘానికి పూర్తి అధికారం ఉంటుందని తెలిపింది. ఆధార్ కార్డు చూపించి ఓటర్ల జాబితాలో చేర్చాలని ఆర్జేడీ పార్టీతో పాటు పలువురు డిమాండ్ చేశారు. ఆయా పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది.

# నేపాల్‌లో తీవ్ర ఉద్రిక్తత. పార్లమెంట్‌పైకి దూసుకెళ్లిన యువత

**నేపాల్:** నేపాల్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. యువత ప్రభుత్వంపైకి తిరుగుబాటు చేసింది. సోమవారం ఉదయం కొన్ని వందల మంది యువతీ, యువకులు ఖాట్మాండు వీధుల్లోకి వచ్చి నిరసనలు మొదలుపెట్టారు. అనంతరం పార్లమెంట్ భవనాన్ని చుట్టుముట్టారు. పార్లమెంట్ మెయిన్ గేట్ బద్దలు కొట్టి లోపలికి ప్రవేశించారు. ప్రవేశ ద్వారానికి నిప్పుపెట్టారు. దీంతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. అయినా యువత వెనక్కి తగ్గలేదు. ఈ నేపథ్యంలోనే పోలీసులు రబ్బరు బుల్లెట్లతో వారిపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒకరు చనిపోగా.. దాదాపు 100 మంది వరకూ గాయపడినట్లు తెలుస్తోంది. గాయపడ్డవారిలో ముగ్గురు జర్నలిస్టులు కూడా ఉన్నట్లు సమాచారం. యువత నిరసనల నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పరిస్థితులు మరింత దిగజారకుండా ఉండేలా పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించింది. బనేశ్వర్, లాయిన్ చౌర్‌లతోపాటు పలు సున్నిత ప్రదేశాల్లో కర్ఫ్యూ



విధించింది. కాగా, యువత నిరసనలు మొదట శాంతియుతంగానే మొదలయ్యాయి. కొన్ని గంటల తర్వాత హింసాత్మకంగా మారాయి. అసలేం జరిగిందంటే..నేపాల్ ప్రభుత్వం కొత్త సోషల్ మీడియా నిబంధనలను అమల్లోకి తెచ్చింది. ఆ కొత్త నిబంధనల్ని అన్ని సోషల్ మీడియా యాప్స్ ఫాలో కావాలని స్పష్టం చేసింది. ఫాలో కావటంతోపాటు అధికారికంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపింది. ఇందుకోసం కొంత సమయం ఇచ్చింది. అయితే, 26 ప్రముఖ సోషల్ మీడియా యాప్స్ నేపాల్ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనల్ని ఫాలో అవ్వలేదు. రిజిస్ట్రేషన్ చేసుకోలేదు. దీంతో యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, ఎక్స్, లింక్డ్ఇన్, ఫేస్‌బుక్, సిగ్నల్‌తోపాటు మరికొన్నిటిని నేపాల్ ప్రభుత్వం బ్యాన్ చేసింది. ఇది అక్కడి జెనరేషన్ జెడ్‌కు నచ్చలేదు. యాప్స్‌ను బ్యాన్ చేయటంతోపాటు దేశంలో అవినీతి పెరిగిపోయిందంటూ వందల మంది యువతీ, యువకులు నిరసనలకు దిగారు.

# ట్రంప్ తీరుతో కలిగిన బాధను, అవమానాన్ని మర్చిపోలేం : శశిథరూర్

**న్యూఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ తో సంబంధాలపై సానుకూలంగా మాట్లాడటం, ప్రధాని నరేంద్రమోదీవెంటనే స్పందించడంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కామెంట్స్ చేశారు. ప్రధాని మోదీ త్వరగానే స్పందించినప్పటికీ రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు చేయాల్సిన తీవ్రమైన మరమ్మతులు మిగిలే ఉన్నాయని అన్నారు. భారత్ విషయంలో ట్రంప్ తన స్వరాన్ని తగ్గించడాన్ని



జాగ్రత్తగా స్వాగతిస్తున్నామని థరూర్ చెప్పారు. భారతీయులు ఎదుర్కొన్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుంటే ట్రంప్ వల్ల కలిగిన బాధను, అవమానాన్ని త్వరగా మర్చిపోలేమని అన్నారు. అధ్యక్షుడు, ఆయన సిబ్బంది చేసిన అవమానాలు చాలా ఉన్నాయని తెలిపారు. ట్రంప్ పాదరస స్వభావం కలిగిన వ్యక్తని థరూర్ అభివర్ణించారు.'ప్రధాని నరేంద్రమోదీ చాలా త్వరగా స్పందించారు. సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం అనే ప్రాథమిక సంబంధం గురించి విదేశాంగ మంత్రి కూడా నొక్కి చెప్పారు. అది ఇప్పటికీ అలాగే ఉంది. అదే మనం ఇవ్వాల్సిన ముఖ్యమైన సందేశం. రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు కలిసి పరిష్కరించుకోవాల్సిన తీవ్రమైన అంశాలు కొన్ని ఉన్నాయని నేను భావిస్తున్నాను. ట్రంప్ కొత్త స్వరాన్ని జాగ్రత్తగా స్వాగతిస్తున్నా. భారతీయులు ఎదుర్కొన్న వాస్తవ పరిణామాలు చాలా ఉన్నాయి. కాబట్టి త్వరగా క్షమించలేరు. ఆ పరిణామాలను అధిగమించాల్సి ఉంది' అని థరూర్ మాట్లాడారు.

# లాలూను కలిసిన ప్రతిపక్ష ఉపరాష్ట్రపతి అభ్యర్థి.. బీజేపీ విమర్శ

**న్యూఢిల్లీ:** బీహార్ మాజీ సీఎం, ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్‌నుప్రతిపక్ష ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి, సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి కలిశారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఆయన పార్టీ ఎంపీల మద్దతు కోరారు. లాలూ ప్రసాద్ యాదవ్ ఈ ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డిపై బీజేపీ మండిపడింది. ఆయన కపటత్వానికి నిదర్శనమని బీజేపీ సీనియర్ నేత, మాజీ న్యాయ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. 'సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి (జస్టిస్) సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి పదవికి పోటీపడుతున్న ప్రతిపక్ష అభ్యర్థి. 'దేశం ఆత్మను కాపాడటానికి నాకు ఓటు వేయండి' అని ఆయన ప్రకటించారు. ఆ తర్వాత దాణా కుంభకోణంలో దోషిగా తేలిన ఆర్జేడీ అధినేత లాలూ



ప్రసాద్ యాదవ్‌ను కలిశారు. 'మీరు ఎలాంటి సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి. ఒక స్కామ్‌లో దోషిగా తేలిన వ్యక్తిని మీరు కలుస్తున్నారా? ఇది కపటత్వం. దయచేసి 'దేశం ఆత్మ' గురించి మాట్లాడకండి' అని అన్నారు. కాగా, ప్రతిపక్ష ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి కలిసిన లాలు ప్రసాద్ యాదవ్ పార్లమెంటు సభ్యుడు కాదని, ఉప రాష్ట్రపతి ఎలక్టోరల్ కాలేజీలో ఆయనకు ఓటు కూడా లేదని మరో బీజేపీ నేత అమిత్ మాలవీయ తెలిపారు. 'ఇది కేవలం భయంకరమైన దృశ్యం కాదు. ఉన్నత రాజ్యాంగ పదవిని ఆశించే వ్యక్తి ప్రజా జీవితంలో నిజాయితీపై చేసిన దిగ్భ్రాంతికరమైన ప్రకటన. వారి కపటత్వం బయటపడింది' అని ఎక్స్‌లో విమర్శించారు.

# వరద ప్రాంతాల్లో పర్యటించిన ఎంపీ



**బీహార్ :** గ్రామస్తులు మోయడంతో వివాదం కుండపోత వర్షాల తో బీహార్ రాష్ట్రం లోని కతిహార్ జిల్లా అతలాకుతలమైంది. ఎడతెగని వర్షాలవల్ల అక్కడి లోతట్టు ప్రాంతాలన్నీ నీట మునిగాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ఎంపీతారీఖ్ అన్వర్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించడం వివాదాస్పదమైంది. ఎంపీ వరద నీటిలో దిగకపోవడంతో గ్రామస్థులు వీపులపై మోసుకెళ్లారని రాజకీయ ప్రత్యర్థులు విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే ఆ విమర్శలను కాంగ్రెస్ పార్టీ తోసిపుచ్చింది. ఎంపీకి అస్వస్థతగా ఉండటంతో గ్రామస్థులు మోసుకెళ్లారని వ్యాఖ్యానించింది. కాగా తారీఖ్ అన్వర్ కతిహార్ ఎంపీగా వ్యవహరిస్తున్నారు. వరదలు రావడంతో పరిస్థితిని పరిశీలించేందుకు రెండ్రోజులపాటు ఆయన తన నియోజకవర్గంలో పర్యటించారు. అందుకోసం పలు రకాల రవాణా సౌకర్యాలను వినియోగించారు. ట్రాక్టర్, పడవలో వెళ్లి వరద బాధితులను కలిశారు. ఈ సందర్భంగా ఓ చోట బురదగా ఉండటంతో గ్రామస్థులు ఆయనను వీపులపై మోసుకెళ్లారు. దీనిపై రాజకీయ విమర్శలు వచ్చాయి. ఈ వీడియోపై కతిహార్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సునీల్ యాదవ్ స్పందించారు. ఎంపీ అన్వర్‌కు ఆరోగ్యం బాగా లేదు కాబట్టే గ్రామస్థులు మోసుకెళ్లారని చెప్పారు. తాము ట్రాక్టర్, బోటు, బైకులపై గ్రామాల్లో పర్యటించామని తెలిపారు. ఒకచోట బురద కారణంగా తాము ప్రయాణిస్తున్న ట్రక్ నిలిచిపోయిందని, అక్కడి నుంచి ఇంకా 2 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉందని, ఆ సమయంలో ఎండ బాగా ఉండటంతో అన్వర్ అస్వస్థతకు గురయ్యారని సునీల్ యాదవ్ చెప్పారు. ఎంపీ తల తిరుగుతోందని చెప్పడంతో గ్రామస్థులు స్వచ్ఛందంగా, ప్రేమతో ఆయనను ఎత్తుకుని తీసుకెళ్లారని తెలిపారు.

# బీజేపీ ఎంపీ సోదరికి అత్తింట్లో వేధింపులు

**లక్నో:** ప్రజా ప్రతినిధుల కుటుంబ సభ్యులకు గృహహింస సతప్పడం లేదు. అత్తింటి వారి అకృత్యాలను నిలదీసినందుకు చిత్రహింసలకు గురిచేస్తున్నారు. ఎలాగైనా వదిలించుకోవాలని.. ఆమెను బజార్లోకి గుంచి అందరూ చూస్తుండగా కర్రలు, లాఠీలతో కొడుతున్నారు. గత కొన్ని నెలలు ఇది జరుగుతున్నా చుట్టుపక్కల వారు చోద్యం చూస్తున్నారే తప్ప అడ్డుకోలేకోకపోవడం గమనార్హం. వేధింపులు ఆగకపోవడంతో బాధితురాలు కేసు పెట్టడంతో ఇది వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లోని ఫరూఖాబాద్ బీజేపీ ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్ సోదరి.. రీనా రాజ్‌పుత్‌కు 17 ఏండ్ల క్రితం ఇటా జిల్లా రాణి అవంతిబాయి నగర్‌కు చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. వారికి ఓ కూతురు ఉన్నది. అయితే గత కొంతకాలంగా రీనా రాజ్‌పుత్‌పై అత్తింటివారు వేధింపులకు పాల్పడుతున్నారు. ఆమెను ఇంట్లో నుంచి బయటకు వెళ్లగొట్టాలనుకున్నారు. ఇందులో భాగంగా ఆమె స్నానం చేస్తుండగా మామ, బావ కలిసి రహస్యంగా



వీడియో తీశారు. గుర్తించిన ఆమె వారిని ప్రశ్నించడంతో.. మామ ఆమెను తుపాకీతో కొట్టాడు. అతనినుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించగా, తన బావమరిది వీధిలో ఇనుప రాడ్‌తో విచక్షణా రహితంగా కొట్టాడు. ఒపిక నశించిన ఆమె వారి అకృత్యాలను నిలదీయడంతో ఆగ్రహించిన మామ.. ఇంట్లో నుంచి బయటకు గుంజుకొచ్చి కర్రతో తీవ్రంగా కొట్టారు. దీంతో ఆమె స్థానిక పోలీసులను ఆశ్రయించారు. లాఠీలు, కర్రలతో తరచూ కొడుతున్నారని, తన కూతురిని కూడా హింసించారని తన ఫిర్యాదులు పేర్కొన్నారు. తనకు న్యాయం చేయాలని, భవిష్యత్‌లో ఎలాంటి హానీ జరగకుండా చూడాలని అధికారులను కోరారు. కాగా, బాధితురాలు అధికార పార్టీకి చెందిన ఎంపీ కావడంతో తీవ్ర చర్చనీయాంశమైంది.

# లక్ష్యం చేరని సంపూర్ణ అక్షరాస్యత

ఏ దేశమైనా అక్షరాస్యతను కలిగివుంటేనే అభివృద్ధి చెందుతుంది. దేశంలో నిరక్ష్యరాస్యతను తొలగించిన నాడే పురోగమిస్తుంది. ప్రతి ఏటా సెప్టెంబర్ 8వ తేదీని 'అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం'గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే సంపూర్ణ అక్షరాస్యత విషయంలో కేంద్ర,రాష్ట్రాలు ఇంకా పూర్తిస్థాయిలో కృషి చేయడం లేదు. గ్రామాల వారీగా అక్షరాస్యతకు కృషి చేయడం లేదు. నవంబర్ 17, 1965 సంవత్సరంలో యునెస్కో సభ్యదేశాల విద్యాశాఖ మంత్రుల మహాసభ అనంతరం అక్షరాస్యత దినోత్సవాన్ని ప్రకటించగా 1966 నుండి జరుపుకుంటున్నాం. అక్షరాస్యత అంటే సాంప్రదాయకంగా భాషను ఉపయోగించేందుకు అవసరమైన చదవటం, రాయటం, వినటం, మాట్లాడటం అనే నాలుగు ప్రాథమికాంశాలు తెలుసుకోవటాన్నే అక్షరాస్యత అనవచ్చు. అయితే మనిషి దైనందిన జీవితంలో ఈ రాయడం, చదవటం మాత్రమే అక్షరాస్యత అనేది కాదనీ, అక్షరాస్యత అంటే మనిషి గౌరవం, అవకాశాలు, అభివృద్ధి గురించి చెప్పడమే నిజమైన అక్షరాస్యత అని కొంతమంది పెద్దలు చెబుతుంటారు. ఉన్నతమైన జీవనానికి ప్రపంచం అన్నిరంగాల్లో ముందుకు సాగేందుకు విద్య, విజ్ఞానం ఎంతో అవసరం. అయితే ప్రపంచంలో కొన్ని దేశాలు వెనుకబడి ఉండడానికి నిరక్షరాస్యత ముఖ్యకారణం. అలా వెనకబడిన దేశాలను ముందుకు తీసుకురావడానికే అక్షరాస్యతను శాతాన్ని పెంచాలి. ఇది పిల్లల్లోనే కాకుండా వయోజన విద్య మీద కూడా కేంద్రీకరించబడింది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు. ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుం డటం తప్ప మరోటి కాదు. అనేక రాష్ట్రాలు సగటు అక్షరాస్యతా శాతానికి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మొత్తం మీద ప్రపంచ నిరక్షరాస్యుల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. గతంలో వయోజన విద్యకు ప్రాధాన్య ఇచ్చేవారు. ఈ మధ్య అది కనిపించడం లేదు. ప్రతి ఒక్కరిని అక్షరాస్యులను చేయాలన్న సంకల్పం యేరకు గ్రామస్థాయిలో సర్వేచేసి పిల్లలను బలవంతంగా స్కూళ్లకు చేర్చారు. అలాగే పనిప్రదేశాల్లో బాలకార్మికులను లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ఏకోపాధ్యాయ పాఠశాలలన పెంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా, కేవలం అక్షరజ్ఞానం కలిగించేలా చూడాలి. ఏటా ఉత్సవాలు జరపడంతో పాటు చేస్తున్న కృషికి అనుగుణంగా అక్షరాస్యత పెరిగిందా లేదా అన్నది బేరీజు వేసుకోవాలి.స్థిరమైన ఆర్థికాభి వృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధిం చాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన 79ఏళ్లు గడుస్తున్నా సంపూర్ణ అక్షరాస్యతను సాధించలేదు. అందరూ చదివినప్పుడే గ్రామాభివృద్ధి జరుగుతుంది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు.ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుండటం తప్ప మరోటి కాదు. ప్రపంచ నిరక్షరాస్యు ల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధించాల్సిన అవసరం ఉంది. ప్రధానగా విద్యారంగం పట్ల కేంద్ర, రాష్ట్రాలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ కేటాయింపును తగ్గించే స్తున్నాయి. జనాభాకు అనుగుణంగా విద్యారంగ అభివృద్ధి



జరగడం లేదు. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా..మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా ఈ రంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తు తున్నా పట్టించుకోవడం లేదు.కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక పట్టాలకెక్కడం లేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. ప్రభుత్వ రంగంలో ప్రాథమిక విద్యకు బలమైన పునాదులు పడాలి. అలాగేకార్పోరేట్ దోపిడీని అరికటటాలి. అప్పుడే విద్యారంగం విస్తృతం కాగలదు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యావిధానంలో చదవాలన్న ఆకాంక్ష అమలు కావడం లేదు. విద్యాభివృద్ధిలో కులరహిత హాస్టళ్లు ఉండకూడదు. కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. అయితే ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉండగానే గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల సమగ్ర విద్యాపథకం అటకెక్కిందనే భావించాలి. సమగ్రమైన విద్యతో పాటు, విద్యార్థి అన్ని రంగాల్లో రాటుదేలేలా విద్యా సంస్కరణలు రావాలి. ప్రతి ఒక్కరూ చదవడం,రాయడం లక్ష్యంగా ముందుకు సాగాలి. కనీసం పేపర్ చదవగలిగేలా చేయాలి. ఇంటర్‌నెట్ విస్తృతి పెరిగినా ప్రభుత్వ ప్రోత్సాహం దక్కడం లేదు. అయితే గతంతో పోలిస్తే విద్యారంగం లో అనేక విప్లవాత్మక మార్పులు కనిపిస్తున్నాయి. గురుకులాల ఏర్పాటు వల్ల సామాన్యులకు నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులోకి వచ్చింది. దానిని కాదనలేం. అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. గురుకుల విద్యాలయాలు పెరిగాయి. ఒక్కొక్క విద్యార్థిపై ఏటా ఒక లక్ష రూపాయలు వెచ్చిస్తున్నారు. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు లభిస్తున్నాయి. చదువుకుంటే నిరుద్యోగిగా మిగిలిపోతున్న ప్రస్తుత తరుణంలో ఉపాధికి తగ్గ చదువు దక్కేలా చేయాలి.చిత్తశుద్ధి ఉంటే తప్ప విద్యారంగాన్ని మార్చలేం. అందరికీ విద్య అన్నది ప్రాథమిక హక్కుగా ఉన్నా, ఆచరణలో సాధ్యం కావడంలేదు. దీనిని ఆచరణలోకి తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకుంటే తప్ప సంపూర్ణ అక్షరాస్యత సాధ్యం కాదు.

---

# వాహన కొనుగోలు దారులకు దసరా బొనాంజా



## జిఎస్టీ తగ్గించడంతో ఆగిపోయిన క్రయవిక్రయాలు

## దసరా నాటికి కొత్త వాహనాల కోసం ఎదురు చూపు

**ముంబై,ఆగస్ట్8:** అధిక ధరలతో ఆందోళన చెందుతున్న సామాన్యులకు కేంద్రం సవరించిన జీఎస్టీ భారం ఊరట కలిగిస్తుంది. కొత్తగా జీఎస్టీ మూడు స్లాబులుగా విభజించారు. పాత విధానంలో ఉన్న 12శాతం, 28శాతం స్లాబులను పూర్తిగా తీసివేస్తూ.. 5శాతం, 18శాతంతో పాటు విలాసవంతమైన వాటిపై 10శాతం జీఎస్టీని చేర్చుతూ కొత్త సంస్కరణలకు కేంద్రం తీసుకువచ్చింది. దీంతో వాహనరంగంలో మార్పులు కానరానున్నాయి. ప్రధానంగా అనేక రకాల వాహనాల ధరలు భారీగా తగ్గనున్నట్లు ఆటో మోబైల్ రంగ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. నిత్యావసర వస్తులపై పన్నుల భారాన్ని భారీగా తగ్గించింది. ప్రధానంగా హెయిర్ ఆయిల్ షాంపులు, నెయ్యి, చీజ్, నామ్కిన్లు, వంట పాత్రలు, తదితర వాటిపై ఉన్న 12శాతం, 18శాతం జీఎస్టీని తగ్గించి 5శాతం జీఎస్టీ స్లాబులో చేర్చారు. అలాగే ఆరోగ్య జీవిత బీమాలపై గతంలో 18శాతం ఉన్న జీఎస్టీని పూర్తిగా తొలిగించి జీరో జీఎస్టీగా మార్చటం కూడా ప్రజలకు ఊరట కలిగించేవే. అలాగే ఆరోగ్యానికి సంబంధించిన దయాగ్నస్టిక్ కిట్లు-, గ్లూకోమీటర్లు కళ్లద్దాలు కూడా జీరో జీఎస్టీ పరిధిలోకి రావటం మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరటగా చెబుతున్నారు. అలాగే విద్యకు సంబంధించిన మ్యాప్‌లు, పుస్తకాలు, క్రేయాన్‌లు, ఎరేజర్‌లు తదితర విద్య, విద్యార్థులకు సంబంధించిన వాటిపై గతంలో ఉన్న 5శాతం 12 శాతం జీఎస్టీని పూర్తిగా తొలగించి, జీరో జీఎస్టీ పరిధిలోకి తీసుకుని రావటం పేద విద్యార్థులకు ఊరట కలిగించే అంశం. ఇక వీటితోపాటు- అనేక ఎలక్ట్రిక్రల్ ఉత్పత్తులతో పాటు- ఇతర నిత్యావసర వస్తువులపై జారీగా జీఎస్టీ తగ్గింపులు చేస్తుండటంతో 22వ తేదీ కోసం కొనుగోళుదారులు ఎదురు చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్త జీఎస్టీ టారిఫ్‌లను ప్రకటించటంతో వాహనరంగ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ నెల 22వ తేదీ నుంచి అనేక వస్తువులు, వాహనాలపై జీఎస్టీ భారం భారీగా తగ్గుతుండటంతో ప్రజలు ఎంతమేరకు తగ్గుతాయో అని ఎదురు చూస్తున్నారు. కొనుగోళ్లను మరో రెండు వారాలు వాయిదా వేసుకుంటున్నారు. రానున్నది దసరా సీజన్ కావడంతో వాహనాలు కొనుగోలు చేయడం ఆనవాయితీ. అయితే దసరాకు కొనే వాళ్లంతా కొత్త బుకింగ్‌లు వాయిదా వేసుకున్నారు. 22 తరవాతనే వారు ప్లాన్ చేసుకుంటున్నారు. సెకండ్ హ్యాండ్ వాహనాల కొనుగోలుపై కూడా ప్రభావం కనపడనుంది. వీటితోపాటు- వ్యవసాయరంగానికి సంబంధించిన ట్రాక్టర్లు, పురుగు మందులు, నీటిపారుదల శాఖకు సంబంధించిన మోటార్లు, విద్యకు సంబంధించిన పుస్తకాలు, ఇతర వాటిపై కూడా జీఎస్టీ తగ్గింపు ప్రభావం ఉండనుంది. ఈ క్రమంలో 22వ తేదీ వరకు కొనుగోళు నెమ్మదించే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. దీంతో ప్రస్తుత కొనుగోళ్లు తగ్గి మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. దసరాకు పది రోజుల ముందు సెప్టెంబరు 22వ తేదీ నుంచే తగ్గించిన కొత్త జీఎస్టీ అమల్లోకి వస్తుందని కేంద్రం ప్రకటించింది. ప్రధానంగా జీఎస్టీల తగ్గింపు ప్రభావం వాహన మార్కెట్‌పై తీవ్రంగా కనిపించనుంది. సెప్టెంబరు 3న కొత్త జీఎస్టీ శ్లాబులను ప్రకటించటంతో వాహనాలు కొనుగోలు చేయాలనుకునేవారు ఆలోచనలో పడ్డారు. కొత్త జీఎస్టీలో 28శాతం నుంచి 18శాతానికి వాహనాలపై జీఎస్టీని తగ్గించారు. 10శాతం జీఎస్టీ తగ్గుతుండటంతో వాహనాలు కొనుగోలు చేసేవారు మరో రెండువారాలు నిరీక్షించేందుకు సిద్ధమయ్యారు. మధ్యతరగతి ప్రజలు అధికంగా వినియోగించే 350 సీసీలోపు బైకులపై జీఎస్టీని ప్రభుత్వం 28శాతం నుంచి 18శాతానికి తగ్గించింది. పదిశాతం జీఎస్టీ తగ్గుదలతో భారీగా ధరల్లో మార్పు కనిపిస్తుంది. అలాగే 100 సీసీ, అపై సామర్థం ఉన్న బైకుల ధర రూ.1 లక్షకు పైగా ఉన్నాయి. ఇక ఇటీ-వల ఎక్కువ క్రేజీ ఉన్న ఎలక్ట్రిక్రల్ బైక్‌ల ధర రూ.30 వేల నుంచి రూ.లక్షకుపైగా ఉన్నాయి. వీటిపై కూడా 10శాతం జీఎస్టీ తగ్గుదల ఉంది. ఈ లెక్కన ద్విచక్రవాహనాలపై కనిష్టంగా రూ. 6 వేల నుంచి గరిష్టంగా సుమారు రూ.12.50 కోట్ల వరకు ధరలు తగ్గనున్నాయి. దీంతో ప్రతీనెల బైకులపై గరిష్టంగా సుమారు రూ 12.50కోట్ల వరకు వినియోగదారులకు పన్ను తగ్గింపుతో లబ్దిచేకూరే అవకాశం ఉంది. అలాగే డీజిల్, పెట్రోల్, ఎలక్ట్రిక్రల్ కార్లపై కూడా జీఎస్టీ ప్రభావం తీవ్రంగానే ఉంది. కార్లపై కూడా 28శాతం జీఎస్టీని 18శాతానికి తగ్గించారు. 10శాతం జీఎస్టీ తగ్గుదలతో కార్లపై కనిష్ఠంగా రూ.90వేల నుంచి రూ.1.50లక్షల వరకు ధరలు తగ్గనున్నాయి. ఈ లెక్కన కార్లపై నెలకు రూ. 6 కోట్లు- నుంచి రూ.15కోట్ల వరకు జీఎస్టీ తగ్గింపుతో కొనుగోలుదారులకు లబ్ధిచేకూరే అవకాశం ఉందని అంచనా. మొత్తంగా జీఎస్టీ తగ్గింపుతో ప్రతిఏటా బైకులు, కార్ల కొనుగోళ్లపై సుమారుగా రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల వరకు వినియోగదారులపై జీఎస్టీ భారం తగ్గనుంది. కేంద్రం ప్రకటనతో ప్రస్తుతం షోరూముల్లో బుకింగ్‌లు భారీగా తగ్గిపోయాయని నిర్వాహకులు పేర్కొంటున్నారు. వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వారు మరో రెండు వారాలు ఆగితే తగ్గింపు ధర లభిస్తుందనే ఆశతో ఉన్నారు. అయితే వాహనాలు కొనుగోలుదారులను ఆకర్షించేందుకు షోరూమ్ నిర్వాహకులు కొత్త ఆఫర్లను ప్రకటిస్తున్నారు. ముందుస్తుగా బుకింగ్ చేసుకుని 22వ తేదీ తర్వాతే డెలివరీ చేసుకోవచ్చునని ప్రకటిస్తున్నారు.కొన్ని కంపెనీలు 22వ తేదీ నాటికి వర్తించే జీఎస్టీనే తీసుకుంటామని హామీ ఇస్తున్నారు.మరోవైపు సెకండ్ హ్యాండ్ వాహనాలపై కూడా జీఎస్టీ తగ్గింపు తీవ్ర ప్రభావం చూపనుంది. ట్రాక్టర్లతో వ్యవసాయ సంబంధిత యంత్రాలపై భారీగా తగ్గింపులు రానున్నాయి. దీంతో పాటు- పురుగుల మందులపై కూడా జీఎస్టీని 5శాతానికి కుదించారు.

---

# క్రీడలను విస్మరించిన కార్పోరేట్ స్కూళ్లు



## ఇరుకు గదుల్లో బోధనతో మానసిక ఒత్తిడి

**హైదరాబాద్,సెప్టెంబర్8:** పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. క్రీడలకు అవకాశం లేకుండా చదువులు కొనసాగుతున్నాయి. పైరవీలుచేసి అనుమతులు తెచ్చుకుంటున్న కార్పోరేట్ విద్యాసంస్థలు అపార్ట్‌మెంట్ లాంటి గదుల్లో చదువులు కొనసాగిస్తూ, క్రీడలను విస్మరించాయి. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్స హించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలు లేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అలాగే క్రీడాకారులకు ఉద్యోగాల్లో 2శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే తల్లిదండ్రులు ఆలోచిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు క్రీడా సాంస్కృతిక కళల పట్ల ఆసక్తి చూపించడం లేదు. దానికి కారణాలు కూడా లేకపోలేదు. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోల్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాలూ ఉన్నాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# శంకరపట్నం పి.హెచ్.సి తనిఖీ




**శంకరపట్నం/సెప్టెంబర్/08:** శంకరపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం మధ్యాహ్నం ఆకస్మికంగా పీఓవో డీటిటి జిల్లా శిక్షణ అధికారి ఉమాశ్రీ, డిప్యూటీ డిఎంహెచ్ఓ హుజురాబాద్ డివిజన్ డాక్టర్ చందు, డిపిహెచ్ఎన్ఓ విమలాదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రికార్డులు పరిశీలించారు. రోగుల సంఖ్యకు అనుగుణంగా ల్యాబ్ టెస్టులు పంపిస్తున్నారా, డెంగ్యూ చికిత్సకు అవసరమైన ఔషధాల లభ్యత, బీపీ, షుగర్ కేసుల కోసం టాబ్లెట్ల సరఫరా పరిస్థితిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గొట్టే శ్రావణ్ కుమార్, డాక్టర్ శ్రావణి, హెూమియో వైద్యురాలు డాక్టర్ సంధ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్, హెల్త్ సూపర్వైజర్ అనిల్, సరోజన దేవి పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ అదుపుతప్పి రోడ్డు ప్రమాదం ఒకరికి తీవ్ర గాయాలు



**శంకరపట్నం /సెప్టెంబర్/08:** శంకరపట్నం మండలం తాడికల్ గ్రామ శివారులో రైస్ మిల్ దగ్గర రాజీవ్ రహదారిపై సోమవారం తెల్లవారుజామున కరీంనగర్ కు చెందిన గొల్లపల్లి తరుణ్ 27 తన స్నేహితుడు అరవిందు తో పాటు మరో మోటార్ సైకిల్ పై ఇద్దరు మొత్తం నలుగురు స్నేహితులు కలిసి కరీంనగర్ నుండి వరంగల్ కువెళ్తుండగా మార్గమధ్యలో తాడికల్ రైస్ మిల్ వద్ద మోటార్ సైకిల్ అదుపుతప్పడంతో బైక్ మీదనుండి కింద పడ్డారు. ఈ ఘటనలో తరుణ్ తలకు బలమైన గాయం తగలడంతో రోడ్డు మీద పడ్డాడు. కాళ్లు చేతులకు స్వల్ప గాయాలు కావడంతో. అరవింద్. తన స్నేహితునికి దెబ్బలు తగలడంతో అరవిందు108 ఫోన్ చేయడంతో 108 సిబ్బంది గూడూరి సతీష్ రెడ్డి మరియు పైలెట్ ఏం గోపికృష్ణ సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని క్షతగాత్రుని అంబులెన్స్ లోనికి తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఘనంగా కూకట్పల్లి టీం బజరంగ్ దళ్ వినాయక నిమజ్జన కార్యక్రమం...



**కూకట్ పల్లి** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్పల్లి ప్రాత గ్రామంలో గల టీం బజరంగ్ దళ్ వినాయకుని మండపం వద్ద పలువురు నాయకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ పారిశ్రామికవేత్తలు కురుమయ్య గారి కొండలరావు, ఆర్షణపల్లి దామోదర్ రావు(ఏ డి ఆర్), తీగల శ్రీనివాసరావు తదితరులను ప్రత్యేక పూజల అనంతరం ఉత్సవ్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుర్మయ్య గారి వెంకట్రావు, జగత్ రావు, కె తేజవర్ధన్ రావు, నవీన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# హుజుర్ నగర్ లో మున్నూరు కాపు సభ్యుల రాష్ట్ర క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం



**హుజూర్నగర్.** నియోజకవర్గ పరిధిలోని మున్నూరు కాపు సంఘం ఆదేశానుసారం నియోజకవర్గంలో 100 మంది మున్నూరు కాపు సభ్యుల యొక్క క్రియాశీలక సభ్యత కార్యక్రమం హుజూ ర్నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పాలేటి రామారావు ముఖ్యఅతిథిగా హాజరై పట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆకుల రాము అధ్యక్షతన కొంతమందికి సభ్యత్వం ఇవ్వనైనది. ఈ కార్యక్రమంలో పాలేటి రామారావు మాట్లాడుతూ త్వరలో గ్రామస్థాయి డివిజన్ స్థాయి లొ రాష్ట్రం మొత్తంలో గల మున్నూరు కాపు యొక్క జనాభా మరియు ఓటర్ల యొక్క సంఖ్యను కూడా సేకరించు కార్యక్రమం చేపట్టబడు తుందని తిరిగి దామాషా ప్రకారం రాజ్యాధికారం దిశగా అన్ని బీసీ కులాలతో ముందుకు పోవుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపినారు ఈ కార్యక్రమంలో రాయనూతుల గోపి గంటా నాగరాజు అరిగల రవి కోలా శ్రీనివాసరావు ఆకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు

# చౌటపల్లి వద్ద ఘోర ప్రమాదం మహిళ మృతి




**మఠంపల్లి.** మండల పరిధిలోని కొత్త దోనబండ తండా గ్రామానికి చెందిన మహిళ హుజూర్ నగర్ ప్రతిరోజు దినసరి కూలీగా వెళ్ళి ఎవరిదో బైక్ పై రోజు వస్తూ ఉండగా చౌటపల్లి గ్రామం దాటాక, లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ రహదారి ముందర ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొట్టగా క్రింద పడటంతో వెనకనే వస్తున్న లారీ ఆ మహిళా మీదగా వెళ్లడంతో స్పాట్లో మరణించడం జరిగింది. బైక్ నడుపుతున్న వ్యక్తికి గాయాలయ్యాయని సమాచారం మఠంపల్లి ఎస్సై పి .బాబు తన సిబ్బందితో డెడ్ బాడీని హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రపంచ ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి



**మఠంపల్లి.** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యములో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించడం జరిగింది హుండీ ద్వారా 23,13,760 రూపాయలు రావడం జరిగింది ఉత్సవా సమితి విశిష్టత ఏంటీ అంటే ఈ యొక్క కానుకలు మరియు లడ్డు వేలం పాటలో వచ్చిన డబ్బు తో బాలాపూర్ గ్రామం లో అనేక అభివృద్ధి కార్యక్రమలు చేయడమే కాక బాలాపూర్ గణనదుని అంగరంగ వైభవంగా చేయడం ఒక గొప్ప వరంగా భావిస్తారు ఉత్సవా సమితి సభ్యులు.

# సూర్యాపేటలో విలేకరి అయిఉండి.. విలేకరుల పేరు చెప్పి విలేకరుల డబ్బులు నొక్కేసిన ఓ విలేకరి



**సూర్యాపేట జిల్లా :** సూర్యాపేటలో వాళ్ళ పేర్లు కూడా సరిగ్గా రాయలేని కొంతమంది.. విలేకర్లమంటూ చెలామణీ అవుతున్న దుర్మార్గపు సంఘటనలు రోజురోజుకు పెరిగిపోతు న్నాయి. ప్రతోడు విలేకరి అని చెప్పుకుంటూ ఊరుమీద పడి పందికొక్కుల్లా దోచుకుంటున్నారు. వీళ్ళను ఆపి అరికట్టకపోతే నిజమైన జర్నలిస్టుల మనుగడకే పెను ప్రమాదం. అలాంటి వాళ్ళకి కొంతమంది సంఘ నాయకులు వత్తాసు పలుకుతూ వెంటబెట్టుకుని తిరుగుతుంటే వీరి ఆగడాలు ఆపేది ఎలా.. ఒకడే మో నేను యూట్యూబ్ ఛానల్లో పెడతాను, మా పత్రికలో పెడతా ను అంటాడు.. అసలు వానిది పత్రికరాదు, ఛానల్ కూడా ఉండ దు. కాని వీటి పేరుతో జనాల్ని ప్రలోభపెడుతూ మాయ మాటలు చెప్పి అందినకాడికి దండుకుంటున్నారు. ఈ మధ్యలోనే ఇలా చెప్పుకుని తిరిగే ఒకరిపై సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసుకూడా నమోదైంది. సూర్యాపేటలో ప్రెస్ క్లబ్ కాదు కదా కనీసం పది మందిని కూడా ఏకం చేయలేరు. డిస్కషన్ చేయడం దండగ, వారిని అరికట్టాలంటే మొదటగా అలాంటి వాళ్ళను వెంటబెట్టుకొని తిరిగే వాళ్లు మారండి. ఎందుకంటే దాదాపు 50 శాతం మంది విలేకరులమంటూ పట్టణంలో తిరుగుతూ ప్రతి రోజు పబ్బం గడుపుకుంటున్నారు. రాజకీయ నాయకులకు, మేధా వుల కు, ప్రజలకు విజ్ఞప్తి... మీ దగ్గరకు వచ్చి విలేకరి అని చెప్పే వారిని మీది ఏ పత్రిక, ఏ చానల్ ఎక్కడ వస్తది అని అడిగి వివ రాలు తెలుసుకోండి. ఆ తరువాత వాళ్ళు అడిగిన డబ్బులు మీకు ఇష్టమైతే ఇవ్వండి లేకుంటే ఊరుకోండి. ముఖ్యంగా ఇలాంటి వారిని(విలేకరిగా చెప్పుకునే వారు) బెగ్గర్ల కంటే అద్వాన్నంగా తయారు చేస్తుంది మీరే..(కార్యక్రమాలు చేసి అడిగినంత డబ్బులు ఇచ్చేవారు) ప్రజలారా ఇప్పటికైనా మారండి, నిజమైన జర్నలిస్టుల విలువలు కాపాడండి. నిజంగా గుర్తింపు పొందిన పత్రిక, మీడియా సంస్థలో పనిచేసేవారికి సహకరించండి.

# అయ్యా సీఎం సార్ వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్.. అమలు ఎప్పుడు..?

**- మాటలేనా హామీలు అమలు చేయరా**
**- అసలు పింఛన్ పెంపు హామీ అమలయ్యేనా**
**- మీరెన్ని సాకులు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసిన**
**- పింఛన్ పెంచేంతవరకు మా ఉద్యమం ఆగదు**
**- కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన**
**- వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు**




**వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 9 పరిగి :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెన్షన్ల పెంపు అంశం విస్మరించబడిందని విమర్శలు వస్తున్నాయి. ఆరు గ్యారెంటీల్లో భాగంగా పెన్షన్ పథకం కొనసాగుతున్నప్పటికీ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన పెంపు హామీ ఇప్పటికీ నెరవేరలేదు. బడ్జెట్ లోపం కారణమని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటున్నప్పటికీ.. ప్రజలు చలో మాత్రం రేవంత్ రెడ్డి మాటలపై నమ్మకం కోల్పోతున్నారని స్పష్టంగా అర్థమవుతుంది. మీరెన్ని సాకులు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసినప్పటికీ మీరు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని, ప్రత్యేకం గా దివ్యాంగుల పెన్షన్ పెంపు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం వికారాబాద్ జిల్లా మహాజన సోషలిస్ట్ ఆనంద్ మాదిగ, వికారాబాద్ జిల్లా ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మల్లికార్జున మాదిగ, ఆధ్వర్యంలో పింఛనుదారులతో కలిసి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ర్యాలీగా వెళు తున్న ఎమ్మార్పీఎస్ నాయకులను అడ్డుకునే ప్రయత్నం చేసిన పోలీసులు, దీంతో పోలీసుల మధ్య పింఛనుదారులు, ఎమ్మార్పీఎస్ నాయకులు మధ్య తోపులాట చోటుచేసుకుంది. దీంతో లోపలికి వెళ్ళనీయకపోవడంతో కలెక్టర్ కార్యాలయం గేటు దగ్గర బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ...

ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించడం ప్రజల తో చేసిన మోసమేనని విమర్శించారు. ముఖ్యంగా వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, కండరాల వ్యాధితో బాధపడుతున్న వారి కి జీవనాధారమయ్యే ఈ పింఛన్ల పెంపు ఆలస్యం అవుతున్న నేపథ్యంలో. వృద్ధుల పెన్షన్ను రూ.4000, వికలాంగుల సాయం రూ.6000, కండరాల వ్యాధి బాధితులకు రూ.15000 వరకు పెంచాలని ఆయన స్పష్టంగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఆర్థిక ఇబ్బందుల పేరుతో ఈ నిర్ణయాన్ని వాయిదా వేస్తే, అది సామాజిక న్యాయానికి విరుద్ధమని అన్నారు. సామాజికంగా వెను కబడిన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించే పెన్షన్ పథకాలు కేవ లం రాజకీయ వాగ్దానాలకే పరిమితం కాకుండా, నిత్యజీవనంలో అవసరమైన మద్దతు కావాలని నేతలు స్పష్టం చేశారు.

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే, మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టారు. సమాజంలోని బలహీన వర్గాలకు, ముఖ్యంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, గిరిజనులు, ఎచ్ ఐ వి/ఎయిడ్స్ బాధితులకు ఆర్థిక భరోసా కల్పించడం ఈ పథకం ఉద్దేశం. అంతకు ముందు నుంచే పెన్షన్ సౌకర్యం ఉన్నప్పటికీ తక్కువగా లబ్ధి పొందేవారు. ప్రారంభంలో.. వృద్ధులు, వితంతువులు రూ.200 నుంచి రూ.1000, దివ్యాంగులకు నెలకు రూ.500 నుంచి రూ.1500 వరకు పెంచారు. రెండో సారి 2019 సంవత్సరంలో వృద్ధులు, వితంతువులకు రూ.1000 నుంచి రూ. 2000 వరకు.. దివ్యాంగులు రూ.1500 నుంచి రూ.3000 వరకు పెంచారు.

ఇక 2023 సంవత్సరంలో దివ్యాంగులకు రూ.3000 నుంచి రూ.4000 వేలకు పెంచారు. వృద్ధులు, వితంతువులకు రూ.2000 నుంచి రూ.4000 వరకు పెంచుతామని ప్రకటన చేశారు కానీ.. ప్రభుత్వం మారడంతో ఆ హామీ అమలు కాలేదు. తమ ప్రభుత్వం వస్తే అమలు చేస్తామని.. అంతే కాకుండా.. దివ్యాంగులకు ఏకంగా రూ.6 వేలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటి వరకు ఆ ఊసేలేకుండా పోయింది. వెంటనే పెన్షన్ల పెంపు జరగాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ఓన్లీ మాటల ముఖ్యమంత్రి గానే మిగిలిపోయారే తప్ప ప్రజలకిచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయకుండా మిగిలిపోయారన్నారు.

ఉపాధి హామీ పథకంలో వికలాంగులకు 150 పని దినాల నుండి 200 దినాలకు కల్పించి తేలిక పనులు ఇవ్వాలి వికలాంగుల వివాహ ప్రోత్సాహక బహుమతులు రూ.లు 5 లక్షల కు పెంచాలి వికలాంగుల పిల్లలకు కార్పొరేట్ స్కూల్ కాలేజీలలో ఉచిత ప్రవేశాలు కల్పించాలి, 18 సంవత్సరాల పైబడిన వికలాంగులకు చదువుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి మోటార్జెడ్ వెహికల్స్ ఇవ్వాలి, అలాగే నెలకు 15 లీటర్లు ఇస్తున్న పెట్రోల్ సబ్సిడీని పునరుద్ధరించి 30 లీటర్లకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వారి డిమాండ్ల పట్ల వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ నాయక్,కు వినతి పత్రం అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి దుడ్డు రామకృష్ణ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు శ్యాం ప్రసాద్, చేయూత పెన్షన్ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మంజుల రెడ్డి, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ ఎమ్మార్పీఎస్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి సుభాష్ మాదిగ, ఎమ్మార్పీఎస్, జిల్లా అధికార ప్రతినిధి ప్రకాష్ మాదిగ, ఎం.ఎస్.పి జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ మాదిగ, ఎంఎస్ఎఫ్, జిల్లా కార్యదర్శి డప్పు మహేందర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ, సీనియర్ నాయకులు గుట్ట కింది రవికుమార్, మహిళ నాయకురాలు పుష్ప రాణి, సునీత, పద్మమ్మ, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు భరత్ కుమార్ మాదిగ, అప్పగల్ల రమేష్, బలరాం, పూడూరు మండల అధ్యక్షులు ఏసు మాదిగ, దోమ మండల ఉపాధ్యక్షులు వెంకట్, వికారాబాద్ మండల ఇన్చార్జులు శ్రీనివాస్, కిష్టయ్య, నవపేట్ మండల అధ్యక్షులు సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకుల నియమించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

**గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో అధ్యాపకుల కొరత వెంటనే తీర్చాలి**
**లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్**

**వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 9 పరిగి :** ఉపాధ్యాయుల కొరతతో బాధపడుతున్న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల విద్యార్థులు, మ్యాథమేటిక్స్, కేమిస్ట్రీ, అధ్యాపకులు లేక రెండు సబ్జెక్టులు వెనుకబడుతున్నామని గత కొన్ని రోజుల క్రితం విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని ప్రధాన రహదారిపై నిరాసన చేపట్టినప్పటికీ ఇప్పటివరకు అధ్యాపకులను నియమించకపోవడం ముమ్మాటికి రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యమేనంటూ మండిపడ్డా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని తుంకులగడ్డ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో అధ్యాపకుల కొరతతో విద్యార్థులు చదువులో వెనుక పడుతుంటే జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తమకేం పట్టనట్టు నిర్లక్ష్యం వ్యవహరించడం సరైన పద్ధతి కాదు రెండు సబ్జెక్టులకు అధ్యాపకులను నియమించాలని గత కొన్ని రోజుల క్రితం విద్యార్థులు రోడ్డుపై ఆందోళన చేపట్టడం జరిగింది విద్యార్థుల తల్లిదండ్రులు సైతం అధ్యాపకులను నియమించండి మా పిల్లలు చదువుల వెనుకబడుతున్నారని జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేసినప్పటికీ స్పందించకపోవడం ఎంతవరకు సమంజసం అంటూ ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మాకు అధ్యాపకులు కావాలి" వంటి ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ, గత మూడు నెలలుగా ఉపాధ్యాయుల కొరత గురించి విద్యార్థులు, పదే పదే విజ్ఞప్తి చేసినా జిల్లా అధికారులు, స్పందించకపోవడం ఎంతవరకు సమంజసం అంటూ ఆయన మండిపడ్డారు కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ వంటి కోర్ సబ్జెక్టులకు అధ్యాపకులు లేక తరగతులు సక్రమంగా జరగడం లేదంటూ విద్యార్థులు ఆందోళన గురవుతున్నట్టు ఆయన తెలిపారు. ఇప్పటికే కొంతమంది అధ్యాపక సభ్యులను ఇతర సంస్థలకు బదిలీ చేయడంతో పరిస్థితి మరింత దిగజారిందన్నారు.

కళాశాలలో ఒకే డిజిటల్ తరగతి గది ఉండడంతో విద్యార్థులు . దీనివల్ల బహుళ సబ్జెక్టుల సెషన్లు ఒకేసారి నిర్వహించాల్సి వచ్చిందని, ఇది అభ్యాస నాణ్యతను ప్రభావితం చేసిందని విద్యార్థులు మొరపెట్టుకుంటున్నట్టు ఆయన తెలిపారు. ఇప్పటికైనా గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయం వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే మీరు ఎలాంటి చర్య తీసుకోకపోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



# నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలి

**కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్**



**వికారాబాద్ జిల్లా మరి సెప్టెంబర్ 9 పరిగి** భారత దేశ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదినం సందర్భంగా 15 రోజులపాటు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పరిగి నియోజకవర్గ బిజెపి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుల్లా వీరేందర్ గౌడ్, సోమవారం వికారాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పరిగి పట్టణంలోని ఎస్వి గార్డెన్లో నిర్వహించిన సేవా పక్షం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ.... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17వ తేదీ అక్టోబర్ రెండవ తేదీ వరకు 15 రోజులపాటు సేవ పక్షం కార్యక్రమాలకు రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపునివ్వడం జరిగింది. జిల్లా మండల స్థాయిలో రక్తదాన శిబిరాలు స్వచ్ఛభారత్ కార్యక్రమాలు పేదల కోసం వైద్య శిబిరాలు, మోడీ అభివృద్ధి కార్యక్రమాలపై ఎగ్జిబిషన్లు మేధావులతో సదస్సులు మొక్కలు నాటడం పండిట్ దీన్, పంక్తి భోజనాలు స్వదేశీ సమ్మేళనాలు దివ్యాంగులకు, నిస్సహాయులకు, సహాయ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు. దేశమే కుటుంబంగా భావిస్తూ భారతదేశ అభివృద్ధి తన లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి నరేంద్ర మోడీ జన్మదినని దేశ ప్రజలందరూ గుర్తుపెట్టుకునేలా సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఆయన కార్యకర్తలకు తెలిపారు. అనంతరం రిటైర్డ్ వైద్యులు అమృత రావు, రిటైర్డ్ ప్రొఫెసర్ రమా, డాక్టర్ వెన్నెల రావు,లను పార్టీ కండువా కప్పి భారతీయ జనతా పార్టీలో ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు పెంటయ్య గుప్తా పటేల్ విజయ్ కుమార్, మాధవి సీనియర్ నాయకులు ఘనపూర్ వెంకటయ, పృట శంకర్, జిల్లా సేవాపక్ష కో- కన్వీనర్ విజయ్ కుమార్, సాయి చరణ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మేకల యాదయ్య, గడికె శివరాజ్, జిల్లా కార్యదర్శి హరికృష్ణ, ఎర్రుల్ల లక్ష్మయ్య, రఘుపతి సోషల్ మీడియా కన్వీనర్ రాఘవేందర్, మోహన్ రెడ్డి, సీనియర్ కార్యకర్తలు వివిధ మండలాల అధ్యక్షులు సేవపక్ష కన్వీనర్లు కోకన్వీనర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ఉత్తమ ఉపాధ్యాయురాలు అనుపమకు సత్కారం




**తొర్రూరు:** ఉత్తమ ఉపాధ్యాయు రాలిగా ఎంపికైన మండలంలోని నాంచారి మదూరు జయంతి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫిజిక్స్ టీచర్ నాయని అనుపమను సహచర ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించింది. మండలంలోని నాంచారి మదూరు జయంతి కాలనీ జెడ్పి ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అనుపమను పాఠశాల హెచ్ఎం కొలుపుల వీరన్న, ఉపాధ్యాయ బృందం శాలువాతో సత్కరించారు. గురుపూజోత్సవం సందర్భంగా పట్టణంలోని నితిన్ భవన్ లో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సత్కార కార్యక్రమంలో ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ తక్కెళ్ళపల్లి రవీంద్ర చేతుల మీదుగా అవార్డును ఆమె అందుకున్నారు. విద్యార్థులకు భౌతిక శాస్త్రం ను సులువుగా అర్థం చేయించడం, విద్యార్థులకు ఆ సబ్జెక్టుపై ఆసక్తి పెంపొందించేందుకు ఆమె చేస్తున్న కృషిని గుర్తించిన విద్యాశాఖ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అనుపమను ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు అనుపమ మాట్లాడుతూ...ఈ పురస్కారం తన బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో భౌతిక శాస్త్రంలో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దేందుకు దోహదపడుతుందని తెలిపారు. అవార్డు రావడానికి సహకరించిన విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేందర్, కేదారి, హారిక , రాధా దేవి, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీజేపీ రాష్ట్ర కమిటీ ప్రకటన

**తెలంగాణ బీజేపీ రాష్ట్ర కమిటీని తాజాగా ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు వెల్లడించారు.**


BHARATIYA JANATA PARTY- TELANGANA

| Sl. | Designation | Name |
| --- | --- | --- |
| 1 | Vice President | Dr. Bura Narsaiah Goud |
| 2 | Vice President | Dr. Kasam Venkateswarlu Yadav |
| 3 | Vice President | [illegible] |
| 4 | Vice President | Smt. M. Jayasree |
| 5 | Vice President | Smt. Kolli Madhavi |
| 6 | Vice President | [illegible] |
| 7 | Vice President | Sri Raghunath Rao |
| 8 | Vice President | Smt. Banda Karthika Reddy |
| 9 | General Secretary | [illegible] |
| 10 | General Secretary | Sri T Veerender Goud |
| 11 | General Secretary | Sri Vemula Ashok |
| 12 | Secretary | [illegible] |
| 13 | Secretary | Sri Koppu Bhasha |
| 14 | Secretary | [illegible] |
| 15 | Secretary | Smt. Bandaru Vijayalakshmi |
| 16 | Secretary | [illegible] |
| 17 | Secretary | [illegible] |
| 18 | Secretary | Sri Baddam Mahipal Reddy |
| 19 | Secretary | [illegible] |
| 20 | Treasurer | [illegible] |
| 21 | Joint Treasurer | [illegible] |
| 22 | Chief Spokesperson | [illegible] |

**షాద్ నగర్ సెప్టెంబర్08:** తెలంగాణ బీజేపీ రాష్ట్ర కమిటీ తాజాగా ప్రకటించిన 22 మందితో కూడిన రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో ఏడు మోర్చాలకు రాష్ట్ర అధ్యక్షులను ప్రకటించారు. మహిళా మోర్చా అధ్యక్షురాలిగా శిల్పారెడ్డి, యువ మోర్చా అధ్యక్షుడిగా గణేష్, బిసి మోర్చా అధ్యక్షుడిగా ఆనంద్ గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా లక్ష్మీ నర్సయ్య, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా కాంతి కిరణ్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా రవి నాయక్‌లను నియమించారు. అదే సమయంలో ఎనిమిది మంది వైస్ ప్రెసిడెంట్‌లు, ముగ్గురు జనరల్ సెక్రటరీలు, ఏడుగురు సెక్రటరీలు. ట్రెజరరీ, జాయింట్ ట్రెజరరీ, చీఫ్ స్పోక్స్ పర్సన్స్‌ను నియమించారు. ప్రధాన కార్యదర్శులుగా వీరేందర్ గౌడ్, గౌతమ్ రావు, వేముల అశోక్‌లను నియమించారు. ఇక కార్యదర్శులుగా ఓ శ్రీనివాస్‌రెడ్డి, కొప్పు భాషా, బండారు విజయలక్ష్మి, స్రవంత్‌రెడ్డి, పరిణిత, బద్దం మహిపాల్‌ను, ఉపాధ్యక్షులుగా బూరి నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, కొల్లి మాధవి, జయశ్రీ, కళ్యాణ్ నాయక్, రఘునాథరావు, బండ కార్తీకరెడ్డిలను ఎంపిక చేశారు. కోశాధికారిగా వాసుదేవ్‌ను నియమించారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు అందజేశారు

**తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్**




**మరిపెడ:** మహబూ బాబాద్ జిల్లా మరిపెడ మున్సి పాలిటీ కేంద్రంలోని జడ్పీహెచ్ ఎస్ సీతారాంపురం స్కూల్లో గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ విచ్చేసి, ఉపాధ్యాయులను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ గురువులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు. వారు కేవలం జ్ఞానాన్ని పంచేవారు మాత్రమే కాదుబీ సమాజానికి సేవ చేయగల సద్గుణాలు, క్రమశిక్షణ, మానవీయ విలువలను పెంపొందించే మార్గదర్శకులు. ఉపాధ్యాయుల కృషి వల్లే అనేక మంది ఉన్నత స్థానాలను సాధిస్తున్నారు. గురువులను సత్కరించడం అనేది సమాజం మొత్తానికి గౌరవం చూపినట్లే అని పేర్కొన్నారు. ఉత్తమ. ఉపాధ్యాయులను సన్మానించి వారికి పతకాలు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఉపాధ్యాయుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**




**ములుగు:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 49 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 13, భూ సమస్యలు 10, పెన్షన్ 09, ఉపాధి కల్పనకు 02, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 15 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట్ జిల్లా / :** ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 12 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిం దిగా సిఐ,ఎస్ ఐ లకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసు రెవెన్యూ అధికారులు సమన్వయంతో ఫిర్యాదులను పరిష్కరించాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోనుకారదు అని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు తెలిపారు. 07 ఫిర్యాదులు భూ తగదాలకు సంబంధించినవి రాగా, 03 ఫిర్యాదులు ఆస్తి తగాదాలకు సంబంధించి, 02 ఫిర్యాదులు ఫ్యామిలీ గొడవలకు సంబంధించి రావడం జరిగింది. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి



పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది పోలీస్ స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి వినతులు ఫిర్యాదులు స్వీకరించి క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం



బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని తద్వారా పోలీస్ శాఖ పై భరోసా నమ్మకం కలుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్కు, ఇతర కార్యాలయాలకు వెళ్లే ఫిర్యాదుదారులు మధ్యవర్తులను తీసుకెళ్లరాదని స్వయంగా వెళ్లి సమస్యను ఫిర్యాదు ఇచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

## తెల్లం వెంకట్రావు, సోయం బాబురావులను పార్టీ నుండి తక్షణమే తొలగించాలి

**ఎల్ హెచ్ పిఎస్ నగార భేరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రాంమూర్తి నాయక్**

**మరిపెడ:** గిరిజన తెగల మధ్య గొడవలు సృష్టిస్తున్న తెల్లం వెంకట్రావు, సోయం బాబురావులను పార్టీ నుండి తొలగించాలనిఎల్ హెచ్ పిఎస్ నంగార భేరి మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రాంమూర్తి నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో భూక్య సుధాకర్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎల్ హెచ్ పిఎస్ నంగార భేరి లంబాడ హక్కుల పోరాట సమితి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గిరిజన తెగల మధ్య గొవడలు సృష్టిస్తున్న తెల్లం వెంకట్రావు, సోయం బాబురావులను వెంటనే పార్టీ నుండి తొలగించాలన్నారు.



సోయిలేని బాబురావు నీవు ఎప్పుడైన రాజ్యాంగం చదివినావా, చదివి ఉంటే ఇలా కులాల మధ్య చిచ్చు పెట్టరని అన్నారు. సొంత రాజకీయ లాభాల కోసం అమాయక ప్రజలను మోసం చేస్తారా అని అన్నారు. మా వేషధారణ, భాషా యాస, సంప్రదాయాలను చూసి అనేక పోరాటాలు చేసిన తర్వాత గతంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీలుగా గుర్తించి రిజర్వేషన్ కల్పించారన్నారు. ఏ ప్రభుత్వమైన ఏ కులానికైన రిజర్వేషన్ కావాలంటే ఇచ్చే విధంగా సహకరిస్తుంది తప్పా ఉన్న రిజర్వేషన్లను తొలగించారని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందంటే అది కేవలం లంబాడీల వల్లనే అని సిఎం రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలన్నారు. లంబాడీ జాతీపై ప్రేమ ఉంటే తక్షణమే వారిని పార్టీ నుండి తొలగించాలని, లేనిపక్షంలో సంఘం కార్యచరణ ప్రకటిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య సూక్యానాయక్, సురేష్ నాయక్, సోమ్లా నాయక్, లచ్చిరాం నాయక్, హరి నాయక్, సంధ్యా నాయక్, దామ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్రోహుల గుండెల్లో నిద్రించిన కాళోజీ

**తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు.**
**-తెలుగుఉపన్యాసకులు,సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్.**

**ఉట్కూర్ మండలం /** అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు.ఏ పార్టీ వాడో చూడు ఎన్నుకుంటే వెలగబెట్టడం కాదు.ఇప్పటిదాకా ఏం చేశాడో చూడు.పెట్టుకున్న టోపీ కాదు.. పెట్టిన టోపీ చూడు.. అని ఎన్నికల తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండడం కోసం కాళోజీ నారాయణరావు రాసిన కవిత ఇది.నేడు ప్రజా కవి కాళోజీ జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలుగు ఉపన్యాసకులు, సామా జిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కాళోజి నారాయణరావు 1914 సెప్టెంబర్ 9 న కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో కాళోజీ జన్మించారని ,తండ్రి రంగారావు,తల్లి రమాబాయి పూర్వీకులు మహారాష్ట్ర నుంచి వచ్చి తెలంగాణలో స్థిరపడ్డారని పేర్కొన్నారు.హైదరాబాద్ లో ఉన్నత విద్యాభ్యాసం చేశాడని కాళోజీ ప్రజలకు ఏది ఆటంకంగా ఉన్న దానిని అక్షరాలతో మాటలతో ఖండిస్తూ వచ్చారని,నైజాం ప్రభువుపై తిరగబడి సమన్వయ పాలన దక్కాలి అన్నది ఆయన ఆశయమని తెలంగాణ కోసం విద్రోహుల గుండె ల్లో నిద్రించి ప్రజల మనిషి అయ్యాడని,హైదరాబాద్ విమోచన ఉద్యమంలో కాళోజీది ప్రత్యేక శైలి అని తెలిపారు.హింస ఏ రూపంలో ఉన్న తప్పేనని గట్టిగా చెప్పేవారని ఏదో ఒక పేరుతో ప్రజల ప్రాణాలు తీయడం అంగీకరించలేకపోయేవాడని పేర్కొన్నారు.స్వతంత్ర భారతదేశ%శీ% పూర్తి ప్రజాస్వామికంగా మారకపోతే ఏ రాజ్యమైన ఒకటేనంటూ ప్రజల్లో ప్రజాస్వామ్య భావాలు నాటేందుకు కృషి చేశారన్నారు.ప్రజాక్షేత్రంలో పీడితుల వైపు నిలబడ్డ గొంతుక ధిక్కార పతాక కాళోజీ అని కొనియాడారు. 1947లో జాతీయ ఉద్యమంలో పాల్గొన్నందుకు జైలు జీవితం గడపాలని హైదరాబాద్ సంస్థానం విలీనం తర్వాత 1948 సెప్టెంబర్ 26న జైలు నుంచి విడుదలయ్యారని తర్వాత కాళోజీ ప్రత్యేక తెలంగాణ కోసం పరితపించాలని పేర్కొన్నారు. ఇదిగో గింజలు రాలి పోతున్నంత మాత్రాన పిట్ట నోట...ఆ పిట్ట గద్ద నోట పడి నేల రాలినంత మాత్రాన జీవితం ముగిసినట్లు కాదు. అక్కడ విత్తనం చెట్టై ఫలవంతమవుతుంది అన్న కాళోజి 2002 నవంబర్ 13న కన్నుమూశారని తెలిపారు.తన శరీరాన్ని వరంగల్ మెడికల్ కాలేజీకి అందించారని ఆయన సేవలకు గుర్తుగా గత ప్రభుత్వం సెప్టెంబర్ 9వ తేదీని తెలంగాణ భాష దినోత్సవంగా ప్రకటించిందని తెలంగాణ భాష, యాసను



ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రచయితలు, కవులు మరింత కృషి చేయాలని మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు.

## ఆదివాసి సంఘాలు ఐక్యంగా రాజకీయాలకు అతీతంగా ఉద్యమించాలి

**రౌండ్ టేబుల్ సమావేశం లో తుడుండెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.అరుణ్ కుమార్**

**ములుగు:** ఆదివాసి సంఘాల ఆధ్వర్యం లో ఏటూరు నాగారం లో నిర్వహించిన సమావేశం ముఖ్య అతిథిగా హాజరైన తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుప్రీంకోర్టు నోటీసుల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం లంబాడీల ఎస్టీల కాదా అనేదానిపై నివేదిక సమర్పించే ఆదివాసి సమాజం ఉద్యమాలు ఉధృతం చేయవలసిన అవసరం ఉందని ప్రతి గూడెం విద్యార్థులు ఉద్యోగులు మహిళలు ఈ ఉద్యమంలో భాగస్వామై లంబాడీల తొలగింపు లక్ష్యంగా పోరాటాలు కొనసాగించాలని అన్నారు ఎస్సీల వర్గీకరణ అమలు అయిందని అదేవిధంగా బీసీలకు కూడా 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే క్రమంలో మిగిలింది ఎస్టీ లే అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లలో ఎవరి వాటాలను వారికి అందించే కార్యక్రమం చేస్తున్న క్రమంలో అక్రమంగా ఎస్టీ జాబితా లో ఉన్న లంబాడీలు తొలగించే విధానంగా ఉద్యమం అవసరం అన్నారు ఈ పోరాటం శాంతియుత మార్గంలో నిర్వహించాలని అన్నారు ఆదివాసి మంత్రి సీతక్క ఆదివాసి ఎమ్మెల్యేల కలయికతో ఆదివాసి జాతికి మేలు జరిగేలా ప్రణాళికలు చేయాలని అన్నారు లంబాడి



ఎమ్మెల్యేలు ఎంపీలు ఏకమయ్యారని అదేవిధంగా ఆదివాసి ఎమ్మెల్యేలు ఎంపీలు కూడా ఏకమై లంబాడీల తొలగింపు కృషి చేయాలని అన్నారు. లంబాడీల తొలగింపుకు కృషి చేసే ఆదివాసి ఎమ్మెల్యేలను మలిధప బంగారు పల్లెంలో పెట్టి గెలిపించుకునే బాధ్యత ఆదివాసి సంఘాలుగా మేము తీసుకుంటామని సమావేశం తీర్మానించింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలను అక్రమంగా ఎస్టీ జాబితాలో కొనసాగుతున్న లంబాడాల కుట్రలను స్పష్టంగా సుప్రీంకోర్టు అందించి ఆదివాసీలకు న్యాయం చేసే విధంగా ఆదివాసి ఎమ్మెల్యేలు కృషి చేయాలని విన్నవించారు ప్రస్తుతం ఆదివాసీలది అస్తిత్వ ప్రమాద సమస్య అని దీనికోసం రాజకీయ పార్టీల్లో ఉన్న అందరం కలిసి ఐక్యంగా జాతి రక్షణకు కృషి చేయాలని అన్నారు లంబాడీల తొలగింపు కోసం రాజకీయంగా కృషి చేసే ఆదివాసి ఎమ్మెల్యేలను కడుపులో పెట్టి కాపాడు కుంటా అని అన్నారుఅలాకాకుండా ఈ డిమాండ్ కు వ్యతిరేకంగా వ్యవహరించిన క్రమములో రాజకీయంగా ప్రతిఘటన తప్పదని అన్నారు. లంబాడీల తొలగింపు ఉద్యమం కోసం ఎటువంటి త్యాగాల కైనా సిద్ధంగా ఉన్నామని జాతి రక్షణే ధ్యేయమని అన్నారు ఆదివాసి సంఘాలుగా అందరం ఆకు పచ్చ జెండా పేరుతో లంబాడీల తొలగింపు లక్ష్యంగా పనిచేయాలని అన్నారు ఇప్పటికే రాష్ట్రంలో లంబాడీలు ఐక్యమై ర్యాలీలు ధర్నాలు చేస్తూ తమ పోరాటాన్ని ఉధృతం చేశారని ఆ పంతాన్ని మనం విస్తరించాలని అన్నారు

## మేడారం, బాసర ఆలయాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

**మేడారం, బాసర ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను సీఎంకు వివరించిన అధికారులు**

**ములుగు :** మేడారం మహాజాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సూచించిన ముఖ్యమంత్రి 100 రోజుల్లో మేడారం అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన సీఎం మేడారం అభివృద్ధికి సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన సీఎం పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించిన ముఖ్యమంత్రి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ వసతులు ఉండాలన్న సీఎం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా ఏరియాలవారీగా చెక్ డ్యామ్ ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన



ముఖ్యమంత్రి ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తానన్న సీఎం ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించిన ముఖ్యమంత్రి బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధికి సంబంధించిన పలు సూచనలు చేసిన సీఎం అన్ని దేవాలయాల అభివృద్ధికి సంబంధించి స్థానిక సెంటిమెంట్ ను గౌరవించడంతోపాటు, స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని సూచించిన సీఎం ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అనంతపురంలో చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ సభ ఉండాలి ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం :** సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు అర్బన్ కార్యా లయంలో పార్టీ శ్రేణులతో కీలక సమావేశంసమావేశంలో పాల్గొన్న కర్నూలు అర్బన్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అప్కాబ్ చైర్మెన్ గన్ని వీరాంజనేయులు, అనంతపురం నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు లక్ష్మీనారాయణ, ఇతర పార్టీ నాయకులు ఇక ఒక్కరోజు మాత్రమే సమయం ఉందని అర్బన్ నియోజకవ్గం నుంచి లక్షమంది తక్కువ కాకుండా హాజరు కావాలని ప్రతి క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జిలే బాధ్యత తీసుకోవాలని ఎక్కడ ఏ అవసరం ఉన్నా.. వెంటనే నన్ని సంప్రదించండని సభకు వచ్చే వారికి ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకుందాంక్షేత్రస్థాయిలో వైసీపీ కుట్రలను తిప్పికొట్టాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనచేశారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తాడిపత్రి తాసిల్దార్ అగ్రికల్చర్ రాష్ట్రవ్యాప్తంగా రైతాంగానికి ఎరువులను సక్రమంగా సరఫరా చేయాలని, సిపిఐ





**తాడిపత్రి :** తాడిపత్రి సిపిఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి రంగయ్య మాట్లాడుతూ , బ్లాక్ మార్కెటింగ్ అరికట్టాలని డిమాండ్ చేస్తూ కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి పాలకులు అధికారంలోకి రాకముందు రైతే రాజు రైతు లేనిది రాజ్యము లేద అని గొప్ప, ప్రగల్బాలు చెప్పడం అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన ఆ మాటలన్నీ ఆవిరి నీటి మూటలుగా మారుతున్నాయి రైతులు ప్రతి సంవత్సరము అప్పుల ఊబిలో ఊరుకు పోయి ఆత్మహత్య వైపు మల్లుతున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా సమస్యల పైన పూర్తిగా దృష్టి దారి ఇచ్చి రైతు డిమాండ్లను తక్షణమే పరిష్కారము చేయాలి ప్రత్యు మయ విత్తనాలు రైతులకు ఉచితంగా అందించాలి, యూరియా రైతులకు అందుబాటులో ఉండాలి, అలాగే కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విద్యుత్తు చట్టం 2022 ను ఉపసంహరించాలి రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించి ప్రక్రియను రద్దు చేయాలి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏపీ రైతు సంఘం నారాయణరెడ్డి మహిళా నాయకురాలు రామలక్ష్మ గోపాలు కుల్లాయప్ప దస్తగిరి ముక్కన మునెమ్మ వెంకట్ రాముడు లక్ష్మీదేవి.

# ఎమ్మెల్యే అమిలినేనిని మర్యాదపూర్వకంగా కలసిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్



**అనంతపురం :** అనంతపురం జిల్లా కేంద్రంలో ఈ నెల 10 జరగనున్న సూపర్ సిక్స్.. సూపర్ హిట్ బహిరంగ సభ కార్యక్రమానికి జిల్లా కేంద్రానికి విచ్చేసిన కమ్మ కార్పొరేషన్ మరియు డెవోలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాదేండ్ల బ్రహ్మం చౌదరి నేడు అనంతపురంలో ఎమ్మెల్యే కార్యా లయంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని మర్యాదపూర్వకంగా కలిశారు..అనంతరం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నాదేండ్ల బ్రహ్మం చౌదరి ని శాలువాతో సన్మానించారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే కాంట్రాక్టర్ చేసిన మోసాలకు శెట్టి వారి గూడెం రైతులు హైవేపైనిరసన.



**ఏలూరు జిల్లా :** గ్రీన్ ఫీల్డ్ హైవే కాంట్రాక్టర్ చేసిన మోసాలకు నిరసనగా చింతల పూడి మండలం శెట్టివా రిగూడెంలో ధర్నా నిర్వహిస్తున్న రైతులు ,గ్రామస్తులు రెండు గ్రామాలు కలిపే రహదారిని మరియు సుమారు 800 ఎకరాల్లోకి వెళ్లడానికి గ్రేవల్ మెటల్ రోడ్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ఏఎంవిసంస్థ మాట తప్పడంతో ధర్నా చేస్తున్న గ్రామస్తులు కే ఎం వి సంస్థ ప్రతినిధులు వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్న రైతులు గ్రామస్తులు.

# కమతంపల్లి టైకూన్స్ నిమజ్జనమం





**మదనపల్లి :** కురభలకోట మండలం, అంగల్లు గ్రామం,కమతంపల్లి లో ఈ నెల 7 తేది న జరిగిన నిమ్మజ్జనం.వార్తలు పేపర్లో తప్పుగా ప్రచురించబడిందని. అందులో సవరణ ఏమనగా.వీరితో పాటు అంటూ శెట్టి రాజేష్, రుకమ గదా,గుర్రాల మనోజ్ అను వారు పాల్గొన్నారు అన్న విషయం తప్పుగా నమోదు కాబడీ ఉన్నది. కమతంపల్లి టైకూన్స్ యూత్ రాజకీయపరం గా ఏ పార్టీ నాయకులను కానీ, పార్టీ కార్యకర్తలను కానీ వినాయకచవితి పండుగ కి గానీ, నిమ్మజ్జనం కి గానీ ఆహ్వానించలేదు అని తెలిచున్నారు

# ప్రపంచాన్ని కుదిపేసిన వివేకానంద 'చికాగో ప్రసంగం'

**(11 సెప్టెంబర్ "దిగ్విజయ దినోత్సవం" సందర్భంగా)**

11 సెప్టెంబర్ 1893 రోజున విశ్వ సర్వమత మహా సమ్మేళనంలో (పార్లమెంట్ ఆఫ్ ది వరల్డ్ రిలిజియన్స్) భారతీయ వేదాంతి స్వామి వివేకానంద ప్రసంగం ప్రపంచ మత పెద్దలందరినీ ఆశ్చర్యచకితులను చేసింది. "మిస్టర్ అండ్ మిసెస్" అంటూ ప్రారంభమయ్యే మత పెద్దల ప్రసంగాల నడుమ, స్వామి వివేకానంద ప్రసంగం ప్రారంభిస్తూ "డియర్ అమెరికన్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్" అని ఆంగ్లంలో సంభోదించడంతో విశ్వ మత సమ్మేళన ప్రాంగణంతో పాటు చికాగో మహా నగరం అంతా కరతాళ ధ్వనులతో కొన్ని నిమిషాల పాటు మారుమోగింది. భారతీయ ఆధ్యాత్మిక వారసత్వంతో పాటు వేదాంత తత్వాలను ప్రపంచానికి పరిచయం చేసి ప్రపంచ మానవాళి మనసులను గెలుసుకోవడంలో విజయం సాధించిన వివేకానంద ప్రతిభకు గుర్తుగా 9/11 రోజున "దిగ్విజయ దినోత్సవం (దిగ్విజయ్ దివస్)" పాటించడం ఆనవాయితీగా మారింది. స్వామి ప్రసంగం ఆసాంతం విశ్వ మానవాళి అంతటికీ ప్రధానంగా ఒకే మతం ఉండాలని, అది మానవీయత అనే మతం కావాలని కోరడం, ప్రపంచ జనాభా మొత్తం విశ్వ కుటుంబంలో సభ్యులు మాత్రమే అని తెలుసుకోవాలని వివరించడం వసుదైక కుటుంబ భావనకు ఊపిరి పోయింది. అమెరికాతో పాటు ప్రపంచ మానవాళి నీరాజనం పలికిన వివేకానంద ప్రసంగం "మానవ శాంతియుత సహజీవనానికి, పరమత సహనశీలతకు పునాదులు వేసేది" మాత్రమే మతం అని ఉద్ఘాటించారు. భారతీయ హిందూ ధర్మం అన్ని మతాలను సముచితంగా గౌరవిస్తుందని, అన్ని మతాల గమ్యాలు మానవీయతను మాత్రమే బోధిస్తున్నాయని, హిందూ మత సహృదయాన్ని ఆవిష్కరించిన మహా ప్రసంగం అది. వివేకానందుడి విజ్ఞాన వివేక వాక్పటిమ, విలక్షణ వ్యక్తిత్వం, హిందూ ధర్మం పట్ల లోతైన అవగాహన, నిజాయితీతో కూడిన బోధనలు విశ్వ మత మహా సమ్మేళనంలో పాల్గొన్న మత ప్రతినిధులకు కనువిప్పుగా నిలిచాయని నాటి అమెరికా పత్రికలన్నీ ప్రశంసించడం ఓ అద్భుత సందర్భం. భారతీయ ఆత్మ, రుషుల ప్రతిధ్వని, సద్గురువు రామకృష్ణ పరమహంస స్వరం, నాగరికత పునరుజ్జీవన అవసర ఆవేదన, ప్రపంచ మానవాళి పట్ల సామరస్యం, మానవీయ తత్వాలను ఆవిష్కరించిన ఏకైక అద్భుత చికాగో ప్రసంగంగా ఖ్యాతి గాంచింది.

**పరమత సహనమే ప్రపంచ శాంతి నినాదం:** హిందూ సూక్తులు, భగవద్గీత శ్లోకాలను ప్రస్తావన చేస్తూ మానవులు భగవంతుడిని చేరుకోవడానికి అసలైన మార్గాలను తన ప్రసంగంలో వివరించారు వివేకానంద స్వామి. సర్వమతాలకు, అన్ని దేశాలకు చెందిన శరణార్థులను, పీడిత మానవాళిని తన అక్కున చేర్చుతున్న భారతదేశ పౌరుడిగా తను గర్వపడుతున్నానని స్వామి గంభీరంగా ప్రసంగాన్ని కొనసాగించడం అందరిని ఆనంద డోళికల్లో ముంచి వేసింది. ఒకరి మతం గొప్పది, మరొకరి మతం చిన్నది అంటూ విభజన ఏదీ లేదని గుర్తు చేస్తూనే అన్ని మతాలు ఒకే విధంగా సహనశీలతను, సత్య మార్గాన్ని ఉద్బోధిస్తున్నాయని గుర్తు చేయడం విశేషం. ప్రపంచంలో ప్రవహిస్తున్న అన్ని నదుల గమ్యస్థానం సముద్రమే అని గుర్తు చేస్తూ, అన్ని మతాల బోధనలు మానవీయ సముద్రంలోనే కలవాలంటూ గీతాసారాన్ని స్పష్టంగా వివరించారు. మతాభిమానం ముదిరి దురభిమానంగా మారితే అశాంతి మొలుస్తుందని, హింస ప్రేరేపించబడుతుందని అన్నారు. మతం మూర?త్వంగా మారకూడదని నొక్కివక్కానించారు. మత విభేధాలు రక్తం చిందించకూడదని, మత పరమత అసహనాలు ప్రపంచ శాంతి పావురాన్ని గాయపరుస్తాయని గుర్తు చేసారు.

**9/11 డబ్ల్యూటిసి ట్విన్ టవర్స్ కూల్చి వేత:** సెప్టెంబర్ 09, 2001 రోజున అల్-ఖైదా ఉగ్రవాద ఆత్మాహుతి దళం అమెరికాలోని న్యూయార్క్ నడిబొడ్డున నిర్మితమైన వరల్డ్ ట్రేడ్ సెంటర్ 110 అంతస్తుల ట్విన్ టవర్స్‌ను నాలుగు విమానాలతో విస్ఫోటన దుర్ఘటనకు పాల్పడడంతో రెండు టవర్స్ పేకమేడల్లా కుప్పకూలి పోవడంతో 2,996 వరకు సామాన్యులు ప్రాణాలు కోల్పోవడంతో పాటు దాదాపు 25,000 మంది గాయపడడంతో ప్రపంచమంతటా ఒక్కసారి ఉలిక్కిపడింది, అమెరికా దిమ్మ తిరిగింది. తీవ్రవాదులు లక్ష్యంగా చేసుకున్న పెంటగన్, యూఎస్ క్యాపిటల్ బిల్డింగులు మాత్రం ఉగ్ర విస్ఫోటనాల నుంచి తప్పించుకోగలిగాయి. సెప్టెంబర్ 11, 1893 రోజున విశ్వ శాంతికి సర్వ మతాలు బాటలు వేయాలన్నా వివేకానంద చికాగో ప్రసంగం ఒక వైపు, సెప్టెంబర్ 11, 2001 రోజున ట్విన్ టవర్స్ కూల్చి వేత మరో వైపు చరిత్ర పుటల్లో నిలిచి పోయాయి. ఎప్పటికైనా ఉగ్ర ఒసామాలు ఓడాల్సిందే అని, విశ్వ శాంతికి మానవీయ బాటలు వేయమన్న వివేకానందుల బోధనలు విజయం సాధించాల్సిందే అని గుర్తుంచుకోవాలి. భారతీయ ఆధ్యాత్మిక హృదయాన్ని ప్రపంచం ముందు ఆవిష్కరించిన స్వామి వివేకానంద ప్రసంగం ప్రపంచ శాంతికి దారి దీపంగా నిలవాలని కోరుకుందాం. పరమత సహనమే మన నినాదమని ఏకరువు పెడదాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# యూరియా కొడతను నివారించాలి సిపిఐ సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు

**ఏలూరు జిల్లా :** యూరియా కొరతను నివారించాలని సిపిఐ సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు అన్నారు సిపిఐ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సిపిఐ కార్యాలయం నుంచి ర్యాలీగా తాసిల్దార్ ఆఫీస్ వరకు వచ్చి అక్కడ ధర్నా నిర్వహించారు అనంతరం ఇన్చార్జి తాసిల్దారు గారికి వినతి పత్ర ఇవ్వడం జరిగింది ఈ ధర్నాను ఉద్దేశించిసిపిఐ సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు మాట్లాడుతూ వరి పామాయిల్ కొబ్బరి తదితర పంటలకు ప్రస్తుత దశలో రసాయన ఇక ఎరువులు ముఖ్యంగా యూరియా అందుబాటులో లేకుండా పోయింది అత్యవసర రసాయనిక ఎరువు యూరియా కొరత ఏర్పడి ఉన్నది ప్రభుత్వం దూర దృష్టితో వ్యవహరించ నందున ఎరువులు ముఖ్యంగా యూరియా కొరత ఏర్పడిన దని ప్రస్తుతం కేవలం ప్రభుత్వ సంస్థల ద్వారా మాత్రమే యూరియా రైతు



పాసుబుక్ ఆధారంగా పరిమితంగా పంపిణీ చేస్తున్నారుసాగుకు సరిపడా యూరియా సరిపోవడం లేదు ప్రైవేటు మార్కెట్లో అసలు అందుబాటులోనే ఉండడం లేదు యూరియా కొరతను నివారించి ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేటు షాపుల్లో కూడా యూరియా సప్లై చేయవలసిందిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తోర్లపాటి బాబు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లూరి సోమశేఖర్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దంతా కృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు టీవీఎస్ రాజు తొర్లపాటి రాజు మండల కమిటీ సభ్యులు జంగా రామచంద్రారెడ్డి ఎస్ కే కాలేషా సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు ఎస్ కే మస్తాన్ ముల్లగిరి నాగేశ్వరావు తాడిగడప మాణిక్యాలరావు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ముళ్లగిరి లాజరు రైతు సంఘం నాయకులు తక్కెలపాటి ప్రసాద్ రావు మోర్తా అమ్ములు తదితరులు పాల్గొన్నారు

# క్షేత్రస్థాయిలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**
**పీజీఆర్ఎస్‌కి అనూహ్య స్పందన.. 34 అర్జీలు స్వీకరణ**

**కర్నూలు :** నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన సేవలు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ప్రజల నుండి 34 అర్జీలు రావడంతో, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్. జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇన్‌చార్జ్ ఎస్.ఈ. శేషసాయి, ఆర్.ఓ. జునైద్, టిపిఆర్ఓ శ్రీనివాసులు, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.వచ్చిన విన్నపాల్లో కొన్ని..

1. నగరంలో రాత్రి వేళల్లో చేపడుతున్న పారిశుద్ధ్య పనుల్లో



మహిళా కార్మికుల భద్రత, రవాణా, కుటుంబ బాధ్యతల దృష్ట్యా మహిళా కార్మికులకు మినహాయింపు ఇవ్వాలని, కార్మికులందరికీ పనిముట్లు అందించాలనీ జనవాహిని పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే. శ్రీనివాసులు కోరారు.

2. 45వ వార్డు ప్రేమ్‌నగర్‌లో సిసి రహదారి నిర్మించాలని స్థానిక కార్పొరేటర్ బి. మాణిక్యమ్మ వినతి సమర్పించారు.

3. హెూసన్న మందిరం నుండి మల్లారెడ్డి వెంచర్ వెళ్ళే మార్గంలో పిచ్చి మొక్కలను తొలగించి, బీటీ రోడ్డు, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని స్థానికుడు నారాయణస్వామి కోరారు.

4. సంతోష్‌నగర్ నేమ్‌బోర్డ్ వద్ద వాల్ ఫిట్టర్లను మరమ్మత్తు చేసి, రక్షణార్థం గ్రిల్ ఏర్పాటు చేయాలని సంతోష్‌నగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ కార్యదర్శి టి. రంగయ్య కోరారు.

5. బుధవారం పేట హిందూ స్మశాన వాటికలో ముళ్ళకంపలు తొలగించాలని సిపిఎం పార్టీ ప్రతినిధులు రాజశేఖర్, మద్దిలేటి, పద్మావతి తదితరులు విన్నవించారు.

6. విజయలక్ష్మి నగర్, గీత ముఖర్జీ నగర్ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థను సరిచేయాలని స్థానికులు రమేష్, ఇశ్రాయేలు, సుధాకర్, శ్రీనివాసులు కోరారు.

7. డాక్టర్స్ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీల్లో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు ధర్మరాజు, శ్రీనివాసులు కోరారు

# నగరంలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**బొంబాయి స్కూల్ నుంచి శాంతి ర్యాలీ మొదలై**
**కరీముల్లా షా దర్గా వద్ద ముగింపు**
**భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు**

**కరీంనగర్ సెప్టెంబర్ 07:** మహ్మద్ ప్రవక్త జన్మించి సుమారు 1500 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, మహమ్మద్ ప్రవక్త జన్మదిన మహెూత్సవాన్ని పురస్కరించుకొని నగరంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను, మర్కజి మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఖాలీదే గుల్షన్ బొంబాయి స్కూల్లో ఆసారే ముబారక్ దర్శనం అనం తరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది. హుస్సేనీపుర బొంబాయి స్కూల్ నుంచి ఉదయం 10 గంటలకు మొదలై నాకా చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, డిఎఫ్ఎ చౌరస్తా, గీతా భవన్ చౌరస్తా బస్టాండ్, వన్ టౌన్ పోలీస్ స్టేష న్ ఎదురు నుంచి తెలంగాణ అమర వీరుల స్థూపం మీదుగా రాజీవ్ చౌక్ కరీ ముల్లాషా దర్గా వద్ద సాయంత్రం ముగిసింది. మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు ఫరీదా బాబా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వ హించారు. ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి సరేందర్ రెడ్డిలు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో హిందూ ముస్లింల ఐక్యతను చాటుతూ గంగా జమున తెహజీబ్ లను కాపాడటంలో ఎప్పుడూ ముందుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటా యని చెప్పారు. మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవాళికి ఆదర్శమని, ఆమహనీయుడు చూపిన బాటలో నడిచి ప్రతి ఒక్కరూ జీవితాన్ని పునీతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, మౌలానా నదీమ్, కాంగ్రెస్









నాయకులు సమద్ నవాబ్, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ అక్బర్ హుస్సేన్, షేఖ్ యూసుఫ్, మాజీ కార్పొరేటర్ ఆరిఫ్, బీఆర్ఎస్ నేత జమీలోద్దీన్, సుప్రీం జావిద్, ఆఫ్టల్, రజాక్, అబ్బాస్ షమీ పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా నగరంలో ముస్లింలు ర్యాలీ తీయగా సీపీ గౌష్ ఆలం ర్యాలీ సరళిని పరిశీలించారు. నగర ఏసీపి నూనెటి వెంకటస్వామి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు. పోలీసు ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించారు.. సంవత్సరం ర్యాలీలో డీవోలు, బైక్ ర్యాలీలు లేకపోవడం, వీటిని నియంత్రించిన నిర్వాహకులైన మర్కజి మిలాద్ కమిటీ కరీంనగర్ బాధ్యులను, కృషి చేసి, ప్రత్యేక చొరవ తీసుకోవడం పట్ల పోలీసులు అభినందించారు

# అర్హత ఉన్నా అవకాశం రాకపోతే



టీమిండియా తరపున వన్డేల్లో కీలక ఆటగాడిగా మారిన శ్రేయస్ అయ్యర్‌ను ఆసియా కప్-2025కు ఎంపిక చేయకపోవడంపై తీవ్ర విమర్శలు ఎదురయ్యాయి. సెలక్షన్ కమిటీ తీరుపై మాజీలు, క్రికెట్ అభిమానులు అసహనం వ్యక్తం చేశారు. అయితే ఈ అంశంపై శ్రేయస్ అయ్యర్ మాత్రం ఇప్పటివరకు స్పందించలేదు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన శ్రేయస్ అయ్యర్ తనను ఆసియా కప్ ( 2025) కోసం పరిగణనలోకి తీసుకోకపోవడంపై స్పందించాడు 'తుది జట్టులో ఉండే అర్హత ఉన్న ఆటగాడిని కనీసం టోర్నీకి కూడా ఎంపిక చేయకపోతే ఎవరికైనా అసహనం కలుగుతుంది. అయినా మన చేతిలో ఏమీ ఉండదు. మన పని మనం నిబద్ధతతో చేసుకుంటూ వెళ్లిపోవడమే. ఎవరో చూస్తున్నారని పని చేయకూడదు. అవకాశం లభించినపుడు ఉత్తమ ప్రదర్శన చేయాలి. జట్టును గెలిపించడానికి ప్రయత్నించాలి' అని అయ్యర్ ఆ పాడ్‌కాస్ట్‌లో పేర్కొన్నాడు. ఈ ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడం తన కెరీర్‌లో ఓ మధురానుభూతి అని అయ్యర్ చెప్పాడుఈ ఏడాది జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో శ్రేయస్ అయ్యర్ అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు అనంతరం జరిగిన ఐపీఎల్‌లో కూడా మెరుగ్గా రాణించాడు.ఇటు కెప్టెన్‌గా రాణించి పంజాబ్ కింగ్స్ జట్టును ఫైనల్ వరకు తీసుకెళ్లాడు. ఇంత మెరుగైన ప్రదర్శన చేస్తున్న అయ్యర్‌కు టీమిండియా తరపున అటు టెస్ట్ జట్టులోనూ, టీ-20 జట్టులోనూ స్థానం లభించడం లేదు


# లాభాలతో ప్రారంభం టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే.




జీఎస్టీ సంస్కరణలు దేశీయ సూచీలకు మంచి బూస్టింగ్ ఇస్తున్నాయి. జీఎస్టీ నూతన సంస్కరణలు మదుపర్లలో విశ్వాసాన్ని కలిగించడంతో సూచీలు ఈ వారాన్ని కూడా లాభాలతో ప్రారంభించాయి. ఈ నెల 12వ తేదీన ద్రవ్యోల్బణ గణాంకాలు విడుదల కాబోతున్నాయి. ఇక, జీఎస్టీ శ్లాబుల్లో మార్పులు దేశ అభివృద్ధికి సహకరిస్తాయని విశ్లేషణలు వస్తున్నాయి. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతో కొనసాగుతున్నాయి.గత శుక్రవారం ముగింపు (80, 710)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల లాభాలతో మొదలైన సెన్సెక్స్ ఆ ట్రెండ్‌ను కొనసాగిస్తోంది. ఒక దశలో దాదాపు 400 పాయింట్లు లాభపడి 81 వేల మార్క్‌ను కూడా క్రాస్ చేసింది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 102 పాయింట్ల లాభంతో 80, 813 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 42 పాయింట్ల లాభంతో 24, 783 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో భారత్ ఫోర్జ్, సోనా బీఎల్‌డబ్ల్యూ, టాటా మోటార్స్, సెయిల్, టాటా స్టీల్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. అంబర్ ఎంటర్‌ప్రైజెస్, వేదాంత, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, అవెన్యూ సూపర్ మార్కెట్, సుప్రీమ్ ఇండస్ట్రీస్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 377 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 6 పాయింట్ల స్వల్ప లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చు కుంటే రూపాయి మారకం విలువ 88.27గా ఉంది.

# బీసీసీఐ సంపద రూ. 20 వేల కోట్లు

**ఐదేళ్లలో మూడు రెట్లపైనే పెరిగిన ఆదాయం**




**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే ధనిక క్రికెట్ బోర్డు అయిన బీసీసీఐ.. ఆర్థికంగా మరింత పటిష్టమైంది. కేవలం ఐదేళ్లలోనే రూ. 14,627 కోట్ల మేర తన సంపదను పెంచుకొంది. మొత్తంగా బోర్డు బ్యాంక్ బ్యాలెన్స్ రూ. 20,686 కోట్లకు చేరుకొంది. ఈ నెల 28న బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం) జరగనుంది. ఈ నేపథ్యంలో గడచిన ఆర్థిక సంవత్సరం 2023-24కు సంబంధించిన అకౌంట్ స్టేట్‌మెంట్ వివరాలు బయటకు వచ్చాయి. 2019లో బ్యాంక్‌లో ఉన్న నిధులు రూ. 6,059 కోట్లు కాగా.. గత ఐదేళ్లలో ఆ మొత్తం రూ. 20 వేల కోట్లు దాటింది. రాష్ట్ర సంఘాలకు, ఇతరత్రా చెల్లింపులు పోను నికర ఆదాయంగా తేలింది. 2022-23లో బ్యాంక్ బ్యాలెన్స్ రూ. 16,493 కోట్లు ఉండగా.. ఆ తర్వాతి ఏడాదికి అది రూ. 4,193 కోట్లు అంటే సుమారు 25 శాతం పెరిగి రూ. 20,686 కోట్లకు చేరుకొంది. బయట ఎక్కువ మ్యాచ్‌లు జరగడంతో మీడియా హక్కుల ఆదాయం 67.8 శాతంమేర తగ్గినా.. వివిధ పెట్టుబడుల ద్వారా అదనంగా రూ. 453.4 కోట్ల రెవెన్యూ లభించింది. మొత్తంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి బోర్డు రూ. 1623 కోట్ల మిగులును నమోదు చేసింది. అంతకుముందు ఏడాది ఇది రూ. 1168 కోట్లుగా ఉంది. ఇన్‌కంట్యాక్స్ కోసం రూ. 3 వేల కోట్లను పక్కనబెట్టింది.

# గణేష్ చతుర్థితో దేశంలో ఎన్ని వేల కోట్ల బిజినెస్ జరిగిందంటే.




దేశంలో గణేష్ చతుర్థి అంటే రంగు రంగుల పందిళ్లు, డీజే మోతలు, భక్తితో కూడిన ఉత్సాహం గుర్తుకొస్తాయి. కానీ ఈ పండగ కేవలం భక్తి, సంస్కృతి మాత్రమే కాదు, దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా ఊపు తెచ్చిందని చెప్పవచ్చు.ఎందుకంటే ఈ ఏడాది గణేష్ చతుర్థి సందర్భంగా దేశవ్యాప్తంగా దాదాపు రూ. 45,000 కోట్ల వ్యాపారాన్ని తెచ్చిందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ అంచనా వేసింది. గత ఏడాది రూ.25,000 కోట్ల వ్యాపారం జరిగినట్లు తెలిపింది. ఈసారి పూర్తిగా స్వదేశీ ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇవ్వడం వల్ల అనేక వ్యాపార రంగాలకు మేలు జరిగిందని చెప్పింది.విగ్రహాలే రూ. 1000 కోట్ల వ్యాపారంజాతీయ అధ్యక్షుడు బీసీ భారతియా చెప్పినట్లు, గణేష్ చతుర్థి సమయం లో ఒక్క గణపతి విగ్రహాల వ్యాపారమే రూ. 1000 కోట్లకు పైగా జరిగింది. అంతేకాదు పుష్పాలు, దండలు, కొబ్బరికాయలు వంటి అవసరమైన సామగ్రి కొనుగోళ్లు మరో రూ. 500 కోట్ల బిజినెస్ అయ్యింది. ఇక మోదకాలు, ఇతర స్వీట్ల డిమాండ్ ద్వారా రూ. 2,000 కోట్లను దాటేసింది. పండగ సమయంలో కేటరింగ్, స్నాక్స్ సర్వీసులు రూ. 3,000 కోట్ల వ్యాపారాన్ని సృష్టించాయి.పందిళ్లతో రూ. 10,000 కోట్ల ఖర్చుఈ ఏడాది దేశవ్యాప్తంగా సుమారు 20 లక్షల గణేష్ పందిళ్లు ఏర్పాటయ్యాయి. ఒక్క మహారాష్ట్రలోనే 7 లక్షల పందిళ్లు, కర్ణాటకలో 5 లక్షలు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్‌లలో ఒక్కో చోట 2 లక్షల చొప్పున పందిళ్లు వెలిశాయి. ఒక్కో పందిరికి కనీసం రూ. 50,000 ఖర్చు చేసినా, అలంకరణలు, ఏర్పాట్లు, అవసరమైన సామగ్రి కొనుగోళ్లు మరో రూ. పూజల కోసం మొత్తం రూ. 10,000 కోట్లకు పైగా ఖర్చయిందని భారతియా వెల్లడించారు.టూరిజం, రిటైల్‌కు ఊపుగణేష్ చతుర్థి కేవలం పూజలు, పందిళ్లతనే ఆగలేదు. ఈ పండగ స్థానిక టూరిజం, బస్సులు, క్యాబ్‌లు, రైళ్ల వ్యాపారా లకు రూ. 2,000 కోట్ల ఆదాయాన్ని తెచ్చి పెట్టింది. బట్టలు, ఆభరణాలు, హోమ్ డెకర్, గిఫ్ట్ ఐటెమ్‌ల రిటైల్ వ్యాపారం రూ. 3,000 కోట్లకు చేరింది. పెద్ద ఎత్తున ఈవెంట్‌లు నిర్వహించే ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు రూ. 5,000 కోట్ల ఆదాయాన్ని ఆర్జించాయి. ఎకానమీకి గణపతి బూస్ట్గణేష్ చతుర్థి మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, తమిళనాడు, గోవా వంటి రాష్ట్రాల్లో ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చిందని సెక్రటరీ జనరల్ ఎమెరిటస్ ప్రవీణ్ ఖండేల్‌వాల్ తెలిపారు. రక్షా బంధన్‌తో మొదలైన పండగల సీజన్ గణేష్ చతుర్థి, నవరాత్రులు, దసరా, కర్వా చౌత్, దీపావళి, ఛత్ పూజ ఆ తర్వాత పెళ్లిళ్ల సీజన్‌తో భారత ఆర్థిక వ్యవస్థ ఊపందుకోనుందని అంచనా వేసింది.

# హార్దిక్ పాండ్యా వాచ్ ధర ఎంతో తెలుసా



ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుండి ప్రారంభం కానుంది. అయితే, అంతకంటే ముందే భారత ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా ధరించిన వాచ్ చర్చనీయాంశంగా మారింది. పాండ్యా వాచ్ చర్చల్లోకి రావడానికి కారణం దాని ధర. ఆసియా కప్ కోసం ఎంపికైన పాకిస్థాన్లోని 17 మంది ఆటగాళ్ల సంవత్సరం జీతం కలిపినా కూడా హార్దిక్ వాచ్ ధర కంటే తక్కువే ఉంటుంది. దుబాయ్‌లో ప్రాక్టీస్ చేయడానికి వచ్చినప్పుడు హార్దిక్ పాండ్యా ధరించిన ఆ ఖరీదైన వాచ్ అందరి దృష్టిని ఆకర్షించింది. పాక్ ఆటగాళ్ల జీతాల కంటే హార్దిక్ వాచ్ ఖరీదు ఎక్కువహార్దిక్ పాండ్యా వాచ్ ధర ఎంత అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆసియా కప్‌కు ఎంపికైన పాకిస్థాన్ ఆటగాళ్ల వార్షిక జీతం ఎంత అనేది కూడా అందరూ ఆసక్తిగా తెలుసుకోవాలని చూస్తున్నారు. దానిపై ఉన్న లెక్కలు ఇలా ఉన్నాయి. ఆసియా కప్ కోసం పాకిస్థాన్ సెలక్ట్ చేసిన 17 మంది ఆటగాళ్లలో, ఏడుగురు ఆటగాళ్లు గ్రేడ్-బిలో ఉన్నారు. ఈ జాబితాలో అబ్రార్ అహ్మద్, ఫఖర్ జమాన్, హారిస్ రౌఫ్, హసన్ అలీ, సామ్ అయూబ్, సల్మాన్ అఘా, షాహీన్ అఫ్రిది ఉన్నారు. వీరందరికీ వార్షిక జీతం ఒక్కొక్కరికి రూ.1,69,02,540. ఈ విధంగా, ఏడుగురు ఆటగాళ్ల వార్షిక జీతం మొత్తం రూ.11,83,17,780లు అవుతుంది.పాకిస్థాన్‌లోని ఐదుగురు ఆటగాళ్ల వార్షిక జీతం రూ.4.69 కోట్లుపాకిస్థాన్ నుంచి 5 మంది ఆటగాళ్లు గ్రేడ్ సీలో ఉన్నారు. వీరు ఫహీమ్ అష్రఫ్, హసన్ నవాజ్, మహ్మద్ హారిస్, మహ్మద్ నవాజ్, షాహిబ్జాదా ఫర్హాన్. వీరిలో ఒక్కొక్కరి వార్షిక జీతం భారత కరెన్సీలో రూ.93,90,300. ఈ ఐదుగురి మొత్తం జీతం రూ.4,69,51,500.మరో ఐదుగురు పాక్ ఆటగాళ్ల వార్షిక జీతంమిగిలిన 5 మంది ఆటగాళ్లు గ్రేడ్ డీలో ఉన్నారు. వీరికి వార్షికంగా రూ.56,34,180 భారత కరెన్సీలో జీతం లభిస్తుంది. ఈ ఐదుగురి మొత్తం వార్షిక జీతం రూ.2,81,70,900.హార్దిక్ పాండ్యా వాచ్ ఖరీదు రూ.20 కోట్లు!ఆసియా కప్‌కు ఎంపికైన మొత్తం 17 మంది పాకిస్థాన్ ఆటగాళ్ల వార్షిక జీతాలను కలిపినా, ఆ మొత్తం భారత కరెన్సీలో రూ.19.34 కోట్లు అవుతుంది. ఈ మొత్తం కూడా హార్దిక్ పాండ్యా వాచ్ ధర కంటే తక్కువ. నివేదిక ప్రకారం, దుబాయ్‌లో ప్రాక్టీస్ సమయంలో హార్దిక్ పాండ్యా ధరించిన రిచర్డ్ మిల్లే %=వీ% 27-04 వాచ్ మార్కెట్ ధర దాదాపు రూ.20 కోట్లు అని సమాచారం.

# సెప్టెంబర్ 15 నుంచి యూపీఐలో కీలక మార్పులు.




యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్) ద్వారా చేసే డబ్బు లావాదేవీలపై పరిమితులు ఉన్నప్పటికీ కొన్ని ప్రధాన మార్పులు అమలులోకి రాబోతున్నాయి. ఈ కొత్త మార్పులు సెప్టెంబర్ 15, 2025 నుండి అమల్లోకి వస్తాయి. యూపీఐ మనీ ట్రాన్సాక్షన్ సిస్టమ్‌లో ఈ మార్పు అమలులోకి రావడానికి కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున మనీ లావాదేవీ పరిమితులకు వస్తున్న ప్రధాన మార్పుల గురించి తెలుసుకుందాం.యూపీఐ అనేది బ్యాంకులు లేదా (ఆటోమేటెడ్ టెల్లర్ మెషిన్) కేంద్రాలకు వెళ్లకుండానే ఆన్‌లైన్‌లో ఎవరికైనా సులభంగా డబ్బు పంపడానికి ఉపయోగించే సేవ. ఈ ఫీచర్ మిమ్మల్ని చాలా సులభంగా, త్వరగా డబ్బు లావాదేవీలు చేయడానికి అనుమతిస్తుంది కాబట్టి, చాలా మంది ఈ సేవను వారి దైనందిన జీవితంలో చాలా తరచుగా ఉపయోగిస్తున్నారు. విస్తృతంగా ఉపయోగించే ఈ సేవలో ఒక రోజులో ఎంత డబ్బును బదిలీ చేయవచ్చనే దానిపై పరిమితి ఉంది. ఇప్పుడు అది మారబోతోంది.క్రెడిట్ కార్డ్ బిల్లు పరిమితి: క్రెడిట్ కార్డ్ బిల్లు పరిమితి ప్రకారం, మీరు ఒక లావాదేవీకి రూ. 5 లక్షల వరకు లావాదేవీలు చేయవచ్చు. అదేవిధంగా మీరు రోజుకు రూ. 5 లక్షల వరకు లావాదేవీలు చేయవచ్చు.రుణం, నెలవారీ వాయిదా: రుణాలు, నెలవారీ వాయిదాల కోసం ఒకేసారి రూ.5 లక్షల వరకు లావాదేవీ చేయవచ్చు. అదేవిధంగా ఒక రోజులో రూ.10 లక్షల వరకు లావాదేవీ చేయవచ్చు.మార్కెట్ పెట్టుబడులు, బీమాలు: మార్కెట్ పెట్టుబడులు, బీమాకు గతంలో పరిమితి రూ.2 లక్షలు. కొత్త పరిమితి ప్రకారం.. ప్రతి లావాదేవీకి రూ.5 లక్షల వరకు లావాదేవీలు చేయవచ్చు. అదేవిధంగా రోజుకు రూ.10 లక్షల వరకు లావాదేవీలు చేయవచ్చు.ప్రయాణ పరిశ్రమ: మీరు ఒక్కో లావాదేవీకి రూ. 5 లక్షల వరకు నగదు లావాదేవీలు చేయవచ్చు.పన్నులు చెల్లించడం: గతంలో ప్రతి లావాదేవీకి పన్ను చెల్లించే పరిమితి రూ. లక్ష ఉండేది. కొత్త పరిమితి ఇప్పుడు రూ. 5 లక్షలు.బ్యాంకింగ్ సేవలు: డిజిటల్ ఆన్‌బోర్డింగ్ ద్వారా మీరు ఒక లావాదేవీకి, రోజుకు రూ. 5 లక్షల వరకు లావాదేవీలు చేయవచ్చు. ఇది మునుపటి పరిమితి రూ. 2 లక్షల నుండి పెరిగింది.

# యూఎస్ ఓపెన్ మెన్స్ సింగిల్స్ టైటిల్ విజేతగా అల్కరాజ్



యూఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా స్పెయిన్ కుర్రాడు కార్లోస్ అల్కరాజ్ నిలిచాడు. టాప్‌సీడ్ యానిక్ సిన్నర్ తో హోరాహోరీగా సాగిన ఫైనల్లో 6-2, 3-6, 6-1, 6-4 తేడాతో విజయం సాధించాడు. దీంతో అల్కరాజ్ మళ్లీ ప్రపంచ నంబర్ 1 స్థానం దక్కించుకున్నాడు. మొత్తం 2.42 గంటల పాటు సాగిన నువ్వా నేనా అన్నట్లు సాగిన ఈ మ్యాచ్‌లో తొలిసెట్‌ను ఈజీగా నెగ్గిన అల్కరాస్.. రెండో సెట్‌లో సిన్నర్ పైచేయి సాధించాడు. మళ్లీ తేరుకున్న 22 ఏండ్ల స్పెయిన్ సంచలనం మూడో సెట్‌లో విజృంభించి 6-1 తేడాతో 24 ఏండ్ల ఇటలీ స్టార్‌ను మట్టికరిపించాడు. కీలక నాలుగో సెట్‌లో కూడా 6-2తో పైచేయి సాధించిన అల్కరాజ్ విజేతగా నిలిచాడు. మొత్తంగా అతనికిది ఆరో గ్రాండ్‌స్లామ్ టైటిల్. 2022లో తొలిసారిగా యూఎస్ ఓపెన్‌ను దక్కించుకున్న అల్కరాజ్.. మళ్లీ మూడేండ్ల తర్వాత ఆ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు.ఈ ఏడాది ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్ తర్వాత ముచ్చటగా మూడోసారి గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌లో ఇరువురు ఆటగాళ్లు పోటీపడ్డారు. ఫ్రెంచ్ ఓపెన్‌ను అల్కరాజ్ గెలుచుకోగా, వింబుల్డన్‌ను సిన్నర్ సొంతం చేసుకున్నాడు. ఈ విజయంతో ఒకే ఏడాదిలో అల్కరాస్ రెండు గ్రాండ్ స్లామ్ టైటిళ్లు నెగ్గినట్లయింది. 2024 నుంచి ఎనిమిది మ్యాచ్‌లలో ఈ ఇద్దరు ఆటగాళ్లు తపడగా ఆరింటిలో సిన్నర్ గెలువగా, అల్కరాజ్ రెండింటిలో మాత్రమే విజయం సాధించాడు. అవికూడా ఫైనల్స్ కావడం గమనార్హం.

# తగ్గిన బంగారం, వెండి ధరలు.



బంగారం ధర గతంలో ఎన్నడూ లేని విధంగా భారీగా పెరిగి రికార్డు స్థాయికి చేరింది. బంగారంతోపాటు వెండి ధర కూడా భగ్గుమంటోంది. అయితే.. షేర్ మార్కెట్ నుంచి బులియన్ మార్కెట్‌కు ఇన్వెస్టర్లు మొగ్గు చూపుతుండడంతో బంగారం, వెండి ధరలు పెరుగుతున్నాయి. మరోవైపు రూపాయి బలహీన పడడం వల్ల దిగుమతి ధరపై ప్రభావం చూపిస్తోంది. పండగలు, పెళ్లిళ్ల సీజన్ ఓవైపు.. బంగారం ధర ఇంకా పెరుగుతుందన్న వదంతుల వల్ల డిమాండ్ అమాంతం పెరిగిపోయి ధరలు భగ్గుమంటున్నాయి. వాస్తవానికి బంగారం, వెండి ధరల్లో అనునిత్యం మార్పులు చేర్పులు జరుగుతుంటాయి.. ఈ క్రమంలోనే.. నాన్‌స్టాప్‌గా పెరుగుతున్న బంగారం, వెండికి సోమవారం బ్రేకులు పడ్డాయి.. సెప్టెంబర్ 8 2025న బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి.. తాజాగా నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి..24క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర లక్షా, 8వేల 350 రూపాయలకు చేరింది. పది గ్రాములపై రూ.110 మేర ధర తగ్గింది.

22 క్యారెట్ల పది గ్రాముల ధర రూ.100 మేర తగ్గి.. రూ.99,350 గా ఉంది.

వెండి కిలో ధర. రూ.1000 మేర తగ్గి.. లక్షా 27వేల రూపాయలుగా ఉంది.

కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తొలి రోజే హౌజ్‌లో గందరగోళం



బిగ్ బాస్ సీజన్ 9 ఎట్టకేలకి గ్రాండ్‌గా లాంచ్ అయింది. మొత్తం 15 మంది కంటెస్టెంట్స్ హౌజ్‌లోకి అడుగుపెట్టగా, ఇందులో ఆరుగురు కామన్ పీపుల్ ఉన్నారు. అయితే ఇప్పటి వరకూ బిగ్ బాస్ సీజన్‌లలో తొలి రోజు చాలా సరదాగా, ఫన్ గా గడపడం మనం చూశాం. కానీ 'బిగ్ బాస్ తెలుగు సీజన్ 9' మాత్రం భిన్నంగా ప్రారంభమైంది. ఎప్పటిలా సరదా పరిచయాలు, హాస్యానికే పరిమితం కాకుండా తొలిరోజే హౌస్‌లో గొడవలు చెలరేగాయి. హౌస్‌లోని సభ్యులంతా తమ మధ్య పనుల భాగస్వామ్యం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఒకరికొకరు బ్యాడ్జ్‌లు ఇచ్చుకుంటూ పనులు కేటాయించారు. ఈ క్రమంలో పవన్, గిన్నెలు కడగడం బాధ్యతగా రీతూ చౌదరికి ఇచ్చాడు. అప్పుడే మొదలైంది చర్చ."హౌస్ క్లీనింగ్ అంటే స్టౌవ్ కూడా వస్తుందా?" అంటూ రీతూ ప్రశ్నించగా,హరీష్.. అన్నీ వస్తాయి.. కిచెన్ టేబుల్ కూడా క్లీనింగ్‌లో భాగమే కదా అని సమాధానమిచ్చాడు. ఇమ్మానుయేల్ కూడా మద్దతు ఇస్తూ.. మేమే అన్నీ చేస్తే, తరువాత వాళ్లు కూడా అదే ఫాలో అవ్వాలి అన్నాడు. ప్రియ మాత్రం స్పష్టంగా చెబుతూ.. కుక్ చేసేవాళ్లు క్లీనింగ్ చేయరు.. కుక్ ఒక్కరే చేస్తారు అని తేల్చేసింది. దీంతో హరీష్, క్లీనింగ్ పని ఖాళీగా ఉన్న సంజన చేయాలని సూచించాడు. ఈ వ్యాఖ్యలపై మనీష్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో మాటల తూటాలు పేలాయి.ఇలా చెప్పడం సబబు కాదు అని మనీష్ స్పందించగా, నీకు బ్యాడ్జ్ రాలేదు కదా.. నువ్వు మాట్లాడొద్దు అని హరీష్ ఘాటుగా అన్నాడు. దీనిపై మనీష్ఎం దుకు మాట్లాడకూడదు? అని ప్రశ్నించడంతో గొడవ ముదిరింది. దీంతో హౌస్‌లో మొదటి రోజు నుంచే సీరియస్ వాతావరణం నెలకొంది. ఇద్దరి మధ్య టెన్షన్ పెరగడంతో , భరణి మధ్యవర్తిగా వచ్చి సర్దిచెప్పేందుకు ప్రయత్నించాడు. కానీ హరీష్ మాత్రం తగ్గే వ్యక్తి కాదని ప్రూవ్ చేసుకున్నాడు. ఏదైనా అయితే నేను చూసుకుంటా.. అవసరం అయితే ఇంట్లో నుంచి వెళ్లిపోవడానికైనా రెడీ! అంటూ ఓ రేంజ్ లో స్పందించాడు హరీష్. ప్రేక్షకులంతా ఈసారి సీజన్ ఎలా ఉంటుందో అనే ఉత్కంఠలో ఉన్న సమయంలోనే, తొలి ఎపిసోడ్ నుంచే హై డ్రామా తో సీజన్ 9 ఆట మొదలైంది అని చెప్పడంలో సందేహమే లేదు.

# హీరో హీరోయిన్సే కాదు, వారి మధ్య కూడా వార్ మామూలుగా ఉండదంట



పోటీ అంటే ఎప్పుడూ హీరోలు, హీరోయిన్ల మధ్యే కాదు.. సంగీత దర్శకుల మధ్య కూడా ఉంటుంది. చూడ్డానికి సాఫ్ట్‌గా ఉంటారు కానీ ఈ స్వర మాంత్రికుల మధ్య కూడా వార్ మామూలుగా ఉండదు. ఇప్పుడు ముగ్గురు మ్యూజిక్ డైరెక్టర్స్ మధ్య పోటీ అలాగే ఉంది. ఈ ముగ్గురిలో ఇద్దరు టాప్ లేపేసారు.. ఇప్పుడు మూడో వాడి వంతు. ఇంతకీ ఎవరా సంగీత త్రయం..టాలీవుడ్‌లో మ్యూజిక్ డైరెక్టర్ అనే పేరు వినగానే అయితే తమన్.. లేదంటే దేవీ శ్రీ ప్రసాద్ గుర్తుకొస్తారు. ఈ ఇద్దరి మధ్యే కొన్నేళ్లుగా పోటీ నడుస్తుంది. మధ్య మధ్యలో చాలా మంది వస్తుంటారు పోతుంటారు కానీ స్టాండర్డ్‌గా ఈ ఇద్దరి మధ్యే ఉంటుంది. తాజాగా వీళ్ళకు అనిరుధ్ తోడయ్యారు. దేవరతో ఈయన రేంజ్ పెరిగింది.. కింగ్డమ్, కూలీ మ్యూజిక్ కూడా బాగానే హిట్టైంది.

టాలీవుడ్‌లో మ్యూజిక్ డైరెక్టర్ అనే పేరు వినగానే అయితే తమన్.. లేదంటే దేవీ శ్రీ ప్రసాద్ గుర్తుకొస్తారు. ఈ ఇద్దరి మధ్యే కొన్నేళు గా పోటీ నడుస్తుంది. మధ్య మధ్యలో చాలా మంది వస్తుంటారు పోతుంటారు కానీ స్టాండర్డ్‌గా ఈ ఇద్దరి మధ్యే ఉంటుంది. తాజాగా వీళ్ళకు అనిరుధ్ తోడయ్యారు. దేవరతో ఈయన రేంజ్ పెరిగింది.. కింగ్డమ్, కూలీ మ్యూజిక్ కూడా బాగానే హిట్టైంది. గతేడాది వరకు సైలెంట్‌గా ఉన్న దేవీ.. పుష్ప 2, తండేల్, కుబేరా లాంటి సినిమాలతో తనేంటో ప్రూవ్ చేసుకున్నారు.. అలాగే అనిరుధ్ నాన్ స్టాప్ చార్ట్ బస్టర్స్ ఇస్తున్నారు. ప్రస్తుతం నాని ప్యారడైజ్‌తో పాటు దేవర 2, టాక్సిక్ లాంటి సినిమాలు అనిరుధ్ చేతిలో ఉన్నాయి. ఈ ఇద్దరితో పోలిస్తే తమన్ కాస్త స్లో అయ్యారు.. కానీ ఈయన చేతిలో ఉన్న ఆయుధం ఓజి. గతేడాది వరకు సైలెంట్‌గా ఉన్న దేవీ.. పుష్ప 2, తండేల్, కుబేరా లాంటి సినిమాలతో తనేంటో ప్రూవ్ చేసుకున్నారు.. అలాగే అనిరుధ్ నాన్ స్టాప్ చార్ట్ బస్టర్స్ ఇస్తున్నారు. ప్రస్తుతం నాని ప్యారడైజ్‌తో పాటు దేవర 2, టాక్సిక్ లాంటి సినిమాలు అనిరుధ్ చేతిలో ఉన్నాయి. ఈ ఇద్దరితో పోలిస్తే తమన్ కాస్త స్లో అయ్యారు.. కానీ ఈయన చేతిలో ఉన్న ఆయుధం ఓజి.ఓజి టైటిల్ సాంగ్ అదిరిపోయింది.. ఇక టీజర్‌కు తమన్ ఇచ్చిన హంగ్రీ చీతా ట్యూన్ రెండేళ్లైనా పవర్ తగ్గలేదు.. లేటెస్ట్ టీజర్‌కు బీట్ అదిరిపోయింది. తమన్ చేతిలో ఓజి మాత్రమే కాదు.. అఖండ 2 కూడా ఉంది. ఈ రెండు సినిమాలతో తమన్ మళ్లీ రేసులోకి రానున్నారు. ఇక దేవీ చేతిలో ఉస్తాద్ భగత్ సింగ్, %=జ%17 సినిమాలున్నాయి. మొత్తానికి ఈ స్వర త్రయం సంగీత సామ్రాజ్యాన్ని ఏలేస్తున్నారిప్పుడు. ఓజి టైటిల్ సాంగ్ అదిరిపోయింది.. ఇక టీజర్‌కు తమన్ ఇచ్చిన హంగ్రీ చీతా ట్యూన్ రెండేళ్లైనా పవర్ తగ్గలేదు.. లేటెస్ట్ టీజర్‌కు బీట్ అదిరిపోయింది. తమన్ చేతిలో ఓజి మాత్రమే కాదు.. అఖండ 2 కూడా ఉంది. ఈ రెండు సినిమాలతో తమన్ మళ్లీ రేసులోకి రానున్నారు. ఇక దేవీ చేతిలో ఉస్తాద్ భగత్ సింగ్, 17 సినిమాలున్నాయి. మొత్తానికి ఈ స్వర త్రయం సంగీత సామ్రాజ్యాన్ని ఏలేస్తున్నారిప్పుడు.

# జాన్వీ కపూర్ చాలా గ్రేట్ అనీల్ కపూర్ కామెంట్స్ వైరల్



బాలీవుడ్ బ్యూటీ, అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో బిజీగా ఉంటూనే, సౌత్ సినిమాల్లోనూ తన మార్క్ క్రియేట్ చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే ఎన్టీఆర్‌తో నటించిన "దేవర" చిత్రంతో తెలుగు ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న జాన్వీ, త్వరలోనే రామ్ చరణ్ సరసన "పెద్ది" సినిమాతో పలకరించబోతుంది. ఈ సినిమాపై జాన్వీ చాలా హోప్స్ పెట్టుకుంది.ఈ సినిమాని బుచ్చిబాబు ప్రత్యేక శ్రద్ధతో తెరకెక్కిస్తుండగా, ఇందులో జాన్వీ పాత్ర కూడా చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉండనుందని అంటున్నారు. అయితే తాజాగా జాన్వీ గురించి బాలీవుడ్ ప్రముఖ నటుడు, ఆమె బాబాయ్ అయిన అనిల్ కపూర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో వైరల్‌గా మారాయి.సాధారణంగా స్టార్ హీరోయిన్ షూటింగ్‌కి వస్తే, రెమ్యూనరేషన్ కాకుండా, ఆమె ట్రావెలింగ్, హోటల్, ఫుడ్ ఖర్చులతో పాటు, స్టాఫ్, తల్లి, మేనేజర్ల ఖర్చులు అన్నీ నిర్మాతే భరిస్తారు. ఇది ఇండస్ట్రీలో ఓ సాధారణ నిబంధనగా మారిపోయింది. అయితే ఈ విషయంలో జాన్వీ కపూర్ మాత్రం భిన్నంగా ఉంటుందని అనిల్ కపూర్ వెల్లడించాడు. జాన్వీ ఎక్కడికైనా షూటింగ్‌కి వెళ్లాల్సి వచ్చినప్పుడు ఫ్లైట్ టికెట్లు తనవే. స్టాఫ్ కావొచ్చు, సహాయులు కావొచ్చు, ఎవ్వరైనా ఆమెతో వస్తే వాళ్ల ఖర్చులు కూడా జాన్వీనే భరిస్తుంది. నిర్మాతలపై ఎలాంటి అదనపు భారంగా మోపదు. ఆమె అంతా స్వయంగా చూసుకుంటుంది అని అన్నారు అనిల్.అనిల్ కపూర్ ఈ కామెంట్స్ చేసిన తర్వాత, జాన్వీ కపూర్‌పై పరిశ్రమవర్గాలు ప్రశంసలు కురిపిస్తున్నాయి. ఇప్పటి తారలు చిన్న విషయానికే పెద్ద బడ్జెట్ భారాన్ని నిర్మాతలపై మోపుతున్న కాలంలో, జాన్వీ లాంటి స్టార్ హీరోయిన్ తన ఖర్చులను తానే భరించడం నిజంగా ప్రశంసనీయం అంటున్నారు. జాన్వీని చూసి ఇతర హీరోయిన్స్ తమ పద్ధతిని మార్చుకుంటారా అని ముచ్చటించుకుంటున్నారు. ఈ రోజుల్లో నిర్మాతలు ఖర్చుల విషయంలో తడిసి ముద్దవుతున్నారు. అలాంటి సమయంలో జాన్వీ లాంటి సెలబ్రిటీలను ఆదర్శంగా తీసుకుంటే, ఇండస్ట్రీకి అంతా మంచి జరుగుతుంది. ఇక జాన్వీకి ఇప్పుడు బాలీవుడ్ ప్రాజెక్ట్స్ తోపాటు, త్వరలో మరిన్ని సౌత్ ఆఫర్స్ లైన్‌లో ఉన్నట్టు సమాచారం.

# తెలుసు కదా షూటింగ్ పూర్తి చేసుకున్న రాశీఖన్నా




స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ నటిస్తున్న రొమాంటిక్ డ్రామా 'తెలుసు కదా' . ఇందులో రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ ఈ సినిమా నిర్మిస్తున్నారు. తాజాగా హీరోయిన్ రాశీ ఖన్నా ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకున్నారు.'తెలుసు కదా' జర్నీ గురించి రాశీ ఖన్నా మాట్లాడుతూ, 'కెమెరాలు ఆగిపోయిన తర్వాత కూడా మరిచిపోలేని కథలు ఉంటాయి. 'తెలుసు కదా' అలాంటి కథల్లో ఒకటి. అద్భుతమైన అనుభవాలన్నీ కలగలిసిన ప్రయాణం ఇది. ఈ ప్రయాణంలో నాతో పాటు నడిచిన అద్భుతమైన టీంకి కృతజ్ఞతలు. మేం సృష్టించిన ఈ ప్రపంచంలోకి మీరు అడుగుపెట్టే రోజుకోసం ఎదురుచూస్తున్నాను. ఇది మీకు ఒక గొప్ప రైడ్‌గా ఉంటుంది' అని పేర్కొంది. థమన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ సినిమా నుండి ఇప్పటికే విడుదలైన 'మల్లిక గంధా...' సాంగ్ కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. జ్ఞానశేఖర్ వి.ఎస్. ఈ సినిమాకు సినిమాటోగ్రాఫర్ కాగా జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ సినిమా అక్టోబర్ 17న దీపావళి కానుకగా జనం ముందుకు రాబోతోంది.

# 46 ఏళ్ల తర్వాత బిగ్ స్క్రీన్‌పై సందడి చేయబోతున్న కమల్-రజనీకాంత్



సౌత్ ఇండస్ట్రీలో రజినీకాంత్, కమల్ హాసన్ ఇద్దరూ అత్యంత ప్రభావవంతమైన దిగ్గజ నటులు . వీరిద్దరినీ సినిమా రంగానికి పరిచయం చేసిన వ్యక్తి దర్శకుడు కె. బాలచందర్. ఆయన దర్శకత్వంలో వీరిద్దరూ కలిసి ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించి మెప్పించారు. 1985 వరకు వీరు కలిసి 15కి పైగా సినిమాల్లో నటించగా, ఆ తర్వాత మాత్రం కలిసి నటించింది లేదు. వారి కాంబోలో సినిమా రాక దాదాపు 46 ఏళ్లు అయింది. ప్రస్తుతం కమల్ హాసన్ రాజకీయ రంగంలోనూ తన సత్తా చాటుతున్నారు. డిఎంకే పార్టీ మద్దతుతో రాజ్యసభ ఎంపీగా ఎంపికయ్యారు. సినిమాలు, రాజకీయాలు రెండింటినీ సమానంగా బ్యాలెన్స్ చేస్తున్న ఆయన ఈ వయస్సులోను చాలా దూకుడుగా వ్యవహరిస్తున్నారు.2020లో రజనీకాంత్, కమల్ కలిసి లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో సినిమా చేయాలనే ప్లాన్ చేయగా, అది కరోనా వలన ఆగింది. అయితే ఆ తర్వాత కమల్‌తో లోకేష్.. విక్రమ్ అనే సినిమా తీసి పెద్ద హిట్ కొట్టారు. ఇక ఇటీవల రజనీకాంత్‌తో కూలీ తీసాడు లోకేష్. 1979 లో వచ్చిన అల్లాయుద్దీన్ అద్భుత దీపం తర్వాత ఇద్దరు కలిసి నటించలేదు. 80 దశకం నుంచి స్టార్‌డం అమాంతం పెరిగిపోయిన నేపథ్యంలో ఈ కాంబోని కలపడం ఎవరి వల్ల కాలేదు. లోకేష్ నుంచి స్టార్ దర్శకత్వంలో వీరిద్దరు కలిసి భారీ మల్టీ స్టారర్ ప్రాజెక్ట్ చేస్తారని ప్రచారం జరగగా, దీనిపై క్లారిటీ లేదు.అయితే దుబాయ్ లో జరిగిన సైమా అవార్డుల వేడుకలో కమల్ హాసన్ స్వయంగా ఈ ప్రాజెక్టుని అనౌన్స్ చేయడం విశేషం . ఇప్పటి వరకు తమ మధ్య పోటీని జనం సృష్టించారు తప్ప రజినితో నాకు ఎలాంటి విభేదాలు లేవు. త్వరలోనే ఇద్దరం చేతులు కలపబోతున్నామని అన్నారు. నిర్మాణ సంస్థ, దర్శకుడు లాంటి వివరాలేవీ చెప్పలేదు కానీ నుంచి స్టార్ మాటల్లో కాన్ఫిడెన్స్ చూస్తుంటే అతి త్వరలోనే ఈ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లనుందని అర్ధమవుతుంది. ఒకరి సినిమాలు మరొకరం నిర్మించాలని కూడా ప్రయత్నించాం అని కమల్ అన్నారు. కోలీవుడ్ టాక్ ప్రకారం దసరాకు ప్రకటన ఇచ్చి నవంబర్ లోపు షూటింగ్ మొదలు పెట్టొచ్చనే టాక్ వినిపిస్తుంది. ఈ చిత్రాన్ని రాజ్ కమల్ ఫిలిమ్స్ (కమల్ హాసన్) మరియు రెడ్ జెయింట్ మూవీస్ (ఉదయనిధి స్టాలిన్) సంయుక్తంగా నిర్మించనున్నట్టు సమాచారం

# మనసు బంగారం దివ్యాంగురాలి జీవితాన్ని మార్చేసిన లారెన్స్



రాఘవ లారెన్స్.. తెలుగు, తమిళ సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. నటుడిగా, దర్శకుడిగా, కొరియోగ్రాఫర్ గా అనేక చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. నటుడిగానే కాకుండా సామాజిక సేవలతో నిజ జీవితంలోనూ హీరోగా మారారు. పేద ప్రజలకు, విద్యార్థులకు, అనాథలకు దైవంగా మారారు. ఇప్పటికే ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపారు లారెన్స్. తాజాగా శ్వేత అనే దివ్యాంగురాలి లైఫ్ మార్చేశారు. ఆమెకు లారెన్స్ చేసిన సాయం పట్ల నెట్టింట ప్రశంసల వర్షం కురుస్తోంది. కటికి పేదరికంలో ఉన్న శ్వేత అనే యువతి అస్సలు నడవలేదు. అనారోగ్య సమస్యలతో కొన్నాళ్లుగా ఆమె మంచానికే పరిమితమైపోయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న లారెన్స్ ఆమెకు అండగా నిలబడ్డారు.కొద్ది రోజుల క్రితం ఆమెకు ఓ స్కూటీ బహుమతిగా అందించారు. అలాగే ఆమె నడిచేందుకు సపోర్ట్ గా కృత్రిమ కాలును ఏర్పాటు చేయించారు. అయితే అంత చేసినా శ్వేతకు మరింత సాయం అందించాలనుకున్నారు లారెన్స్. దీంతో గుడిసెలో జీవిస్తున్న ఆమెకు సొంతిల్లు కట్టించాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయాన్ని లారెన్స్ ట్వీట్ చేశారు. దీంతో ఆయన మంచి మనసుపై ప్రశంసలు కురిపిస్తున్నారు అభిమానులు.కష్టాల్లో ఉన్నవారికి లారెన్స్ సాయం చేయడం ఇది మొదటిసారి కాదు. గతంలో ఎంతో మందికి అండగా నిలబడ్డారు. సినిమాల ద్వారా సంపాదించిన ఆస్తులను సామాజికసేవలకు ఉపయోగిస్తుంటారు. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనాథలు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సాయం చేస్తుంటారు. అనేక మంది విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇస్తూ చదువు కొనసాగించేందుక తోడ్పడుతున్నారు. రైతులకు ట్రాక్టర్స్ కొనిచ్చి అండగా ఉంటారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861